

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-8-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 193 పేజీలు: 20 వెల: 6.50


## నేడు శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు సమీక్ష

3లో

## బ్యాంకాక్ బాధితులను స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు: మంత్రి లోకేష్



## పార్లమెంటు ఇక రెండు రోజులే..

# కీలక బిల్లులు గట్టెక్కేనా?

### డీలిమిటేషన్, ఎఫ్‌సిఆర్‌ఎ బిల్లులపై ఇంకా ప్రతిష్టంభన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెడతారని భావిస్తున్న రెండు కీలక బిల్లులపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈరెండు బిల్లులు ఈసమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ఎన్డీయే పక్షం యోచిస్తుంటే ఎట్టిపరిస్థితుల్లోను వీటిని ఆమోదింపచేయకూడదన్న పట్టులో విపక్షాలు ఇండియా కూటమి పార్టీలు మొండపట్టుతో ఉన్నాయి. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుతోపాటు డీలిమిటేషన్ బిల్లును ఈసమావేశాల్లోనే ప్రవేశపెట్టాలన్నది ఎన్డీయే పక్షం ఆలోచన. ఇందుకోసం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు విపక్ష నేతలతో సంప్రదింపులు జరిపినా విపక్షాలు నీట్ అల్లర్లు, అరెస్టులు, లాఠిఛార్జిలతోపాటు అయోధ్య విరాళాల చోరీపైనే ముందు చర్చ జరపాలని, పార్లమెంటులోమోడీ, అమిత్‌షాలు క్షమా పణ చెపితేనే సజావుగా సాగుతాయన్న హెచ్చరికలుచేస్తుండటంతో ఎన్డీయే పక్షం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఎఫ్‌సిఎన్‌ఆర్‌ఎ బిల్లును పంపించాలనినిర్ణయిస్తోంది. కేవలం రెండే రెండురోజులు ఇక వర్షాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ లోపే ఈ రెండు బిల్లులను ఆమోదింపచేసుకోవడం అనేది ఎన్డీయే పక్షానికి కత్తిమీద సాములాంటిదే. ముందురోజు స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలోకూడా ఈ రెండు బిల్లుల ప్రస్తావనకు రాలేదు. దీన్నిబట్టి ఈ సమావేశాల్లో ఉండకపోవచ్చున్న భావన కూడా అధికారపక్షంలోనే నెలకొంది. ఏది ఎలా ఉన్నా ఉభయసభల్లో ఈ రెండు బిల్లులను ఈసమావేశాల్లోనే ఆమోదింప చేసు కోడానికి ఎన్డీయే పక్షం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే కొన్ని విపక్షాలు బిల్లును విత్‌డ్రాచేసుకోవడం లేదా జెపిసికి పంపిం చాలని డిమాండ్‌చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఎఫ్‌సిఆర్‌ఎ చట్టంలోనిసెక్షన్ 15 తొలగించాలని డిఎంకె ఇప్పటికే డిమాండ్‌చేస్తోంది. కాంగ్రెస్, ఎస్పీ వామపక్షాలు కూడాఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి.



## స్వాతంత్ర్య దినోత్సవం వేళ

# 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనండి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ కొత్త వీడియోను విడుదల చేసి ప్రజలను ఉద్దేశించి ఈ విజ్ఞప్తి చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని మోడీ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అమర వీరులకు నివాళులర్పిస్తూ, అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణానికి సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 'హర్ ఘర్ తిరం'గా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా, మంగళవారం పార్లమెంట్‌లో జరిగిన అధికార ఎన్డీఏ కూటమి వారపు పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోడీ హాజరైన సందర్భంగా ఎన్డీఏ ఎంపీలు, కేంద్రమంత్రులు జాతీయ జెండాలు ఊపుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. వందే మాతరం, భారత్ మాతాకీ జై నినా దాలతో హోరెత్తించారు. పార్లమెంట్ లైబ్రరీలోని జీఎంసీ >>2

## ఎల్‌నినో సంక్షోభంలోనూ

# 10.7% వృద్ధి

### విద్యుత్ వినియోగంలో 13.7, ఖనిజాల్లో 32.8శాతం

### గణనీయంగా పెరిగిన దేశీయ, విదేశీ పర్యాటకులు

### వివిధ రంగాల్లో పెరుగుదలపై ఆర్థిక నివేదిక సిఎంకు అందజేత

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా నిలకడైన వృద్ధి నమోదు చేస్తోందని జులై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేస్తోంది. గడచిన రెండేళ్లుగా జాతీయ వృద్ధి రేటు కంటే ఎపి వృద్ధిరేటు మెరుగ్గా నమోదు అవుతోంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి వాస్తవ వృద్ధి రేటు 2023-24లో 6.5శాతం నమోదు చేస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో 9.9శాతానికి పెరిగింది. రాష్ట్రంలోని వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదు అవుతున్నట్టు నెలవారీ ఆర్థిక నివేదిక పేర్కొంది. ఈమేరకు సిఎం క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు 2026 జులై ఆర్థిక నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించారు. 2026 జూన్‌తో పోలిస్తే పారిశ్రామిక ఉత్పత్తి 8.2శాతం మేర పెరిగిందని నివేదిక పేర్కొంది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలానికి సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 89,383 మెట్రిక్ >>2

# లక్ష్యం మరువద్దు!

### 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర ప్రణాళికలు

### సామాన్యుడిపై ధరల భారం లేకుండా కార్యాచరణ

### ఆర్థిక, ప్రణాళికా విభాగం అధికారులకు సిఎం ఆదేశం

### జిఎస్‌డిపి, నెలవారీ ఆర్థిక నివేదికపై చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎల్ నినో లాంటి సంక్షోభ సమయంలోనూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికా విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ముందుకు వెళ్లాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల శాఖ తరహాలోనే అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ టెక్నాలజీని సమర్థంగా అనుసంధానించి లక్ష్యాలను చేరుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో ప్రణాళిక విభాగం అధికారులతో సిఎం చంద్రబాబు ఉన్నత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఉందని కృష్ణా నదిలో ప్రవాహాలు లేని కారణంగా శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా నిండలేదని.. గోదావరికి వచ్చిన వరద ప్రవాహాలను మళ్లించి కృష్ణా డెల్టాకు నీరిచ్చామని పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నా యని, ఈ నేపథ్యంలో స్థూల ఉత్పత్తి పడిపోకుండా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని కార్యాచరణ >>2



మంగళవారం అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. ఇన్‌సెట్‌లో ఆర్థిక ప్రగతి సూచిక

# 'ఆక్వా'కి ప్రభుత్వం భరోసా

### 50వేల మంది పైగా రైతులకు లబ్ధి- ఖజానాపై రూ.1100 కోట్ల భారం

### విద్యుత్ సబ్సిడీ యూనిట్‌కు రూ.1.50 పైసలు అమలు, జిఓ విడుదల



మంగళవారం పాలకొల్లులో జరిగిన ఆక్వా రైతు కృతజ్ఞతా సభలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు రూపాయిన్నరకే కరెంటు ఇస్తూ కూటమి ప్రభుత్వం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జిఓ విడుదల చేసింది. ఆక్వా రైతుల ఆనంద పరవశం మధ్య మంగళవారం పాలకొల్లులో బ్రాడీపేట బైపాస్ రోడ్డు రామచంద్ర గార్డెన్ వద్ద నిర్వహించిన రాష్ట్ర ఆక్వా రైతుల కృతజ్ఞత బహిరంగ సభలో విద్యుత్తు, వ్యవసాయ, మత్స్య శాఖ, ఇరిగేషన్ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, ఆక్వా రంగంతో సంబంధం ఉన్న ఎమ్మెల్యేలు, అనేక మంది ప్రముఖుల మధ్య సబ్సిడీ కరెంట్ జిఓ విడుదల చేశారు. వేలాదిగా తరలివచ్చిన రైతులు హర్షం వ్యక్తం చేశారు. సభకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. 2019-24 మధ్య జగన్ అరాచక పాలనలో ఆక్వా రంగం కుదేలు అయిపోయిందని మంత్రులు ఆరోపించారు. పాదయాత్రలో రూపాయిన్నరకే కరెంటు ఇస్తానని వైఎస్ జగన్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత మడమ తిప్పి మాట మార్చాడని దుయ్యబట్టారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్, 10 ఎకరాల రైతులకే పరిమితం అంటూ ఆక్వా రైతులను విభజించి సబ్సిడీ కరెంటు అందించే రైతులను సగానికి సగం తగ్గించేసాడని >>2

## అగ్రిగోల్డ్ ఆస్తుల జప్తునకు

# ప్రభుత్వం అనుమతి

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రిగోల్డ్ కేసులో మరిన్ని ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. డిపాజిటర్ల సొమ్ముతో బంధువుల పేరిట ఆస్తులు కొన్నట్లు గుర్తించింది. జయలక్ష్మి పేరిట పోరంకి, పెనమలూరు, ఈదరలో 6.55 ఎకరాల భూమి జప్తునకు హోంశాఖ ఉత్తర్వులిచ్చింది. ఎండీగా ఉన్న అవ్వా హేమసుందర వరప్రసాద్‌కు జయలక్ష్మి అత్తగా గుర్తించింది. ఎన్.మమత పేరుతో కర్ణాటకలో 3.32 ఎకరాలు ఉన్నట్లు గుర్తించగా, 3.32 ఎకరాలు కూడా డిపాజిట్‌దారుల సొమ్ముతోనే కొన్నట్లు ధ్రువీకరించింది. భూమి జప్తునకు చర్యలు తీసుకోవాలని సిఐడి డైరెక్టర్ జనరల్‌కు ప్రభుత్వంఆదేశాలు జారీ చేసింది.

## జూ.డాక్టర్ల ఆందోళన

# ఆగిన వైద్యసేవలు

### తీవ్ర ఇబ్బంది పడ్డ రోగులు

**విజయవాడ,ఆగస్టు11, ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు ఆందోళన చేపట్టారు. ప్రధానంగా 15 శాతం స్టైఫండ్ పెంపును డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించారు. ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రులు, బోధనాస్పత్రుల్లో ఓపీతోపాటు సాధారణ సేవలు నిలిచిపోయాయి. అత్యవసర సేవలు మాత్రం కొనసాగాయి. నిరసనలో భాగంగా జూడాలు విజయవాడ జీజీహెచ్ సూపర్ స్పెషాల్టీ బ్లాక్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల ఉద్యోగ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచాలన్న నిర్ణయాన్ని వారు >>2

# ఇక చకచకా

## పోలవరం ప్రాజెక్ట్ ఫేజ్-1బి

### పునరావాస కాలనీ నిర్మాణంపై ఫోకస్

### డిపిఆర్‌ల తయారీ, నిర్మాణ పనులు వేగవంతం

### అధికారులకు ఆదేశాలు, క్షేత్రస్థాయిలో పరిశీలన



మంగళవారం పోలవరం నిర్వాశిత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**పోలవరం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1బి పునరావాస కాలనీల నిర్మాణంపై అధికారుల దృష్టి సారించారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు పనులను పూర్తి చేసి నిర్వాశితులను పునరావాస కాలనీలకు తరలించలన్న లక్ష్యంతో అధికారులు అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా పోలవరం నిర్వాశితుల కాలనీల నిర్మాణా ప్రాంతాన్ని పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిపిఆర్‌ల తయారీ నిర్మాణ పనులను వేగవంతం చేయా లని ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1బి పరిధిలోని 41.15 కాంటూర్ లెవెల్‌కు సంబంధించిన చింతూరు డివిజన్ ప్రాజెక్టు నిర్వాసిత >>2

# నెత్తురోడిన రోడ్లు

### కోహిర్ ఎక్స్‌రోడ్ వద్ద కార్లు ఢీకొని ఇద్దరు మృతి

2లో

### జహీరాబాద్ వద్ద ఘోర ప్రమాదం

### ఆటోను ఢీకొన్న ఆయిల్ టాంకర్

### ఐదుగురు కూలీల మృతి, ఏడుగురికి గాయాలు

### మృతులంతా కర్ణాటకకు చెందినవారే..



# చంద్రునిపై భారత్ అడ్రస్!

### 'మూన్ బేస్'లో చేరాలని ఇస్రోకు అమెరికా ఆహ్వానం

### చంద్రుని దక్షిణ ధ్రువంలో మనుషుల స్థావరం ఏర్పాటు చేయాలని నాసా ప్రణాళిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రణాళికలో భారత్ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. నాసా ప్రతిపాదించిన మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని ఇస్రోను అమెరికా ఆహ్వానించింది. బెంగళూరులో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన భారత్‌అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ ఆహ్వానం అందింది. చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో మానవులు నివసించే తొలి శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్నది నాసా ప్రణాళిక. వ్యోమగాములు అక్కడ నివసించడంతో పాటు పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మానవ సహిత, మానవ రహిత మిషన్ల ద్వారా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికే నాసా ప్రాధాన్యం ఇస్తోంది. అక్కడ శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో మంచు రూపంలో నీరు ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ నీటిని >>2



## క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి

# రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదు

### హోంమంత్రి వంగలపూడి అనిత

### నకిలీ పోలీసులతో ర్యాలీలేంటి?

### పోలీసు వ్యవస్థను వైసిపి నేతలు అవమానిస్తున్నారని మండిపాటు

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ పోలీసులతో ర్యాలీలు నిర్వహిస్తూ వైసిపి నాయకులు రాష్ట్ర పోలీసు వ్యవస్థను తీవ్రంగా అవమానిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ పార్టీ నేతలు ఇలాంటి దిగజారుడు >>2



## పంద్రాగస్టుకు ముందే

# ఉగ్రదాడులు..

### భారీ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు దేశంలో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో ఉగ్రవాదులు సరిహద్దుల వద్ద లేదా దేశంలోని ఇతర ప్రాంతాల్లో దాడులకు పాల్పడవచ్చున్న సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యం >>2

## ప్రగతి బాట



# మారుమూల పల్లెలకు దారులు

### మరో 158 ఆవాసాలకు తొలిసారి రహదారి సౌకర్యం

### ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.422.10 కోట్ల నిధులు మంజూరు

### 347 కి.మీ పొడుగున, 146 రోడ్లు, 19 వంతెనల నిర్మాణం

### నిర్మాణంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### పంచాయతీరాజ్ అధికారులకు డి.సిఎం పవన్ కల్యాణ్ ఆదేశం

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని చిట్టచివరి గ్రామానికి సైతం అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే తమ సంకల్పమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఇప్పటికే అడవితల్లి బాట పేరిట అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఎన్నో గిరిశిఖర గ్రామాలకు తొలిసారి రహదారి సౌకర్యం కల్పించినట్లు వివరించారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మైదాన ప్రాంతాల్లో సైతం జనజీవనానికి దూరంగా విసిరేసినట్టు ఉండే మారుమూల పల్లెలు, ఆవాసాలకు, కుగ్రామాలకు రోడ్లను పరిచయం >>2

12-8pg2exHMNWJQE_12-8pg2exHMNWJQE.qxd 12/Aug/26 12:26 AM Page 1





మంగళవారం సిఎం చంద్రబాబుకు ప్రగతి నివేదిక అందచేస్తున్న అధికారి

## ఎల్‌నినో సంక్షోభంలోనూ 10.7% వృద్ధి

>> టన్నుల ఉత్పత్తితో 304 శాతం మేర పెరుగుదల రికార్డు అయినట్టు నివేదిక పేర్కొంది. అటు కూరగాయల ఉత్పత్తిలోనూ 44.8శాతం మేర పెరుగుదల ఉన్నట్టు ప్రణాళికా విభాగం స్పష్టం చేసింది. పశుసంవర్ధక శాఖలో మాంసం ఉత్పత్తి 9.6శాతం, గుడ్ల ఉత్పత్తి 5.1శాతం, సముద్రపు రొయ్యల్లో 17 శాతం వృద్ధిని సాధించాయి. సేవా రంగంలో ఐటి, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. సాధారణ ఎగుమతుల్లో రూ. 16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదు అయ్యింది. ఎస్‌టిపిఐ ఎగుమతులు 32.2 శాతం మేర పెరిగాయి, అలాగే వాణిజ్య వాహనాల కొనుగోళ్లు 51.6 శాతం వృద్ధిని కనబరిచింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెక్నాలజీ ఇంటిగ్రేషనుతో జిఎస్‌టి పన్ను వసూళ్లు 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరాయి. ఖనిజాల్లో 17.9 శాతం, విద్యుత్ వినియోగం 22.2 శాతం మేర పెరిగింది. జులై మాసానికి సంబంధించి పర్యాటకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దేశీయంగా 3.10 కోట్ల మంది, 35,951 మంది విదేశీ టూరిస్టులు రాష్ట్రానికి వచ్చారని జులై నెల ఆర్థిక నివేదిక పేర్కొంది.

రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ.2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టుల పెట్టుబడులు గ్రౌండింగ్‌తో 75.4 శాతం మేర, రూ.60 వేల కోట్ల మేర ఎంఎస్ఎంఇ రంగ పెట్టుబడులు 73.6శాతం వృద్ధిని నమోదు చేశాయి. పన్ను, పన్నేతర ఆదాయాల్లో గణనీయంగా వృద్ధి నమోదు అయ్యింది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం మేర వృద్ధి నమోదు చేసింది. పారిశ్రామిక రంగం 10.6 శాతం మేర, సేవల రంగం 9.9 శాతం వృద్ధితో ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఫలితంగా కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది.

# లక్ష్యం మరువద్దు!

>> చేపట్టాలని సూచించారు. సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించి లోటుపాట్లను సరిచేసుకోవాలన్నారు. ప్రతీ ప్రభుత్వశాఖ అత్యున్నత స్థాయి లక్ష్యాలను చేరుకునేలా వనరుల నిర్వహణ చేపట్టాలన్నారు. నిర్దుష్టమైన ప్రమాణాలను అనుసరించి ఫలితాలు వచ్చేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. రూపొందించే ప్రతీ ప్రణాళికా రాష్ట్ర వృద్ధిరేటును పెంచేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూడాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తులకు విలువ జోడింపు లాంటి అంశాలపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఎపి 15శాతం వృద్ధిరేటు సాధించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి కావాల్సిన ఉత్పత్తులపై ప్రభావం లేకుండా చూడాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలవారీగా నివేదికలు ఇస్తే లక్ష్యాల సాధన సులువు అవుతుందని సిఎం సూచించారు. ఈ సమీక్షకు ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, జాయింట్ సెక్రటరీ శాంతి ప్రియా పాండే, ప్రణాళికా విభాగం డైరెక్టర్ బి. గోపాల్, ఎపిఎస్‌డిపిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విఆర్ అలపర్తి తదితరులు పాల్గొన్నారు.

# 'ఆక్వా'కి ప్రభుత్వం భరోసా

>> విమర్శించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకున్నట్లు అయిందని ఎద్దేవా చేశారు. ఫ్రీ ట్రాన్స్‌ఫార్మర్ల విధానం ఎత్తివేసి ప్రైవేట్‌గా కొనుగోలు విధానం ప్రవేశపెట్టి లక్షల రూపాయల భారం ఆక్వా రైతులు మీద మోపాడు అని చెప్పారు. వీటన్నింటి కంటే మించి గొడ్డలి పార్టీ తన ఐదేళ్ల పదవీకాలంలో ఆరుసార్లు కరెంటు చార్జీలు పెంచారు అన్నారు. రైతులకు ఇంత అన్యాయం చేసిన జగన్ ఓదార్పులు, మద్దతులు, పేరిట పరామర్శల పేరిట ఆక్వా రైతులను కలిసి మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఆక్వా రైతుల అష్ట కష్టాలు ఎన్నికల ముందే కళ్లారా చూసిన కూటమి పార్టీలు ప్రభుత్వం ఏర్పడ్డాక ఆక్వా రైతులను ఆదుకుంటామని, రూపాయిన్నరకే కరెంటు ఇస్తామని, జోన్ల విధానం రద్దు చేస్తామని, 10 ఎకరాలు విస్తీర్ణ పరిమితిని తొలగిస్తామని. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని వక్తలు చెప్పారు. సభాధ్యక్షుడు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రూపాయిన్నరకు కరెంటు ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1100 కోట్లు భారం పడుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా ఆక్వా రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాని మోడీ కలసి ఆక్వా రైతులకు అండగా నిలబడ్డారని చెప్పారు. ఈ జిఓ వల్ల ఎకరాకు 50 వేల పైబడి ఆక్వా రైతులకు ఆదావుతుందని రామానాయుడు చెప్పారు. వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తుల వ్యయం ఈక్వెడార్ లాంటి ప్రపంచ దేశాలతో పోల్చి చెప్పారు. అక్కడ కిలో ఉత్పత్తికి రూ.190లు అయితే మన దగ్గర 270- 280 వరకు అవుతుందన్నారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం విడుదల చేసిన జిఓతో కూటమి ప్రభుత్వం ఇంచుమించు అన్ని హామీలు నిలబెట్టుకున్నట్లు అయిందన్నారు. ఆక్వా యూనివర్సిటీకి రూ.27 కోట్లు మంజూరు చేసినట్లు అచ్చెన్నాయుడు చెప్పారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రూపాయిన్నర కరెంటు జిఓ విడుదలకు వెనుకున్న కష్ట నష్టాలు తన ప్రసంగంలో వివరించారు. పెద్దలు ప్రధాని మోడీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అవిరళ కృషి కారణంగానే మనం ఈరోజు ఆక్వారైతులను ఆదుకోగలుగుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయం, ఆక్వా, తదితర అన్ని రంగాలకు కలిపి విద్యుత్ శాఖ రూ.15 వేల కోట్ల సబ్సిడీ ఇస్తోందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆక్వా యూనివర్సిటీకి భవనం ఏర్పాటు చేసిన విషయాన్ని, కృషి విజ్ఞాన కేంద్రంలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్లు ఉన్న సంగతిని గుర్తుచేసి కొద్దిపాటి వ్యయంతో వాటిని ఉపయోగించుకోవచ్చునని చెప్పారు. భాజపా ముఖ్య నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, పులపర్తి అంజిబాబు, బొలిశెట్టి శ్రీనివాస్, ఆరి మిల్లి రాధాకృష్ణ, బొమ్మిడి నాయ కర్, కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రాజోలు ఎమ్మెల్యే, తదితరులు మాట్లాడారు. వీరితోపాటు మత్స్య శాఖ ఉన్నతాధికారి నాయక్, కలెక్టర్ నాగరాణి కూడా ప్రసంగించారు. జిఓ విడుదల సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులను మంత్రి రామానాయుడు సన్మానించారు. రామానాయుడుని వారు కూడా సత్కరించారు. ఆక్వా రైతుల సమస్యలపై మంత్రులకు ఆక్వా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వినతిపత్రం అందజేశారు.

# రాజకీయాల్లో కొనసాగే అర్హత లేదు

>> చర్యలకు ఒడిగడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు నకిలీ పోలీసుల ముసుగులో ర్యాలీలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించిన ఆమె, ముసుగులు వేసుకుని క్రిమినల్ రాజకీయాలు చేసేవారికి రాజకీయాల్లో కొనసాగే అర్హతే లేదని తేల్చి చెప్పారు. పోలీసు వ్యవస్థ గౌరవాన్ని, విశ్వసనీయతను దెబ్బతీసే ఏ ఒక్క చర్యను కూడా కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదని హోంమంత్రి స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రభుత్వ వ్యవస్థలను దిగజార్చాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఘటనలో ర్యాలీలో పాల్గొన్న నకిలీ పోలీసులతో పాటు, వారి వెనకుండి నడిపించిన అసలు వైసిపి సూత్రధారులపైనా చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ప్రతి ఘటన జరిగినప్పుడు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' అంటూ విమర్శించడం జగన్‌కు అలవాటైందని హోంమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్నది రెడ్‌బుక్ రాజ్యాంగం కాదు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అందించిన రాజ్యాంగమే. చట్టం ముందు అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా ఒక్కటే' అని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో రాజకీయ కక్షతో ప్రతిపక్ష నేతల ఇళ్లు కూల్చడం లేదని, వారి ఇళ్ల ముందు అనవసరంగా పోలీసులను మోహరించడంలేదని, రాజకీయ కారణాలతో వేధింపులకు పాల్పడటం లేదని పేర్కొన్నారు. మా ఫోకస్ రాష్ట్రానికి పెట్టుబడులు. శాంతిభద్రతలను కాపాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రస్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం' అని హోంమంత్రి స్పష్టం చేశారు. చివరిగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి అనిత మాట్లాడుతూ "గత పాలనను చూశారు... ఈ రెండేళ్ల కూటమి పాలనను చూస్తున్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు పెట్టుబడులు తెస్తున్నారు? ఎవరు ఉద్యోగాల కోసం శ్రమిస్తున్నారు? అన్నది ప్రజలే ఆలోచించాలని పేర్కొన్నారు.

# మారుమూల పల్లెలకు దారులు

>> చేసేందుకు పవన్ కల్యాణ్ రూపొందించిన ప్రణాళికలు కార్యరూపం దాల్చనున్నాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈ రోడ్ల నిర్మాణం చేపట్టనుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మరో 158 ఆవాసాలకు తొలిసారిగా రహదారి సౌకర్యం కల్పించబోతున్నట్లు ప్రకటించారు. మరో 158 మారుమూల గ్రామాలకు అనుసంధాన రహదారులు నిర్మించేందుకు పరిపాలన అనుమతుల ప్రక్రియ పూర్తయ్యింది. 347కిలోమీటర్ల పొడవున, 146 రోడ్లు, 19 వంతెనల నిర్మాణం చేపట్టనున్నారు. ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, కడప, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో పూర్తి రహదారి సౌకర్యం లేని ఆవాసాలను గుర్తించి, అంచనాలు రూపొందించారు. ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రూ.422.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఐదేళ్లపాటు ఈ రోడ్ల నిర్వహణ నిమిత్తం మరో రూ.24.47 కోట్లు విడుదలయ్యాయి. "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సహకారంతో 158 ఆవాసాలకు తొలిసారి రోడ్డు సౌకర్యం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. మారుమూల గ్రామాలకు నిర్మించే రోడ్ల నాణ్యత విషయంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి. మనం వేసే రోడ్లు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలి. రహదారి సౌకర్యం లేని గ్రామాలకు మెరుగైన రవాణాసదుపాయం కల్పించే లక్ష్యంతో నిర్మిస్తున్న రోడ్లు, వంతెనల నిర్మాణంతో ఆయా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఏర్పడి, ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, మార్కెటింగ్ వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# ఆగిన వైద్యసేవలు

>> వ్యతిరేకించారు. ఇలా చేయడం వల్ల యువతకు అవకాశాలు ఉండవన్నారు. అదేవిధంగా జూనియర్ డాక్టర్లపై పని ఒత్తిడి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించేదాకా తమ ఆందోళన కొనసాగుతుందని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. కడప రిమ్స్ లో జూనియర్ వైద్యులు సమ్మె బాట పట్టారు. అత్యవసర వైద్య సేవలు మినహా విధులు బహిష్కరించి ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో సాధారణ వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం ఏటా స్టైఫండ్ ను 15 శాతం పెంచాలన్నారు. గతంలో చివరిసారిగా 2024లో పెంచారని గుర్తు చేశారు. తెలంగాణ జూనియర్ వైద్యులకు మెరుగైన స్టైఫండ్ ఇస్తున్నారని చెప్పారు. వైద్యుల పదవీ విరమణ వయసును 65 సంవత్సరాలకు పెంచాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. అదేవిధంగా రీసెర్చ్ డాక్టర్లను మెడికల్ వైద్యులుగా తీసుకోరాదని చెప్పారు. విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యులు విధులు బహిష్కరించారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఆంధ్ర మెడికల్ కాలేజ్ వరకు ర్యాలీ చేసిన జూడాలు ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్టైఫండ్ చెల్లించాలని, వైద్యుల ఉద్యోగ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# చంద్రునిపై భారత్ అడ్రస్!

>> తాగడానికి, ఆక్సిజన్, రాకెట్ ఇంధనంగా మార్చుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో అంగారకుడిపై మానవ యాత్రలకు చంద్రుడిని కీలక కేంద్రంగా ఉపయోగించుకోవాలన్నది నాసా లక్ష్యం. చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 ఆగస్టులో చంద్రయాన్3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ దిగాయి. ల్యాండింగ్ ప్రాంతానికి శివశక్తి పాయింట్‌గా పేరు పెట్టారు. నాసా ఇప్పుడు అదే ప్రాంతంలో స్థావరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇస్రో అనుభవం కీలకంగా మారనుంది. మూన్ బేస్ సహకారం ఆర్టెమిస్ అకార్డ్స్ కింద భారత్‌అమెరికా భాగస్వామ్యానికి కొనసాగిం పుగా ఉండనుంది. శాంతియుత, పారదర్శక, సుస్థిర అంతరిక్ష అన్వేషణకు ఈ ఒప్పందం మార్గదర్శకంగా ఉంటుంది. 2023 జూన్ 21న భారత్ ఆర్టెమిస్ అకార్డ్స్‌పై సంతకం చేసింది. బెంగళూరు సమావేశంలో అంతరిక్ష పరిశోధనల నుంచి లభించే శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపైనా చర్చలు ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. భారత్, అమెరికా ఇప్పటికే నిసార్ ఉపగ్రహం ద్వారా భారీ అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. భవిష్యత్‌లో శాస్త్రీయ పరిశోధనలు, మానవ అంతరిక్ష ప్రయాణ సాంకేతికతపై కలిసి పనిచేయాలని తాజా సమావేశంలో నిర్ణయించారు. భారత్ గగన్‌యాన్ కార్యక్రమంతో మానవ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతోంది. అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, భవిష్యత్తులో చంద్రుడిపై మానవ కార్యకలాపాల వంటి లక్ష్యాలను 'స్పేస్ విజన్ 2047'లో భారత్ నిర్దేశించుకుంది. ఈ నేపథ్యంలో నాసా ఆహ్వానం ఇస్రోకు కీలక అవకాశంగా మారనుంది.

## పంద్రాగస్టుకు ముందే ఉగ్రదాడులు

>> లో పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేస్తూ కీలక చర్యలు చేపట్టింది. ఈనెల 15న ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో భద్రతా బలగాల దృష్టి వేడుకలపై కేంద్రీకృతమై ఉంటుందని, ఇదే అదనుగా దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ భావిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు తెలిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే), బలూచిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఐఎస్ఐ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొరబడేలా చేయడం, బంగ్లాదేశ్ సరిహద్దుల ద్వారా పంపడం వంటి ప్రయత్నాలు జరగవచ్చని హెచ్చరికలు జారీ అయ్యాయి. అంతేకాకుండా, భద్రత తక్కువగా ఉండే టైర్2 నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రమాదం కూడా ఉంది. కొన్నిసార్లు భద్రతా ఏజెన్సీల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఢిల్లీ లేదా కశ్మీర్‌లో దాడులంటూ తప్పుడు సమాచారం సృష్టించి, మరోచోట దాడికి దిగే వ్యూహం కూడా ఐఎస్ఐ అనుసరించవచ్చని ఓ అధికారి వివరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉన్న పశ్చిమ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఆపరేషన్ అలర్ట్‌ను ప్రారంభించింది. ఈనెల 10 నుంచి 17 వరకు కొనసాగే ఈ ఆపరేషన్‌లో భాగంగా బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తూ, నిఘా మరియు పెట్రోలింగ్‌ను గణనీయంగా పెంచారు. మరోవైపు, బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతను పటిష్టం చేసేందుకు పశ్చిమ బెంగాల్‌లోని సరిహద్దు జిల్లాల్లో సుమారు 40 సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ సరిహద్దు అత్యంత సున్నితమైనది కావడంతో శాశ్వత నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి చొరబాట్లు, స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అడ్డుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

### రుస్టెన్‌బర్గ్ గనిలో అక్రమ తవ్వకాలు..
### 14 మంది మైనర్లు దుర్మరణం

**జోహన్స్‌బర్గ్, ఆగస్టు 11:** సౌతాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్ నగరానికి దాదాపు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న రుస్టెన్ బర్గ్ లోని ఓ గనిలో అక్రమంగా తవ్వకాలు జరుపుతుండగా ప్రమాదవ శాత్తు గని కుప్పకూలిన ఘటనలో 14 మంది మైనర్లు ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది గాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రొవిన్షియల్ పోలీస్ కమిషనర్ ఘటనాస్థలికి చేరుకున్నారు.

## 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనండి: ప్రధాని మోడీ

>> బాలయోగి ఆడిటోరియంలో జరిగిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు, ఎన్డీఏ నేతలు, కూటమిలోని వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు హాజరయ్యారు. ప్రధాని మోదీ సమావేశ ప్రాంగణంలోకి ప్రవేశించగానే మంత్రులు, ఎంపీలు జాతీయ జెండాలను చేతబూని నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా మోడీ కూడా జాతీయ జెండాను చేతిలో పట్టుకుని ఎంపీల వైపు ఊపారు. ఈ సమావేశానికి బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, ఎస్. జైశంకర్ తదితరులు హాజరయ్యారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలకు చెందిన హెచ్‌డీ కుమారస్వామి (జేడీఎస్), కింజరాపు రామ్మోహన్ నాయుడు (టీడీపీ), రాందాస్ బందు అథవాలే, ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ), ఉపేంద్ర కుష్వాహా (ఆర్ఎల్ఎం), శతాబ్ది రాయ్ తదితర నేతలు కూడా సమావేశంలో పాల్గొన్నారు. జూలై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న ముగియనున్నాయి.

**పలు బిల్లుల ఆమోదం:** ఈ సమావేశాల్లో తరచూ వాయిదాలు, నిరసనలు చోటుచేసుకోవడంతో పెద్దగా శాసన కార్యకలాపాలు జరగలేదు. ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నిరోధం) సవరణ బిల్లు2026తో పాటు మరో నాలుగు బిల్లులను పెద్దగా చర్చ లేకుండానే పార్లమెంట్ ఆమోదించింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్య లోక్‌సభ మరో మూడు బిల్లులను కూడా ఆమోదించింది. తొలుత నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంతో పాటు అయోధ్య రామాలయ విరాళాల నిధుల దుర్వినియోగంపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేశాయి. అనంతరం నీట్ అంశంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యపై చర్చించాలని, ఈ అంశంపై ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో ఉండి ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

## ఇక చకచకా పోలవరం ప్రాజెక్ట్ ఫేజ్-1బి

>> ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణానికి గుర్తించిన భూములను పరిశీలించారు. కొయ్యలగూడెం మండలంలోని పరింపూడి గ్రామంలో వి.ఆర్.పురం మండలం రాజుపేట కాలనీ, రాజుపేట గ్రామాలకు గిరిజనేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు, కూనవరం మండలంలోని కూనవరం, టేకులబోరె గ్రామాలకు చెందిన గిరిజనేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల కోసం ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణానికి కేటాయించిన భూములను అధికారులు పరిశీలించారు. పరింపూడి గ్రామంలో గుర్తించిన భూముల విస్తీర్ణం, భూమి అనుకూలత, రహదారి సౌకర్యం, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల కల్పనకు ఉన్న అవకాశాలను పరిశీలించి, ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరింపూడి గ్రామ భూముల పరిశీలన అనంతరం ఐటిడిఏ కె.ఆర్.పురం కార్యాలయంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ధవళేశ్వరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, ఐటిడిఏ చింతూరు ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాకు చెందిన సంబంధిత అన్ని నిర్మాణ సంస్థలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చింతూరు డివిజన్‌కు చెందిన ఫేజ్-1బి ఎస్టీ, నాన్-ఎస్టీ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల కోసం ప్రతిపాదించిన ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణానికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టుల తయారీ, కాలనీల వారీగా గృహాల సంఖ్య, అవసరమైన మౌలిక వసతులు, భూముల అనుకూలత, కాలనీ లేఅవుట్లు, రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు.

ప్రతి ప్రతిపాదిత ఆర్ అండ్ ఆర్ కాలనీకి ప్రత్యేకంగా డిపిఆర్ సిద్ధం చేసి, సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం అధికారులు బుట్టాయిగూడెం, దొరమామిడి, మార్లగూడెం గ్రామాల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణానికి గుర్తించిన భూములను సందర్శించారు. కూనవరం మండలంలోని కుళ్ళపాడు, కూనవరం, టేకుబాక, టేకులబోరు గ్రామాలకు చెందిన ఎస్టీ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు, అలాగే వి.ఆర్.పురం మండలంలోని కన్నాయిగూడెం, సోమ్ములగూడెం, శబరాయిగూడెం తదితర గ్రామాలకు చెందిన ఎస్టీ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల కోసం ప్రతిపాదించిన పునరావాస భూములను పరిశీలించారు. చింతూరు డివిజన్‌కు చెందిన ఆయా గ్రామాల ఎస్టీ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల కోసం ప్రతిపాదించిన ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణాన్ని 2027 మార్చి నాటికి పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్, ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ కె.ఆర్.పురం, బాలకృష్ణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏటపాక యూనిట్-1, శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏలూరు, ఆంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వి.ఆర్.పురం యూనిట్-2, చంద్రశేఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, చింతూరు యూనిట్-1, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మంగళవారం కోహిర్ వద్ద ఢీకొన్న కార్లు

# నెత్తురోడిన రోడ్లు

**జహీరాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీలతో వెళ్తున్న ఆటోను వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. చిరాగ్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం హుమ్నాబాద్ తాలూకా రాజగిరికి చెందిన కూలీలు పనుల నిమిత్తం జహీరాబాద్‌కు వచ్చారు. పని ముగించుకుని ఆటోలో జహీరాబాద్ నుంచి హుమ్నాబాద్ వైపు వెళ్తుండగా సత్వార్ గ్రామ సమీపంలోని యూటర్న్ వద్ద ప్రమాదం జరిగింది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్ ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటో నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో రేఖ, శ్రీదేవి, దేవదాస్, కవిత, రేష్మ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వీరంతా ఒకే గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. గాయపడిన వారిలో నిర్మల, నికిత, తుల్జమ్మ, చంద్రకళ, రాధిక, శిల్ప, శోభ ఉన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే చిరాగ్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని హుటాహుటిన జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆసుపత్రి వద్ద విషాదం ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు కూలీలు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకోవడంతో అక్కడ విషాద వాతావరణం నెలకొంది. తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ఆవరణం దద్దరిల్లింది. ప్రమాదానికి గల పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

02 కోహిర్ వద్ద కార్లు ఢీకొని మృతి చెందిన మల్లికార్జున్, శంకరులు

## కోహిర్ ఎక్స్ రోడ్ వద్ద కార్లు ఢీకొని ఇద్దరు మృతి

కోహిర్ చౌరస్తా సమీపంలో మంగళవారం రాత్రి కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. చనిపోయిన వారిలో సదాశివపేట పట్టణం 1 వ వార్డుకు చెందిన బోడగమా మల్లికార్జున్ 52 ,శంకర్ 52,లు ఉన్నారు చనిపోయిన వారిలో మల్లికార్జున్ లీలినీ ఎంప్లాయ్ కాగా శంకర్ సదాశివపేట మున్సిపల్ ఎంప్లాయి పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న కోయిరు పోలీసులు సంఘటన స్థలాలను చేరుకొని మృతి చెందిన వారిని గాయపడ్డ వారిని జహీరాబాద్ ప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఒక కారు పల్టీలు కొట్టి రహదారిపై పడగా వెనకాల ప్రయాణిస్తున్న మూడు కార్లు ఒకటి ఒకటి వెనుక నుండి ఢీకొనడంతో కారులో ప్రేమిస్తున్న ఇరువురు మృతి చెందినట్లు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మెస్సీ మ్యాచ్ వ్యవహారంపై సీఎంకు దర్యాప్తు కమిటీ నివేదిక

**తిరువనంతపురం, ఆగస్టు 11:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, ప్రపంచ ఛాంపియన్ అర్జెంటీనా జట్టును కేరళకు తీసుకువచ్చే ప్రయత్నం విఫలం కావడంపై తీవ్ర వివాదం రాజుకుంది. గత వామపక్ష ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ వ్యవహారంపై నియమించిన విచారణ కమిటీ తన నివేదికను ప్రస్తుత వి.డి. సతీశన్ ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో తీవ్రమైన ఆర్థిక అవకతవకలు జరిగినట్టు తేలడంతో ప్రభుత్వం తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. రేపుజరగనున్న కేబినెట్ సమావేశంలో దీనిపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. క్రీడల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎన్. ప్రశాంత్ నేతృత్వంలో జరిగిన ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అర్జెంటీనా మ్యాచ్ కోసం స్పాన్సర్‌ను ఎంపిక చేసిన విధానం, ఆర్థిక లావాదేవీలు, కొచ్చిలోని జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ స్టేడియం అప్పగింత వంటి అంశాల్లో ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించినట్టు నివేదిక స్పష్టం చేసింది. ఒక నిర్దిష్ట కంపెనీకి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని కూడా నివేదికలో పేర్కొన్నారు. అసలు అర్జెంటీనా జట్టు కేరళకు వస్తుందనడానికి ఎలాంటి అధికారిక పత్రాలు, ఒప్పందాలు లేవని విచారణలో తేలడం గమనార్హం.

## వారం - వర్జ్యం

12-08-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆశ్లేషకార్తె,
● తి.అమావాస్య రా.11.09
న.పుష్యమి ఉ.8.00
వ.రా.7.48-రా.9.16
దు.ఉ.11.46-మ.12.37
రాహు. మ.12.00-మ.1.30 శుభ లేదు.

## వార్తాఫలం

**మేషం :** చిన్ననాటి మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. నూతన వస్తువులు కొనుగోలు. వాహన సౌఖ్యం.

**వృషభం :** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం. శుభకార్యాలు.

**మిథునం :** కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఇంటా బయటా మీదే పైచేయిగా ఉంటుంది.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం :** కొత్త వ్యాపార, విద్యా సంబంధితమైన విషయములకు, గృహ నిర్మాణాలకు అనుకూలం. మిత్రుల కలయిక.

**కన్య :** సన్నిహితుల సహకారము పూర్తిగా లభించుట వలన కొన్ని కార్యక్రమములలో విజయాలను చవిచూస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుట వలన మానసిక ఉల్లాసముసు కలిగియుంటారు. వస్త్రా లాభాలు

**వృశ్చికం :** అధికారుల అండదండలు లభించుట వలన వృత్తి యందు రాణించగలుగుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు :** సంతాన, ఆధ్యాత్మిక విషయములు సంతృప్తి ఇస్తాయి. భార్య వైపు బంధువులకు సాయం చేస్తారు.

**మకరం :** అధికారులతో సహోద్యోగులతో స్నేహ భావముతో మెలగండి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కుంభం :** వ్యాపారములో, వృత్తిలో మీరు చూపించే నైపుణ్యమునకు గాను, మంచి అభివృద్ధిని సాధిస్తారు. మిత్రుల కలయిక.

**మీనం :** విదేశీయానములకు ఉద్యోగ ప్రయత్నములకు మీరుచేసే కృషి సానుకూల పడుతుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనులకు తొలగిన అడ్డంకులు

## పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులకు ఉన్న న్యాయపరమైన అడ్డంకులు ఎట్టకేలకు తొలగిపోయాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. దీంతో రాజధానిలో పెండింగ్‌లో ఉన్న రహదారుల నిర్మాణ పనులకు మార్గం సుళువు అయింది. సీఆర్డీఏ పరిధిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా భూమిని సేకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఈ భూసేకరణ విషయంలో అధికారులు చట్ట నిబంధనలను ఏమాత్రం అనుసరించలేదని ఆరోపిస్తూ పలువురు రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను, దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పలు వ్యాజ్యాలు దాఖలు చేశారు. రైతుల పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా సాగుతోందని కోర్టుకు వివరించారు. ఎక్కడా చట్ట ఉల్లంఘనలు జరగలేదని స్పష్టం చేశారు. పక్కాగా చట్ట నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపడుతున్నామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రైతులు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రైతులు, ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల ఈ వ్యవహారంపై తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా రైతులు వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. సీడ్ యాక్సెస్ రోడ్డు అనేది రాజధాని నిర్మాణంలో భాగమని, ఇది విస్తృత ప్రజానీకం ప్రయోజనాలతో ముడిపడి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి విస్తృత ప్రయోజనాల దృష్ట్యా జరుగుతున్న ప్రక్రియను తాము అడ్డుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు పూర్తిగా తొలగిపోయినట్లయింది.

## ఢిల్లీ-విజయవాడ విమానానికి సాంకేతిక సమస్య

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీ- విజయవాడ ఎయిరిండియా విమానానికి సాంకేతిక సమస్య వచ్చింది. విమానం ఇంజిన్‌లో పైలట్ సాంకేతిక సమస్యను గుర్తించారు. విమానాన్ని విజయవాడలో దించకుండా హైదరాబాద్ వైపు మళ్లించారు. దారిలోనే ఇంజిన్ సమస్య పరిష్కారం కావడంతో మళ్లీ విజయవాడ తరలించారు. దీంతో ఎయిరిండియా విమానంలో మంత్రి దుర్గేశ్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రముఖులతోపాటు 180 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంలో పనిచేయని సర్వర్లు

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంలో మంగళవారం సర్వర్లు పనిచేయలేదు. దీంతో పాస్‌పోర్టు కోసం ఆధారాలతో సహా నమోదుకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాస్‌పోర్టు కోసం స్లాట్ బుక్ చేసుకుని, తేదిని అనుసరించి దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సాంకేతిక సమస్యపై అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కార్యాలయంలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో మళ్లీ రావాలంటూ పాస్‌పోర్ట్ అధికారులు ఇంటికి అభ్యర్థులను వెనక్కి పంపించేశారు.

## బెయిల్ కోసం నాగారాజు కోర్టులో పిటిషన్

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సస్పెన్షన్‌లో ఉన్న నాగరాజు బెయిల్ కోసం మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడ మేజిస్ట్రేట్ కోర్టులో ఆయన తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ సమర్పించారు. ప్రస్తుతం సీఐ నాగరాజు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఇటీవలనే సిట్ నాగారాజును కస్టడీలోకి విచారణ తీసుకుంది. కేసులో తదుపరి విచారణ సందర్భంగా కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోనుంది.

## మచిలీపట్నంలో 4 రెస్టారెంట్లలో తనిఖీలు

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నాలుగు రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టారు. నాలుగు హోటళ్లలో నగరపాలకసంస్థ ఆరోగ్య విభాగ అధికారి తనిఖీలు చేశారు. పత్రాలు లేకుండా హోటల్ నిర్వహణ, పారిశుద్ధ్య లోపాలను గుర్తించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు గుర్తించామని ఎంహెచ్‌వో సుబ్రమణ్యం తెలిపారు. లోపాలపై సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.

## డి.సిఎం పవన్‌తో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భేటీ





**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ హనుమంతు పురుషోత్తం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, పరిశోధన, ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం కల్పించడం, విద్యార్థులు, యువ పరిశోధకులకు మరిన్ని అవకాశాలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. యువతలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు. ఇక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐఏఎస్ అధికారి జయకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైన జయకృష్ణ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రిను కలిశారు.

# ప్రజల భాగస్వామ్యంతో పార్ట్‌నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్

### రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ • ఆర్‌టిజిఎస్ నుంచి వివిధ శాఖల సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ నుంచి వివిధ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందిస్తే జాతి నిర్మాణానికి సహకరించినట్టే. ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ టేకప్ చేయాలి. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేస్తున్నారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం మంచి పనిచేస్తే ప్రజలు ఇన్ వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనం. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరించగలిగితే ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారు. దీనికి కర్నూలులో డిఎస్సీ 2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ. నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించాం. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగాం. ఎల్ నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుంది. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. వీటిని అధిగమించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. సిఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలపై నేడు సిఎం సమీక్ష

### డిజిపి నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు హాజరు

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం 03:30 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఎన్నడూ లేనివిధంగా పోలీస్ వ్యవస్థలోని అన్ని శ్రేణుల అధికారులను ఈ సమీక్షలో భాగస్వామ్యులను చేస్తున్నారు. డీజీపీ మొదలుకొని క్షేత్రస్థాయిలో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు మొత్తంగా 1,300 మంది అధికారులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. శాంతి భద్రతలు, మహిళలు, చిన్నారులపై నేరాల కట్టడి, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా సైకోలు, బ్లేడ్, గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వంటి అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై ముఖ్యమంత్రి లోతైన విశ్లేషణ చేయనున్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు, శాంతిభద్రతల నిర్వహణ వంటి అంశాలపై తన వద్ద ఉన్న రిపోర్టులను ఈ సమావేశంలో నేరుగా అధికారుల ముందే ముఖ్యమంత్రి బయట పెట్టనున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఉక్కుపాదం మోపాలని, మహిళలు, బలహీన వర్గాల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు సచివాలయంలో ప్రత్యక్షంగా హాజరు కానుండగా, జిల్లాల్లోని మిగిలిన అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనబోతున్నారు.

# తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి ఎక్స్‌ప్రెస్ వాహనాలతో కొత్త శకం

### • వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రసవానంతర తల్లి, శిశువుల సురక్షిత రవాణాకు కొత్త అధ్యాయం ప్రారంభమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబులతో కలిసి తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఆధునిక వాహనాలను ప్రారంభించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రూపొందించిన ఈ వాహనాలు దేశంలోనే తొలిసారి అత్యాధునిక భద్రతా సౌకర్యాలతో కూడినవని తెలిపారు. మొత్తం 500 వాహనాలను ప్రభుత్వం సమకూర్చుతోందన్నారు. తొలి దశలో 300 వాహనాలను రోడ్డెక్కించగా మిగిలిన 200 వాహనాలను రెండు నెలల్లోపు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

జిల్లాల్లో నమోదవుతున్న ప్రసవాల సంఖ్య ఆధారంగా వాహనాలను శాస్త్రీయంగా కేటాయించడం జరిగిందని వారు వివరించారు. కొత్త వాహనాలలో ఎయిర్ కండిషన్డ్ ఎస్‌యూవీ/ఎంయూవీ తరహాలో ఉన్నాయన్నారు. ప్రయాణికుల భద్రతకు ఆరు ఎయిర్‌బ్యాగులు, వెనుక సీట్ బెల్టులు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్పీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, 80 కిమీ/గంట వేగం దాటితే స్పీడ్ అలర్ట్ వ్యవస్థ వంటి సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కడానికి ప్రత్యేక ఫుట్‌రెస్టులు, హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, శిశువుకు మాత్రమే ఈ డ్రాప్ బ్యాక్ సేవ ఉచితం. తల్లి, బిడ్డతో పాటు ఇద్దరు అటెండెంట్లు ప్రయాణించవచ్చు. హైరిస్క్ గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైనవారికి ప్రత్యేక పికప్, డ్రాప్‌బ్యాక్ సేవలు అందుతాయని తెలియజేశారు. రాష్ట్రంలో ఏ ఫోన్ నుంచైనా టోల్ ఫ్రీ 102కు కాల్ చేస్తే సరిపోతుంది. 202627కి రూ.37.40 కోట్ల బడ్జెట్ కేటాయించారు.

మాతా, శిశు మరణాలు తగ్గించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, హైరిస్క్ గర్భిణులకు సకాలంలో రవాణా అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబులు వివరించారు. తోలుత వాహనాలు జిల్లా కలెక్టర్ తో కలిసి వారు ప్రారంభించారు.

జిల్లా ఆసుపత్రిని పరిశీలించారు. కార్య క్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ సతీష్, తెలుగుదేశం,బిజెపి నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాకో నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయండి

### • కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి జనసేన ఎంపిలు వినతి

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషికి జనసేన ఎంపిలు లింగమనేని రమేశ్, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వినతి పత్రం అందించారు. మంగళవారం ఢిల్లీలో శ్రీ ప్రహ్లాద్ జోషితో ఎంపీలు భేటీ అయ్యారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా అన్ని జిల్లాల్లో జెఎన్‌విలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2027-28 విద్యా సంవత్సరం నుంచి దశలవారీగా ప్రవేశాలు, విద్యాబోధన ప్రారంభించేలా చూడాలని కోరారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ వల్ల నవోదయ విద్యాలయాలు లేని ప్రాంతాల్లో ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమవుతోందని వివరించారు. నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కేంద్రానికి ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రతిపాదనలు పంపారని ఎంపీలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు మార్గం సుగమం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన అని వివరించారు. నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం ఉచితంగా భూమి, తాత్కాలిక భవనాలు, మౌలిక వసతులు కల్పించేందుకు ఎపి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్ర విద్యాశాఖ, నవోదయ విద్యాలయ సమితి, ఎపి ప్రభుత్వంతోపాటు ఎంపిలతో ఉమ్మడి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే ఉమ్మడి సమీక్ష నిర్వహిస్తే త్వరితగతిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి జిల్లాలో నవోదయ పాఠశాలల ఏర్పాటు చేయడం వల్ల ఎన్ఇపి 2020, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు సాకారమవుతాయని చెప్పారు. ప్రహ్లాద్ జోషికి విజ్ఞప్తి చేశారు.



కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వినతి పత్రం అందజేస్తున్న జెఎస్పీ ఎంపీలు లింగమనేని రమేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

# బ్యాంకాక్ బాధితులను స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు

### విద్యార్థులతో మాట్లాడిన ఎపి భవన్ అధికారులు

### ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి లోకేష్ అభయం



**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగాల పేరిట మోసపోయి బ్యాంకాక్‌లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. బ్యాంకాక్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులతో ఎపి భవన్ అధికారులు మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు విద్యార్థుల పరిస్థితిపై అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సహాయంపై వివరాలు సేకరించారు. విద్యార్థుల పరిస్థితికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని థాయ్‌లాండ్‌లోని భారత రాయబారికి పంపించారు. థాయ్‌లాండ్‌లో స్థానిక కరెన్సీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఎపి భవన్ అధికారులు తెలిపారు. విద్యార్థులకు సహాయం అందేలా తక్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వాలని భారత రాయబారిని అధికారులు కోరారు. అలాగే విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వారిని సురక్షితంగా దేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎపి భవన్ అధికారులు వెల్లడించారు. బాధితుల వీడియో మంత్రి లోకేశ్ దృష్టికి రాగానే, ఆయన వెంటనే బాధితుల ఆర్తనాదాలపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. బ్యాంకాక్‌లో చిక్కుకున్న యువకులకు అభయం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉందన్న భరోసాను కల్పించారు.

# ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, శానిటేషన్ ఏజెన్సీలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలి

### • నెలాఖరులోగా ప్రభుత్వాసుపత్రుల్లో శానిటేషన్ ఏజెన్సీల సిబ్బందికి ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేయాలి • మంత్రి సత్యకుమార్ వెల్లడి

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆసుపత్రుల్లోని పరిస్థితులపై 3 గంటలపాటు సమీక్షించిన మంత్రి ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత పరిశుభ్రత మరింత మెరుగుపడేందుకు ఆసుపత్రుల సూపర్డెంట్లు, ఏజెన్సీ వారు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడించారు. వైద్యుల హాజరు, వారందించే సేవలు, మందుల లభ్యత పట్ల ప్రజల సంతృప్త స్థాయికి తగ్గట్లుగా పరిశుభ్రత విషయంలోనూ సానుకూలత పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం బోధానాసుపత్రులు, జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో పరిశుభ్రత తీరు, సంతృప్తస్థాయి నమోదు ఇతర అంశాలపై అధికారులు, సదరు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, శానిటేషన్ ఏజెన్సీల వారితో మూడు గంటల పాటు చర్చించారు. ఈ ఏడాది ఏప్రిల్ జులై కాలంలో సెకండరీ ఆసుపత్రుల్లో పరిశుభ్రత పట్ల ప్రజా సానుకూలత ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవటం, ఆసుపత్రుల్లోని సమస్యలు, సమన్వయం వంటి అంశాలపై సూపరింటెండెంట్లు, ఏజెన్సీల వారి నుంచి వివరణ కోరారు. ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలలు, బోధానాసుపత్రులు, సెకండరీ ఆసుపత్రుల్లో శానిటేషన్ మరియు సెక్యూరిటీ పెస్ట్ కంట్రోల్ సేవలందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జరగాల్సిన సిబ్బంది నియమికాలు, వాస్తవంలో నమోదవుతున్న హాజరు, వ్యత్యాసాలను మంత్రి ఆరా తీశారు. ఎఫ్ఆర్ యస్ విధానంలో పూర్తిస్థాయి హాజరు నమోదు కాకపోవడానికి కారణాలపై మంత్రి అధికారులు, ఏజెన్సీల నుంచి తెలుసుకున్నారుతాము తగు స్థాయిలో సిబ్బందిని నియమించినా ఎఫ్ఆర్ యస్ హాజరు కొన్ని కారణాల వలన నమోదు కావడంలేదని ఏజెన్సీలు తెలుపగా, ఈ నెలాఖరుకు మొత్తం సిబ్బంది ఎఫ్ఆర్‌యస్ వ్యవస్థలో నమోదయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులు, ఎజెన్సీలను మంత్రి ఆదేశించారు.

నిరంతర సమీక్షలు జరగాలి: మంగళవారంనాటి సమీక్షలో వైద్య సంస్థల ఉన్నతాధికారులు, సర్వీసులందించే ఏజెన్సీల మధ్య ఆశించిన స్థాయిలో సమన్వయం జరగడంలేదని, పారిశుధ్య, సెక్యూరిటీల ప్రాధాన్యత దృష్ట్యా, ఈ అంశాలకు సంబంధించిన అన్ని సమస్యలనూ ప్రతి వారం క్షుణ్ణంగా సమీక్షించి, తీసుకున్న నిర్ణయాలను తదుపరి చర్యలను తనకు అందజేయాలని శాఖ కార్యదర్శి వీరపాండియన్ ఆదేశించారు. వివిధ సంస్థల ప్రాంగణాల్లోని ప్రధాన ప్రాంతాలకు పర్యవేక్షణా అధికారులను నియమించాలని సూచించారు. పూర్తి స్థాయిలో ఎఫ్ఆర్‌యస్ ఎన్‌రోల్‌మెంట్ జరిగిన తర్వాత, మరో సమీక్ష నిర్వహిస్తామని అప్పటికి సేవల నాణ్యత మెరుగుపడాలని కార్యదర్శి స్పష్టంచేశారు. ఈ సమావేశంలో డియస్‌హెచ్ చక్రధర్ బాబు, డిఇంఈ డాక్టర్ విష్ణువర్ధన్, పలువురు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

RFP Tender Notice No.01/2026-27 /COC/Dt:11-08-2026

| | | |
|---|---|---|
| 01. No. of Works | : | 1 (One) (RFP Tender) |
| 02. Down loading Starting Date | : | 14-08-2026 10.30 AM |
| 03. Down loading End Date | : | 31-08-2026 @ 5.00 PM |
| 04. Last date for Submission of bid | : | 31-08-2026 @ 5.01 PM |

Further details at http://www.eprocurement.gov.in

O/o the Executive Engineer (PD) Division Sd/- Commissioner

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

(CIN : L36911RJ1996PLC011381)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001

అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన

ఇది ఇలా ఉండగా, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ అయిన AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, "సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002" క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, తేదీ 19/05/2026 నాటి డిమాండ్ నోటీసును జారీ చేశాను. రిఫరెన్స్ నెం.: CB/SAR/13-2/BB/MAY-2026/09 లోన్ అకౌంట్ నెం. 2406262157371913 & 9001231646887301 క్రింద రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు/M/S. జయలక్ష్మి వెజిటబుల్ మర్చంట్స్, దాని యజమాని శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు (రుణగ్రహీత), శ్రీ సాయిబాబు యెర్రమ్‌శెట్టి కుమారుడు శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు (తాకట్టుదారు), శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు భార్య శ్రీమతి యెర్రమ్‌శెట్టి జయలక్ష్మి (హామీదారు) ద్వారా, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. ఆ మొత్తం లోన్ ఖాతా నెం. 2406262157371913 కొరకు రూ. 48,14,288/- (నలభై ఎనిమిది లక్షల పద్నాలుగు వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు లోన్ ఖాతా నెం. 9001231646887301 కొరకు రూ. 38,85,239/- (ముప్పై ఎనిమిది లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) కలిపి మొత్తం రూ.86,99,527/- (ఎనభై ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 18 మే 2026 నాటికి, నోటీసు తేదీ/సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు పూర్తి చెల్లింపు చేసే వరకు, అదనపు వడ్డీ మరియు ఛార్జీలతో సహా, అసలు, వడ్డీ, జరిమానాలు మరియు అన్ని ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

రుణగ్రహీత/తాకట్టుదారుడు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సదరు నిబంధనలలోని రూల్ 8 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, క్రింద సంతకందారు 06వ తేదీన, ఆగస్టు 2026వ సంవత్సరం, ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/తాకట్టుదారునికి మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది.

హామీగా ఉంచిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8)లోని నిబంధనల వైపు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు మరియు సాధారణ ప్రజలు ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు చేయరాదని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. ఆస్తితో చేసే ఏ లావాదేవీలకైనా, లోన్ ఖాతా నెం. 9001231646887301 కొరకు రూ. 39,89,623/- (ముప్పై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) మరియు లోన్ ఖాతా నెం. 2406262157371913 కొరకు రూ. 49,50,908/- (నలభై తొమ్మిది లక్షల యాభై వేల తొమ్మిది వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) కలిపి మొత్తం 31 జూలై 2026 నాటికి 89,40,531/- (ఎనభై తొమ్మిది లక్షల నలభై వేల ఐదు వందల ముప్పై ఒకటి రూపాయలు మాత్రమే) AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటుంది. మరియు పూర్తి చెల్లింపు జరిగే వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులు.

స్థిరాస్తుల యొక్క వివరణ

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, గాజువాక మండలం, ఎస్.ఆర్.ఓ. అధికార పరిధిలో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్/గాజువాక గ్రామ పంచాయతీ పరిధిలో, గాజువాక మండలం, బి.సి. రోడ్, న్యూ గాజువాక, గాజువాక గ్రామంలోని సర్వే నెం. 75 వద్ద ఉన్న, 184.84 చదరపు గజాల విస్తీర్ణం గల, డోర్/హౌస్ నెం. 12-43-13, పాత అసెస్‌మెంట్ నెం. 1088009776, కొత్త అసెస్‌మెంట్ నెం. 1086376264, పట్టా నెం. VZG1001-63-76613-71966 గల ఆస్తి యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణంతో సహా ఆ భూమి యొక్క మొత్తం అదంతా. యజమాని శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు. సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: -

తూర్పు: డోర్/ఇంటి నెం. 12-43-12, పడమర: మదీనా, 12-43-14, ఉత్తరం: ఎస్ కె అలీ, ఇంటి నెం. 12-44-1/2, దక్షిణం: సిసి రోడ్

తేది : 06.08.2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# కన్నబిడ్డను కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని వేదన

### • విజయవాడ ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పిన హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం కుమార్తె అఫీఫా (24) అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం విజయవాడలోని ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం నివాసానికి వెళ్లిన హోంమంత్రి అనిత ఆమెను, కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించారు. కన్నబిడ్డను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న షిరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పారు. చీరాల బీచ్‌కు వెళ్తున్న సమయంలో ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అఫీఫా ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 24 ఏళ్ల చిన్న వయసులోనే నిండు జీవితం ముగియడం అత్యంత బాధాకరమన్నారు. కన్నబిడ్డను కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా తీరని వేదనని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న హోంమంత్రి, ప్రమాదంలో గాయపడిన వారి వివరాలపై కూడా ఆరా తీశారు. ఈ విషాద సమయంలో షిరీన్ బేగం, ఆమె కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. అఫీఫా అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత, షిరీన్ బేగం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అపారమైన దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం, మనోస్థైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

వార్త

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.

న- బెర్ట్రండ్ రస్సెల్

## 'సర్'కి హంసపాదులెన్నో !

ఎందుకో ఏమోకానీ ఏ ముహుర్తాన సర్ ప్రారంభించారో గానీ ఆది నుంచి అన్నీ హంసపాదులతోనే నడుస్తోంది. తాజాగా తెలంగాణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ గడువు ముగిసింది. ఆఖరి క్షణాల్లో కూడా ఆదరాబాదరాగా తమ ఓటు ఉందో లేదో చూసుకోవడం 'సర్'కి అవసరమైన పత్రాలు చూసే పనిలో ఓటర్లంతా అప్రమత్తం కావడం విశేషం. అయినా తెలంగాణలో కోటి 31 లక్షల వయోజనుల ఓటు హక్కు అనిశ్చితిలోకి నెట్టబడిందన్న ఆరోపణలు నడుస్తున్నాయి. చాలా రాష్ట్రాలతో పోల్చి చూస్తే 'అనామలీస్' లెక్కల జాబితాలో దాదాపు 73 లక్షల ఓట్లు ఉండి ఉంటాయన్న అంచనా. వీరిలో చనిపోయినవారి ఓట్లు తొలగింపు, రెండేసి చోట్ల ఒకే వ్యక్తికి ఓటుహక్కు లభించగా వాటిలో ఒక దానిని తొలగించే విషయంలో బిఎల్ఓల యంత్రాంగం చేసిన ప్రయత్నాలు సానుకూల పడకపోవడంతో అన్నీ పెండింగ్‌లో ఉండిపోయాయి. తెలంగాణలో మొత్తం 3.38 లక్షల పైచిలుకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తే వాటిలో చాలా ఫారాలు డిజిటలైజేషన్‌కు చేరలేదు. వివిధ రాజకీయ పార్టీలు తమ యంత్రాంగాన్ని సిద్ధం చేసినా ఓటర్ల జాబితాలో తొలగింపులు సమంజసంగా ఉన్నాయా? లేదో ప్రక్రియలో ముందడుగు వేయలేకపోయారు. ఈ రాష్ట్రంలో మొత్తం ఓటర్లలో వివరాల సరిపోల్చుకోలేని పరిస్థితులలో కొన్ని పోతే రేపు ఎన్నికల సమయంలో 'పోలింగ్ బూత్' వరకు ఎంత మంది వస్తారు? ఎందరు సెలెక్టిక్ ఓటర్లుంటారు. ఏ పార్టీని ఎన్నుకోవాలని ఆకాంక్షిస్తారో ఇవన్నీ లెక్కలేసుకుంటే అన్నిటి కన్నా ప్రధాన రాజకీయ పార్టీలకే సమస్యలు మెడకు చుట్టుకుంటాయి. ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించగానే ఓటు హక్కు పునరుద్ధరణ, పునర్విచారణలో వాటిలో కొన్ని తిరిగి జాబితాలో సర్దుబాటవుతాయి. తమ వివరాలతో మరోసారి ఎన్నికల కమిషన్ ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ అధికారిని కలిస్తేనే ఓటు హక్కు నిలిచే అవకాశం ఉంది. ఈ విషయంలో ఎంత మంది శ్రద్ధ వహిస్తారో ఎవరికీ అర్థంకాదు. ముసాయిదా జాబితా ప్రకటనలోగానే ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేసుకునే ప్రక్రియలో అధికార పార్టీ ముందుంది. ఎన్నికలవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగించడం మంచిదే కానీ అనాలోచితంగా పెట్టిన షరతులు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తడమే ఆక్షేపణీయం. ఉనికి దొరకని ఓటర్ల పేరుతో దొంగ ఓటర్ల జమానాకు అవకాశమివ్వకుండా వాళ్ల పేర్లు తొలగించడం ఎంత ముఖ్యమో నిజమైన ఓటు హక్కును కాపాడడమూ అంతే ముఖ్యం. ఓటర్ల జాబితాలో లోపాలను గుర్తించడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమే కానీ ప్రతి తొలగింపును రాజకీయ ఆరోపణలకు ఆస్కారంగా తీసుకోవడం పార్టీలకు అంత మంచిది కాదు. కానీ 'సర్' ప్రకియ మొదలైనప్పట్నించి అన్ని రాష్ట్రాల్లోనూ ఈ ప్రక్రియపై అనుమాన బీజాలు మొలకెత్తాయి. అందుకే 'సర్' ప్రక్రియ అసాంతం తప్పులతడకగా భావించే ఆస్కారం కలిగింది. దానికితోడు కారణాలేమైనా భారీ ఎత్తున తొలగింపుల సంఖ్య ఉండడంతో రాజకీయ పార్టీల్లో అలజడి రేగింది. జంటనగరాల్లో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ఇప్పటిదాకా 56.3శాతంమాత్రమే ఉంది. దాంతో విద్యావంతులకు చెందిన ఎన్నో ఓట్లు తొలగించబడినట్లుగా నిర్ధారణ జరగడంతో ఎక్కడో ఏదో తేడా ఉన్నట్లు గోచరిస్తోంది. ఇలాంటి సమస్యలు పరిష్కరించి అందరికీ ఓటు హక్కు కల్పించాలి. ఓటు హక్కు లేదని బాధపడే వారుండకూడదు. అనే లక్ష్యంతో ముందుకు నడిచేటప్పుడు కొన్ని సాధక బాధకాలుంటాయి. తెలంగాణకు సంబంధించి హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వలస జనాభా ఎక్కువ. సమస్యకు మూలం ప్రధానంగా 2002 నాటి ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకోవడమే కాగా 'సర్' ఉద్దేశం. నిజమైన ఓటర్లను తొలగించడం కాదు. జాబితాను ప్రక్షాళించడమేనని ఒకటికి పదిసార్లు విన్నవించుకున్నా జాబితా ప్రక్షాళన మరింత సంక్లిష్టం అయిపోతోందనే సంశయానికి దగ్గరలో వరకు తీసుకెళ్లింది. తాజా విషయాల్లోకెళ్తే, హైదరాబాద్‌లో 45 శాతం మాత్రమే మ్యాపింగ్ జరిగింది. ఈ కారణాల రీత్యా హైదరాబాద్‌లో ఓటరు జాబితాలో సవరణలు ఎంత గ్యాప్ ఉందో తెలుసుకోవచ్చు. డ్రాఫ్ట్‌జాబితా తర్వాత ప్రభుత్వం మరిన్నిజాగ్రత్తలు తీసుకోవాలి. ఆధార్, ఫోన్ నంబరు ద్వారా కూడా ఓటర్ల ధ్రువీకరణ విధానాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియలో మరిన్ని సహకార కేంద్రాల ఏర్పాటు కూడా అవసరం. మూడో దశలో 16 రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'సర్' ప్రక్రియ కొనసాగుతోంది. ఇంతకు పూర్వమే జరిగిన రెండో దశ 10 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో 5.72 కోట్ల పేర్లు జాబితా నుంచి తొలగించారు. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 2.05 కోట్ల ఆంధ్రప్రదేశ్‌లో మూడో దశలో 44.89లక్షలు ఐదారు కోట్ల ఓట్లు తొలగింపు ప్రధానంగా జరిగింది. వీటికి లెక్కాపత్రాలుండవని చెప్పలేం కానీ ఎవరికి కొత్తగా ఓటుహక్కు కల్పించబడిందో ఎవరికి ఆ హక్కు తొలగించబడిందో తెలియని గందరగోళ పరిస్థితిఏర్పడింది. ఈరాష్ట్రంలో దాదాపు 44.89 లక్షలమేరకు ఉంది. ఇకపై క్లెయిమ్‌లు, అభ్యంతరాల ప్రక్రియ ఉంది.పౌరుని ప్రజాస్వామ్య హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగింపునకు గురవరాదు. తెలంగాణలో ఓటర్ల వద్ద నుంచి సేకరించిన 78.26శాతం ఎన్యూమరేషన్ ఫారాల సమీక్ష, ఇంకా వారి నుండి సేకరించలేకపోయిన 22 శాతం ఫారాలను కూడా విస్తృత తనిఖీ, సేకరణ సమీక్షల ప్రాతిపదికన వారి హక్కులు తేల్చగలిగితేనే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం గండం గడిచి మెట్లెక్కుతుంది. దాదాపు ఐదో వంతు ఓటర్ల పేర్లు తుది జాబితా నుంచి తొలగించే ప్రమాదం నుంచి కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనరే.

మిమ్మల్ని ప్రతిదానికీ పొగిడేవాడు మీకో రహస్య శత్రువని గమనించాలి.



అరిస్టాటిల్

వినపడనివారు కాదు, మంచి మాట వినిపించుకోనివారు నిజమైన బధిరులు.



డబ్ల్యు.ఎమర్సన్

# కొత్త ఒడంబడికలతో మరిన్ని సంఘర్షణలు!

**ప్రస్తుత కాలంలో ఒడంబడికలు కుదరట మనేది మేలు చేకూరుస్తుందని ఏ దేశమూ నమ్మే పరిస్థితిలో లేదు!కాలమే ఈ ఒడంబడికల కాలం ఇంకా చెల్లుబాటు అవుతుందా అన్న సందేహాన్ని తీర్చగలదు. కృత్రిమ మేథ తెర మీదికి వచ్చిన నేపథ్యంలో సాంప్రదాయ రీతుల్లో యుద్ధాలను కొనసాగించే స్థితి కనుమరగవుతున్నది. ప్రస్తుతం వున్న సంఘర్షణల్లోంచి ఇలాంటి రక్షణపరమైన ఒడంబడికలు మరిన్ని పుట్టుకొని వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు! ఇజ్రాయిల్ అమెరికా, మొదట్లో గోటితో పోతుందనుకున్న సమస్య గొడ్డలిదాకా రావటం అందర్నీ ఆశ్చర్యపరుస్తునే వుంది! అయితే సాంకేతికంగా వృద్ధి పొందుతూ ఎ.ఐ ని అనుకూలంగా ఉపయోగించు కొనేందుకు సిద్ధపడుతున్న దేశాలు ఎలాంటి విపరీత పరిణామాలకు దారితీసే విధంగా ప్రవర్తిస్తాయో వేచి చూడాల్సిందే!**



రావులపాటి సీతారాంరావు

వెస్ట్ ఆసియా దేశాలు పాకిస్థాన్లో మక్కాలో చేసుకున్న ఒడంబడిక ఒక విధంగా అమెరికా ఇజ్రాయిల్ దేశాలకు అనుకూలంగా ఇరాన్ యుద్ధ నైపుణ్యాన్ని నియంత్రించటానికి అమెరికా పన్నిన ఎత్తుగడా అని అంతర్జాతీయ విశ్లేషకులు సందేహిస్తున్నారు! ఒక్క పాకిస్థాన్ దేశానికే అణ్వాయుధాలు వున్నాయి! వెస్ట్ ఆసియాలోని సౌత్ అరేబియా, టర్కీ దేశాలలో అమెరికా యుద్ధ స్థావరాలను ఎన్నో సంవత్సరాల క్రింద ఏర్పరుచుకొని ప్రపంచదేశాల నాయకత్వాన్ని పదిలంగా ఉంచుకోటానికి నాటో సియస్ సంస్థలను స్థాపించి సోవియట్ రష్యా, చైనాలను అదుపులో ఉంచేందుకు వేసిన ప్రణాళికలో భాగమని అందరికీతెలుసు! అప్పట్లో అలీన విధానాన్ని రూపొందించి ఇండియా ముస్లిం దేశాలతో మరికొన్ని దేశాలకు నాయకత్వం వహించి తటస్థంగా వుండటం ఎంత మంచిదో తర్వాత కాలాల వారికి తెలిసింది! యు.యన్.ఓ ఈ రాజకీయ సమీకరణకు కాస్తఊతం ఇచ్చినట్లయితే యు.యన్.ఓ స్థాపనకు ఒక అర్థమూ ప్రయోజనమూ సమకూరేది! దురదృష్టవశాత్తు అది జరగక పోవటం వల్ల ప్రపంచ దేశాల మధ్య వచ్చే గొడవలకు ఎంపైర్ లేకుండా పోయినట్లయింది! యు.యన్. ఓ ఎంపైరింగ్‌జాబ్ వదిలేసి 'సైలెంట్ స్పెక్టేటర్'గా మారింది! అందువల్లే ఏ అంతర్జాతీయ సమస్య అయినా, సంఘర్షణలు ఐనా పరిష్కారం లేకుండా ఏళ్ల తరబడి ఇబ్బందులను కలిగిస్తూనే ఉన్నాయి! ఆగస్టు 7న జరిగిన ఈ మక్కా ఒడంబడిక, ఒక విధంగా ఇరాన్‌ను నిలువరించే శక్తియుక్తులు క్రమేపీ కరిగిపోవటంతో, యు.యస్.ఏ ఈ కొత్త ప్రణాళికకు తెరదీసిందా అన్న అనుమానం సామాన్యులకు గూడా కలుగుతున్నది! ఈ మూడు దేశాలు 'జాయింట్ సెక్యూరిటీ' పేరుతో చేసుకున్న ఈ అగ్రిమెంట్ ఈ మూడు దేశాలలోని ఏ ఒక్క దేశంపై మరో దేశం దాడిచేయ ప్రయత్నించినా మిగతా రెండు దేశాలు తమ దేశాల మీద దాడిగానే భావించి సమిష్టి రక్షణలో భాగంగా దాడిచేసిన దేశం కానీ దేశాలను కాని, నిలవరించి, దాడులను త్రిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపేందుకే ఈ 'ఒడంబడిక' పనికి వస్తుంది! నాటో అంతరించిన నేపథ్యంలో ఈ సమిష్టి రక్షణ ఒడంబడికలు ఎంతవరకు ఉపయోగపడ్తాయో అప్పుడే చెప్పటం కష్టం కానీ అణ్వాయుధాలతో డ్రోన్‌లతో నవ్యతతో కూడుకున్న సాంకేతిక పరిజ్ఞానంతో అన్నిటినీ మించి ప్రస్తుతం వరంగా వెలిసిన 'కృత్రిమ మేధ' (ఎ.ఐ) ఆయుధంతో, ఇలాంటి రక్షణ ఒడంబడికలు నామమాత్రంగానే మిగులుతాయేమో! పాకిస్థాన్ ఇండియాతో వున్న పరిస్థితులను ఎదుర్కోటానికి, పి.ఒ.కే (పాకిస్థాన్ ఆక్యుపైడ్ కాశ్మీర్)ను నియంత్రించటానికి, బెలూచిస్థాన్ రెబెలియన్ తట్టుకోలేక ఈ ఒడంబడికకు సిద్ధపడిందా అన్న అనుమానం కూడా యుద్ధ నిపుణులకు కలుగుతున్నది! నిన్న మొన్నటిదాకా, అమెరికా సందిట చేరి, ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య మధ్యవర్తిత్వం నెరిపిన పాకిస్థాన్, అమెరికా, ఇరాన్‌ను పూర్తిస్థాయిలో ఎదుర్కోలేని దశలో, ఈ కొత్త పాచికకు తెరతీసినట్లుంది! హార్ముజ్ జలసంధి ద్వారా తమకు సంబంధించిన చమురు నౌకలను క్షేమంగా తమ తీరాలకు చేరాలనుకున్న పాకిస్థాన్‌కు ఇరాన్ స్పష్టంగా పాక్ నౌకలను అనుమతించమని తేల్చి చెప్పటంతో విధిలేని పరిస్థితులలో ఈనిర్ణయం తీసుకోవల్సి వచ్చినట్లుంది! ఇరాన్, పాక్ దేశాల మధ్య షియా, సున్నీ



మతపరమైన గొడవలు అనాది నుంచీ వున్నాయి! పైపైన కనపర్చిన స్నేహ సంబంధాలు ఈమధ్య కాలంలో ఏర్పడిన మార్పుల వల్ల బహిరంగంగా వదులుకోక తప్పటం లేదు! ఇండియా, చైనా దేశాలకు ఇరాన్ ఆయిల్ షిప్పు అనుమతిస్తున్నట్లు ప్రకటించటంతో ఇరాన్‌తో వున్న సంబంధం పూర్తిగా తెగినట్లయింది! అమెరికా వెస్ట్ ఏషియా ఇజ్రాయిల్‌దేశాల సమిష్టి బలాలకు ధీటుగా ఇండియా, రష్యా చైనా తమ స్నేహ సంబంధాలను మరింతగా మెరుగుపర్చుకున్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. బహుశా రానున్న కాలంలో అదే జరగొచ్చు! మాటిమాటికి ట్రంప్ ఉపయోగిస్తున్న 'శాంక్షన్స్' ఆయుధం వాడితగ్గిపోయింది! ఈమూడు దేశాలు అమెరికా డాలర్ విలువను తగ్గించటానికి తమ కరెన్సీ తమ తమ దేశాలలో చెల్లేట్లు చేసుకొని డాలర్‌ను బలహీనపర్చేందుకు చేసిన ఆలోచన ఇతర దేశాలు ముఖ్యంగా యూరోపియన్ స్కాండినేవియన్ దేశాలను కూడా కలవరపరుస్తున్నది! ఫ్రాన్స్,అమెరికా దేశాలు దూరమవుతున్న సంకేతాలు ఈ మధ్య ఇరు దేశాల నేతల మధ్య జరిగిన గొడవ స్పష్టపరుస్తున్నది! ఇదివరకు జరిగిన అంతర్జాతీయ ఒడంబడికలు రెండు బలమైన దేశాలు అమెరికా, రష్యాల నాయకత్వాన్ని ప్రోత్సహించేం దుకు, బలపర్చేందుకు ఏర్పడినవే! ఇప్పుడు కాలం మారింది! ప్రాంతీయంగా బలంగా వున్న దేశాలు, తమ తమ బలాలను పెద్ద దేశాలకు ధీటుగా తమ స్వీయ రక్షణకు ఏర్పరుచుకొనేందుకు సిద్ధంగా వున్నట్లు ఈ 'మక్కా ఒడంబడిక' బహిర్గత పరుస్తున్న మాట నిజం! అమెరికా దేశంలో అన్ని రకాల ఆయుధాలు ఈ మధ్య ఇరాన్‌తో జరిగిన యుద్ధంలో ఉపయోగించటం వల్ల వాటి నిలవల సంఖ్య బాగా తగ్గిపోయి ఆయుధాలు ఉత్పత్తి చేసే కార్మాగారాలు, కొత్త సామాగ్రిని అందుబాటులో ఉంచితేనే ఇజ్రాయిల్‌కు మరింత వత్తాసు పలికే అవకాశం ఉంది. అందుకే ప్రెసిడెంట్ ట్రంప్ రోజుకోమాట చెప్తూ చర్చలు సాగుతున్నాయనే అభిప్రాయం కలగచేసే పనిలో ఉన్నారు. అది ఒక విధంగా అమెరికా బలహీనతను ప్రతిబింబిస్తున్నది. నిజానికి ఈ డిఫెన్స్ డీల్ దాదాపు నెల క్రితమే డీల్ మీద సంతకం చేసిన దేశాలు భయంతో ఉండటంతో హడావిడిగా ఈ డీల్ కుదుర్చుకున్నారు. ఇరాన్ మీద దాడి ఇంకా ఒక పరిష్కారానికి రాకపోవటం వెస్ట్ ఏషియా దేశాలకు పెద్ద దెబ్బే! అన్ని అరబ్ గల్ఫ్ దేశాలు ఇరాన్ దాడుల వల్ల ఒత్తిడిని ఎదుర్కోలేని స్థితిలో ఉన్నాయి. ఇరాన్‌తో సంబంధం ఉన్న హౌతీస్ (అన్సరన అల్లా) గత నెలలో సౌదీ ఆయిల్ వనరుల మీద దాడి చేసి రెడ్ సీపోర్టుల మీద బ్లాకేడ్ విధించటం వల్ల కోలుకోలేని దెబ్బకు ఈ దేశాలు గురి అయ్యాయి. ఆయిల్ సరఫరా ఆగిపోయే స్థితి వచ్చింది. ఈ డీల్ వల్ల సౌదీ అరేబియాకు రక్షణ కలిగే అవకాశం లేదని ఇరాన్ అధికార ప్రతినిధి బాహాటంగా చెప్పటం ప్రస్తుతం అమెరికా వత్తాసు పలుకుతున్న వెస్ట్ ఏషియా దేశాలు ఎంతటి క్లిష్టస్థితిలో ఉన్నాయో చెప్పకనే చెప్పినట్లయింది. పాకిస్థాన్ ఈ డీల్‌లో ఉండటం వల్ల ఒడంబడిక నమ్మశక్యంగా కనపడటం లేదు. ఎందుకంటే సెక్యూరిటీ పార్టనర్‌గా మక్కా డీల్‌లో సంతకం చేసి మీడియేటర్‌గా ఇరాన్ యుద్ధంలో ఉండటం వల్ల ఈ ఒడంబడిక ఒక కొలిక్కి వచ్చేట్లు లేదని విదేశాంగ విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఏ ఒడంబడిక అయినా సంఘర్షణలు ప్రారంభమయితే ఆపలేదన్నది చరిత్ర చెప్పకనే చెబుతున్నది. కేవలం ఇలాంటి ఒడంబడికలు మేమూ యుద్ధానికి 'సై' అంటున్నాం అని గంభీరంగా సంకేతాలు ఇవ్వటానికే పనికివస్తాయి! ప్రస్తుత కాలంలో ఒడంబడికలు కుదరట మనేది మేలు చేకూరుస్తుందని ఏ దేశమూ నమ్మే పరిస్థితిలో లేదు!కాలమే ఈ ఒడంబడికల కాలం ఇంకా చెల్లుబాటు అవుతుందా అన్న సందేహాన్ని తీర్చగలదు. కృత్రిమ మేథ తెర మీదికి వచ్చిన నేపథ్యంలో సాంప్రదాయ రీతుల్లో యుద్ధాలను కొనసాగించే స్థితి కనుమరగవుతున్నది.ప్రస్తుతం వున్న సంఘర్షణల్లోంచి ఇలాంటి రక్షణపరమైన ఒడంబడికలు మరిన్ని పుట్టుకొని వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు! ఇజ్రాయిల్ అమెరికా, మొదట్లో గోటితో పోతుందనుకున్న సమస్య గొడ్డలిదాకా రావటం అందర్నీ ఆశ్చర్యపరుస్తునే వుంది! అయితే సాంకేతికంగా వృద్ధి పొందుతూ ఎ.ఐ ని అనుకూలంగా ఉపయోగించు కొనేందుకు సిద్ధపడుతున్న దేశాలు ఎలాంటి విపరీత పరిణామాలకు దారితీసే విధంగా ప్రవర్తిస్తాయో వేచి చూడాల్సిందే! ●

# మత్స్యకారుల భద్రతకు ఏదీ భరోసా?

కామిడి సతీష్ రెడ్డి

కొందరు మత్స్యకారులు లైసెన్స్, రిజిస్ట్రేషన్లు వంటివి సరిగా లేకుండానే చేపల వేటకు వెళుతూఉన్నారు. బైక్, కారు, లారీ ఇలా వాహనం ఏదైనా నడపాలంటే లైసెన్స్ ఉండాలి. టూ వీలర్ అయితే హెల్మెట్ ధరించాలి. కారు నడిపితే సీటు బెల్ట్ పెట్టుకోవాలి. ప్రమాదం జరిగితే ఆర్థికంగా నష్టపోకుండా తప్పనిసరిగా బీమా తీసుకోవాలి. వీటిలో ఏది లేకపోయినా అధికారులు జరిమానా వేస్తారు. ఇందుకోసం రహదారులపై ఎక్కడికక్కడ పోలీసులు కాపు కాసి తనిఖీలు చేస్తుంటారు. మరి సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలో బోటు యజమానులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?,వాటిని పాటిస్తున్నారా?, లేదా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.విశాఖ జిల్లా గంగవరం పోర్టు సమీపాన ఈ నెల మొదటి వారంలో బోటు మునిగిపోయి ఆరుగురు మత్స్యకారులు మరణించారు. బోటు యజమాని ఒక్కడే బతికి బయటపడ్డాడు. ప్రభుత్వం తనకు ఏమీ సాయం చేయలేదని, చనిపోయిన కుటుంబాలకే రూ.10 లక్షల నష్టపరిహారం ఇచ్చిందని వాపోతున్నారు. నిన్నటికి నిన్న ఓ బోటు బ్రేక్ వాటర్స్ సమీపాన బోల్తాపడింది. ఇద్దరు గాయపడ్డారు. తమకు బోటుకు రూ.2 లక్షలు, వలకు రూ.2.5 లక్షల నష్టం జరిగిందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ (ఏపీఎంఎఫ్ఆర్) చట్టం ప్రకారం సముద్రంలో చేపల వేటకు వెళ్లే ప్రతి బోటు తప్పనిసరిగా మత్స్య శాఖ అధికారుల వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. లైసెన్స్ తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.25 మాత్రమే. లైసెన్స్ ఫీజు రూ. 50. నిబంధనల ప్రకారం రెన్యువల్ చేయించుకోవాలి. వేటకు వెళ్లే ప్రతిసారి ముందుగా సమీపంలోని సాగర మిత్రకు సమాచారం ఇవ్వాలి. ఏ బోటు వేటకు వెళుతుంది?,ఎంతమంది (పేర్లతో సహా) వెళుతున్నారు?, ఏ దిక్కున వెళుతున్నారు?, ఎంత ఆయిల్ పోయించుకొని వెళుతున్నారు? అనే వివరాలు అందించాలి.వేటకు వెళ్లే బోటు ఫిట్‌గా ఉందని సర్టిఫై చేయించుకోవాలి. ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్, సర్వేయర్ సంయుక్తంగా బోటునుతనిఖీ చేసి, బాగుందని, వేటకు అనువైనదని, అందులో అన్నీ ఉన్నాయని సర్టిఫై చేస్తేనే రెన్యువల్ చేస్తారు. అప్పుడే అది వేటకు వెళ్లాలి. ప్రతి బోటులో ఎంత మంది ఉంటే అంత మందికి ప్రమాదంలో ఉపకరించే లైఫ్‌జాకెట్లు, అగ్నిప్రమాదం సంభవిస్తే నివారించడానికి ఫైర్‌ఫైటింగ్ ఎక్విప్‌మెంట్, బీమా పత్రాలు ఉండాలి. విశాఖపట్నంలో లక్ష రూపాయల నుంచి రూ.50 లక్షల వరకు ఖరీదు చేసే బోట్లు చేపల వేటకు వెళుతున్నాయి. చాలామంది పాత బోట్లను కేరళ, తమిళనాడు ప్రాంతాల నుంచి తీసుకువచ్చి ఇక్కడ వేటకు ఉపయోగిస్తున్నారు. ఇక్కడ రిజిస్ట్రేషన్ చేయించడం లేదు. రోడ్లపై వాహనాలను తనిఖీ చేసినట్టు హార్బర్‌లో బోట్లను ఎవరూ తనిఖీ చేయడం లేదు.అక్కడ కూడా రాజకీయాలు నడుస్తున్నాయి. సంఘాల నాయకులు తనిఖీలుజరగకుండా అడ్డుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తోటి మత్స్యకారులకు ప్రాణాపాయం అని తెలిసినా అధికారులకు సహకరించడం లేదని ఈత వచ్చునని, గంగమ్మ ఒడిలో పెరిగామని, ఏ నష్టం జరగదని సమర్థించుకుంటున్నారు. బీమా చేయించుకున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే కంపెనీయే నష్టపరిహారం ఇస్తుంది. ఆ దిశగా కూడా వారికి హితబోధ చేయడం లేదు. ఇకనైనా బోటుయజమానులు నిబంధనలు పాటించేలా చూడాలి. మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు లేకుండా, బీమా చేయ కుండా సముద్రంలోకి పంపించే బోట్ల యజమానులపై క్రిమినల్ కేసులు పెడితే ప్రమాదాలూ తగ్గుముఖం పడతాయి. ప్రాణనష్టం తగ్గుతుంది.బోటు ఖరీదు రూ.లక్ష అయినా రూ.1.2 లక్ష సాయం మత్స్యకారులపట్ల కూటమి ప్రభుత్వం చాలా ఉదారంగా వ్యవహరిస్తోంది. లక్ష రూపాయల ఖరీదు చేసే బోటు అయినా సరే చేపల వేట నిషేధ సమయంలో బోటుకు ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున రూ.1.2లక్షల ఆర్థికసాయం చేస్తోంది. చేపల వేటకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులు ప్రతి బోటును తనికీ చేయాలి. బోట్ డ్రైవర్స్ మద్యం సేవించి బోట్స్ నడపకుండా తగిన చర్యలు తీసుకోవాలి. కాలం చెల్లిన బోట్లను సముద్రంలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ●

## ప్రజావాక్కు



### కల్తీ నూనెలతో కేన్సర్

మననగరాలు,పట్టణాలలో హోటళ్ళుఅనేకంగా ఉన్నాయి. ఈ హోటళ్ళలో వంటలకు, మిఠాయిలకు, తినుబండారా తయారీకివాడే వంటనూనెలను ఒకసారికంటే ఎక్కువ సార్లు వాడటంతో ప్రజలు క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు గురిఅవుతున్నారు. వాడిన వంటనూనెను పదే పదే వాడటం నిషేధంఅయినా అనేక హోటళ్ళ యజమానులు పట్టించుకోవటం లేదు. అయితే దీనికో పరిష్కారం ఉంది. వాడేసిన వంటనూనెలను ప్రాసెస్ చేసి బయోడీజిల్ తయారీకి ఉపయోగించుకోవచ్చు. ఇప్పుడు మన దేశంలో అనేకపట్టణాలు,నగరాలలో హోటళ్ళవారి నుంచి వాడేసిన వంట నూనెలను సేకరిస్తున్నారు. దీనివల్ల హోటళ్ళ వారికి రాబడేకాకప్రజల ఆరోగ్యాలు కాపాడబడతాయి.శిలాజ ఇంధనాల కంటే బయోడీజిల్ ఉత్తమం. ఆహార భద్రతాధికారులు ఈ విషయమై లోతుగా ఆలోచించి ఒక ప్రణాళిక రూపొందించాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### శిక్షణా సదుపాయాలు కల్పించాలి

గ్లాస్గోలో జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్ 13 స్వర్ణాలతో సహా మొత్తం 39 పతకాలు సాధించి నాలుగో స్థానంలో నిలవడందేశ క్రీడారంగానికి ప్రోత్సాహకరమైన పరిణామం.ఈవిజయం యాదృచ్ఛికంగా రాలేదు. సరైన ప్రణాళిక,మెరుగైన కోచింగ్, ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యం, ఆధునిక శిక్షణా కేంద్రాలు, క్రీడాకారుల నిరంతర శ్రమకలిసి ఈ ఫలితాన్ని అందించాయి. ఇది భారత క్రీడా విధానానికి కొత్తదిశనుసూచిస్తోంది.భారత్ ఇంకా ప్రపంచ క్రీడా శక్తిగా ఎదగాలంటే భారీ క్రీడా ఈవెంట్ల నిర్వహణ కంటే క్రీడాకారుల అభివృద్ధికే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచస్థాయి స్టేడియాలు నిర్మించడం అవసరమే అయినప్పటికీ, వాటిని వినియోగించే ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దడం మరింత ముఖ్యమైనది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జీవితం శాశ్వతం కాదు

ఈ బాహ్య ప్రపంచంలో సాధారణ మానవుని జీవితం ఎప్పుడూ ఎలా నిర్జీవంగా మారుతుందో అంచనా వేయలేం. అందుకే ప్రతిక్షణం కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతూ జీవన విధానాన్ని ముందుకు సాగించాలి. ఆరోగ్యానికి ఎక్కువ సమయం కేటాయించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### వాన నీటిని ఒడిసి పడదాం

ప్రకృతి మనకు అందించే అమూల్యమైన వరం వాన నీరు. ఇంటి పరిసరాల్లో చిన్న ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వాన నీటిని నిల్వ చెయ్యాలి. ఇలా చేయడం వల్లవర్షపు నీరు వృథాగా ప్రవహించకుండా భూమిలోకి ఇంకి భూగర్భ జలాల పెరుగుదలకు తోడ్పడుతుంది. ప్రతి ఇంట్లోనూ సాధ్యమైనంత మేరకు వాననీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. నీటి కొరతను ఎదుర్కోవాలంటే ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలి. నీరు లేకుండా జీవనం సాధ్యం కాదు కాబట్టి, వాన నీటిలో ప్రతి చుక్కను విలువైనదిగా భావించి సంరక్షించాలి.నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం కూడా ప్రతిపౌరుడి బాధ్యత. మనం కాపాడే ప్రతినీటిచుక్క భవిష్యత్తు తరాలకు ఎంతోవిలువైన సంపదగా మారుతుంది. వాననీటిని ఒడిసి పట్టి, భరోసా కల్పిద్దాం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### విశ్వాస ఘాతుకులదే రాజ్యం

వీరిని నేనెందుకు పోషించాలి, వీరిభారం నేనెందుకు మోయాలి, వీరి కోసం నా డబ్బు ఎందుకు ఖర్చు చేయాలి అనుకునే పుత్రరత్నాలు తల్లిదండ్రులనువృద్ధాశ్రమాలకు తరలిస్తున్నారు. అది కూడా దండగ అనుకునే ప్రబుద్ధులు నడిరోడ్డుమీద వదిలిపెట్టిపోతున్నారు. కొందరు మంచి వాళ్లు తల్లిదండ్రులపై ప్రేమగౌరవం ఉన్నవారుకూడా పెళ్లికాగానే మారిపోతున్నారు. భార్య చెప్పే మాటలు విని తల్లిదండ్రులను చూడ్డం మానేస్తున్నారు. వారిలానే ఈ మధ్య కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థబుద్ధిని చూపుతున్నారు. అధికారం ఉన్నన్ని రోజులు ఒకపార్టీలో ఉండి పదవులు అనుభవించి ఆ పార్టీ అధికారం కోల్పోగానే పార్టీకి ద్రోహం చేస్తున్నారు.

- రాశి, హైదరాబాద్

### ఉపాధి హామీలో ప్రత్యామ్నయ పంటలు

పంటల వైవిద్యం గురించి ఇప్పటి ఎల్‌నీనో ప్రభావం గురించి రాష్ట్రాలు మాట్లాడుతూనే ఉన్నాయి. అయితే క్షేత్ర స్థాయిలో తిరిగినప్పుడు పంటల వైవిధ్యానికి రైతులు కొన్ని ప్రయత్నాల ద్వారా ముందుకు వస్తున్నా ప్రభుత్వ సబ్సిడీల గురించి వారు అడుగుతున్నారు. మాఖన అని బీహార్ హర్యానలో పండే పంట ఈ పంట పండించడానికి అణువైన పరిస్థితులు తెలంగాణలో కూడాఉంది. తెలంగాణ ఫారం పౌండ్స్ కుంటలు చెరువులు ఆ మాఖానా సాగుకు అనువుగా ఉన్న పరిస్థితులు. కావున ఒక పంటకు ఉపాధి హామీలో కొంత మెయింటనెయన్స్ ఇస్తే రైతులు ముందుకు వస్తారు.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తలసరి ఆదాయంలో ముందుకు, పెట్టుబడుల్లో వెనుకకు



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన ఈ 12 వసంతాల తన ప్రయాణంలో అనేక మైలురాళ్లను చేరుకుంటూ దేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోటీపడుతూ అనేక ఆర్థికాభివృద్ధి సూచికలలో తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఫ్రంట్ రన్నర్ స్టేట్‌గా తెలంగాణ దేశంలో 11వ స్థానంలో పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల జాబితాలో 13వ స్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్, అలాగే తలసరి జీఎస్‌ఐలో మూడవ స్థానం దక్కించుకుందని ప్రపంచ బ్యాంక్ తన నివేదికలలో వెల్లడి చేసింది. ఒక అస్పిరేషనల్ స్టేట్‌గా తెలంగాణ 2014 నుండి జి.ఎస్.డి.పిలోనూ తలసరి ఆదాయంలోనూ గణనీయమైన ప్రగతిని సాధించింది.5407 డాలర్ల తలసరి జీఎన్‌ఐతో తెలంగాణ రాష్ట్రం ఎగువ మధ్య స్థాయి ఆదాయ రాష్ట్రంగా (యుఎంఐఎస్) ఢిల్లీ కర్ణాటకల తర్వాత దేశంలోమూడవ స్థానాన్ని దక్కించుకుందని ఇటీవల ప్రపంచ బ్యాంక్ తన కంట్రీ ఇన్కమ్ క్లాసిఫికేషన్ 2026 నివేదికలో వెల్లడి చేసింది.6217 డాలర్ల తలసరి జీఎన్‌ఐతో ఢిల్లీ, 5579 డాలర్ల తలసరి జీఎన్‌ఐతో కర్ణాటక రాష్ట్రాలు దేశంలో తెలంగాణ కంటే ముందు వరుసలో నిలబడినాయి. తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు దక్షిణాది నుండి తలసరి జీఎన్‌ఐలో మొదటి ఐదు స్థానాల లో స్థానం దక్కించుకున్నాయి. ఆర్‌బిఐ నివేదిక ప్రకారంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను4,18,931 రూపా యల తలసరి ఆదాయంతో కర్ణాటక(4,33,326)తరువాత తెలంగాణ దేశంలో రెండవ స్థానంలో నిలిచింది. ఆర్‌బిఐ, నీతి ఆయోగ్‌ల నివేదికల ప్రకారంగా తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో దేశంలో రెండు మూడు స్థానాలలో నిలవటం రాష్ట్రఆర్థిక సామర్థ్యాన్ని తెలియజేస్తుంది.తెలంగాణ రాష్ట్రానికె చెందిన రంగారెడ్డి జిల్లా 11.46 లక్షలరూపాయల తలసరి జీఎన్‌ఐతో దేశంలోనే మొదటి స్థానాన్ని దక్కించు కుంది. దేశంలోని ప్రఖ్యాత సంస్థలు విడుదల చేస్తున్న నివేదికల ప్రకారంగా గడిచిన 12సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో గణనీయమైన వృద్ధిని సాధించినట్లుగా కనపడుతుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు అభివృద్ధి సాధన ప్రక్రియలో భాగంగా పెట్టుబడులకి అనువైన వాతావరణాన్ని కల్పించే చర్యలు చేపడుతున్నాయి.2014 నుండి తెలంగాణ రాష్ట్రం కూడా విదేశీ, దేశీయ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి




పెట్టుబడుల సాధన కోసం రాష్ట్రంలో అనువైన వాతావరణాన్ని కల్పించడానికి చర్యలు చేపడుతున్నా పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ రాష్ట్రం 13వ స్థానంలో నిలబడటం కొంత నిరాశపరిచిందనే చెప్పాలి. ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసిన ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్ 2026 నివేదిక ప్రకారంగా పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉన్న 28రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్రం 13వ స్థానంలో పెద్ద రాష్ట్రాల జాబితాలో 10వ స్థానం దక్కించుకుంది. రాష్ట్ర ఏర్పాటు నుండి తెలంగాణ రాష్ట్రం కూడా పెట్టుబడిదారుల పెట్టుబడులకు రక్షణ కల్పించి పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం టీఎస్ ఐపాస్,ఐటి,ఎంఎస్‌ఎం ఈ పాలసీలను రూపొందించడమే కాదు పెట్టుబడులసాధన కోసం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుని కూడా నిర్వహించింది. హైటెక్ సిటీ తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్ సిటీని (ఫ్యూచర్ సిటీ) నిర్మిస్తుంది. అదేవిధంగా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి స్వయంగా దావోస్ పెట్టుబడిల సదస్సులలో పాల్గొనటంతో పాటు అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ లాంటి దేశాలలో కూడా పర్యటించారు. హైదరాబాద్ లాంటి నగరం, పారిశ్రామిక అవసరాల కోసం 30వేల హెక్టార్ల భూమి ఉన్న ఏకైక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల జాబితాలో 13వ స్థానంలో నిలబడటం కొంత నిరాశ కలి గించే అంశమే.పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే మెకానిజం గా కాకుండా పరిశ్రమలతో కలిసి నడిచే భాగస్వామిగా ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ దృక్పథమని ప్రభుత్వం చెబుతున్నా ఆశించిన స్థాయిలో తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించలేకపోతుంది. పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడంలో గుజరాత్, మహారాష్ట్ర,తమిళనాడులు మొదటి వరుసలో నిలబడటంతో ఆ రాష్ట్రాలు ఎక్కువ మొత్తంలో పెట్టుబడులను సాధించగలుగుతున్నాయి.టీఎస్ ఐపాస్ లాంటి పారిశ్రామిక విధానం,పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నప్పటికీ ఈఅంశంలో రాష్ట్రం తన పరిస్థితిని మెరుగుపరచుకోవటానికి ప్రభుత్వ సంస్థాగత విధానాలను మరింత సరళీకరిస్తూ, మౌలిక సదుపాయాలను మరింత బలపరుస్తూ, పర్యావరణ స్థిరత్వాన్ని మెరుగుపరుస్తూ, సైబర్ ఆర్థికనేరాలను నియంత్రించటం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైనవాతావరణాన్ని కల్పిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి యువతకి ఉద్యోగ అవకాశాలను విస్తృత పరచగలుగుతాం, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచే అవకాశాలుంటాయి. రాష్ట్ర ఆదాయం,తలసరి ఆదాయం ఎంత పెరిగినా ఉపాధిరహిత వృద్ధి నిజమైన ఆర్థికాభివృద్ధిని ప్రతిబింబించదు కాబట్టి దేశంలో తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంలో రెండవ స్థానంలో, మూడో స్థానంలో నిలిచినా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలను విస్తృత

12-8Pg5fBPGOL_12-8Pg5fBPGOL.qxd 12/Aug/26 12:28 AM Page 1



# సిరియా మాజీ అధ్యక్షుడు బషేర్ అల్ అసద్‌కు మరణశిక్ష



**డమాస్కస్, ఆగస్టు 11:** సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు అక్కడి కోర్టు మంగళవారం మరణశిక్ష విధించింది. 14 ఏళ్ల అంతర్యుద్ధం సమయంలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక నేరాలకు పాల్పడినట్లు నిర్ధారించిన కోర్టు ఆయన పరోక్షంలోనే ఈ తీర్పు ఇచ్చింది. ఈ అంతర్యుద్ధంలో సుమారు 5 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అసద్ సోదరుడి కుమారుడు అతెఫ్ నజీబ్‌కు కూడా కోర్టు మరణశిక్ష విధించింది. 2011లో దక్షిణ సిరియాలోని దారా ప్రావిన్స్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను అణచివేసేందుకు చేపట్టిన చర్యలకు నజీబ్ నాయకత్వం వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్యలే అనంతరం తిరుగుబాటుకు, అంతర్యుద్ధానికి దారితీశాయి. తీర్పు వెలువడే సమయంలో నజీబ్ కోర్టులోనే ఉన్నాడు. అసద్ 2011లో దారా ప్రావిన్స్‌లోని పొలిటికల్ సెక్యూరిటీ బ్రాంచ్‌కు అధిపతిగా పనిచేసిన మాజీ సిరియా ఆర్మీ బ్రిగేడియర్ జనరల్. అనంతరం ఆయనను అరెస్టు చేసి విచారణకు హాజరుపరిచారు. 2024 డిసెంబర్‌లో తిరుగుబాటుదారులు డమాస్కస్‌ను స్వాధీనం చేసుకోవడంతో అసద్, ఆయన సోదరుడు మహెర్ రష్యాకు పారిపోయారు. దీంతో అసద్ 24 ఏళ్ల పాలనకు తెరపడింది. హయత్ తహ్రీర్ అల్‌షామ్ నేతృత్వంలోని తిరుగుబాటు దళాలు అసద్ డమాస్కస్ ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకుని, ఫెరారీ, ఆస్టన్ మార్టిన్, రోల్స్ రాయిస్, బీఎండబ్ల్యూ వంటి విలాసవంతమైన కార్లతో నిండిన భారీ గ్యారేజీని కూడా తనిఖీ చేశాయి. అసద్‌కు మరో దగ్గరి బంధువు అతీఫ్ నజీబ్‌కు కూడా మరణశిక్ష విధించారు. 2011లో దక్షిణ సిరియాలోని దారా ప్రావిన్స్‌లో రాజకీయ భద్రతా విభాగానికి ఆయన అధిపతిగా ఉన్నారు. ఆ సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను అణచివేయడంలో కీలక పాత్ర పోషించినట్లు కోర్టు పేర్కొంది. 15 ఏళ్లలోపు చిన్నారులను ఉద్దేశపూర్వకంగా హతమార్చడం, హింసకు పాల్పడి మరణాలకు కారణం కావడం వంటి నేరాలకు నజీబ్ పాల్పడ్డారని కోర్టు నిర్ధారించింది. సిరియాలో కొత్తగా ఏర్పడిన తాత్కాలిక పాలకుల హయాంలో మాజీ ప్రభుత్వ నేతలపై జరుగుతున్న విచారణల్లో ఇది కీలక పరిణామంగా నిలిచింది. గత ప్రభుత్వంలో పనిచేసిన పలువురిపై ప్రస్తుతం కేసులు నడుస్తున్నాయి. ఇస్లామిస్ట్ నేతృత్వంలోని బలగాలు డమాస్కస్ వైపు దూసుకెళ్లడంతో 2024 డిసెంబరులో అసద్ కుటుంబంతో కలిసి సిరియా నుంచి పారిపోయారు. అనంతరం మాస్కోలో ఆశ్రయం పొందారు. మరోవైపు నజీబ్‌ను అరెస్టు చేసి విచారణకు హాజరుపరిచారు. మాజీ ప్రభుత్వంలో విచారణ ఎదుర్కొంటున్న అత్యున్నత స్థాయి అధికారుల్లో ఆయన ఒకరు.

# కేన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా ప్రకటించాలి: సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశంలో క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా ప్రకటించని 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వెంటనే ఆదిశగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. క్యాన్సర్ కేసులను తప్పనిసరిగా నమోదు చేయడం ద్వారా వ్యాధిని తొలిదశలో గుర్తించడంతో పాటు బాధితులకు సరైన వైద్యం అందేలా చూడాలని స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫారసుల నేపథ్యంలో దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇప్పటికే 17 చోట్ల క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా ప్రకటించినట్లు కోర్టుకు తెలియజేశారు.

# ముందు సరిగ్గా బట్టలేసుకోండి

## ఆప్ ఎమ్మెల్యేకు ఢిల్లీ సిఎం రేఖాగుప్తా హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అండర్‌వేర్ మాత్రమే ధరించి మహిళల నుంచి వినతులు స్వీకరించిన ఆప్ ఎమ్మెల్యేపై ఢిల్లీ సిఎం రేఖాగుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్తులు సరిగ్గా వేసుకోవాలంటూ ఎమ్మెల్యేకు సూచించారు. ఢిల్లీ వాయువ్య ప్రాంతంలోని కిరారి నియోజకవర్గం నుంచా ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి అనిల్ ఝా వాట్స్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడు. అతడు తాజాగా తన ఇంటి దగ్గర బయట కుర్చీ, టేబుల్ వేసుకుని కూర్చున్నాడు. ప్రజల దగ్గర నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. కొందరు మహిళలు కూడా ఆయనకు వినతిపత్రాలు సమర్పించారు. అయితే, ఇవి స్వీకరించే సమయంలో ఆ ఎమ్మెల్యే ఒక ఫుల్ బనియన్, చిన్న నిక్కరు మాత్రమే ధరించి ఉన్నారు. అవి పూర్తిగా లోదుస్తులు. అలాంటి దుస్తులు ధరించి, ఇంటి బయట బహిరంగంగా కూర్చుని ప్రజల నుంచి వినతులు స్వీకరించడానికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక ఎమ్మెల్యే ఇలా సరిగ్గా దుస్తులు వేసుకోకుండా ఉండటంపై పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ అంశంపై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా స్పందించారు. ఎమ్మెల్యే సరిగ్గా దుస్తులు వేసుకోవాలని సూచించారు.

# నేతాజీ అస్థికల తరలింపు

## కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ,ఆగస్టు11:**స్వాతంత్ర్య సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ పార్థివ దేహాన్ని జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని ఆదే శాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటి షన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు కేంద్రం స్పం దనను కోరింది. నేతాజీ కుమార్తె అనితా బి. ఫాఫ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చీ, వి.మోహనలతో కూడిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి, విదేశాంగ మంత్రిత్వ శాఖకు, హోం మంత్రిత్వ శాఖకు నోటీసులు జారీ చేసింది. సిజెఐ కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు నేతాజీ కుమార్తె తరఫున సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ హాజరయ్యారు. ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబర్ 28కి వాయిదా వేశారు. దశాబ్దాలుగా సుభాష్ చంద్రబోస్ అస్థికలుగా భావిస్తున్న వాటిని భద్రపరిచిన జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ ఆలయం నుంచి నేతాజీ పార్థివ దేహాన్ని తిరిగి తీసుకురావాలని ఈ పిటిషన్‌లో కోరారు. నేతాజీ కుమార్తె చట్టబద్ధమైన వారసురాలు అయినందున, అనితా బోస్ ఫాఫ్‌కు ఈ విషయాన్ని సుప్రీంకోర్టులో ప్రస్తావించే హక్కు ఉందని పేర్కొంటూ, పార్థివ దేహాన్ని భారతదేశానికి తిరిగి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు.

# టిఎంసి బ్యాంక్ ఖాతాలు ఇడి జప్తు

## జోక్యానికి సుప్రీం 'న్లో', రెండు పిటిషన్లు కొట్టివేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:**మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) స్తంభింపజేసిన తృణమూల్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలపై కోల్‌కత్తా హైకోర్టు విధించిన ఆంక్షల విషయంలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. ఇడి తమ ఖాతాలను స్తంభింపజేయడాన్ని సవాలు చేస్తూ టిఎంసిదాఖలు చేసిన పిటిషన్‌పై ఎలాంటి మధ్యంతర ఉపశమనం కల్పించేందుకు కోల్‌కత్తా హైకోర్టు నిరాకరించడాన్ని సవాలు చేస్తూ మమత బెనర్జీ నేతృత్వంలోని టిఎంసి వర్గం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ పిబి వరలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. అక్రమ ఆర్థిక లావాదేవీలు,చట్టవిరుద్ధంగా డబ్బు వసూలు చేయడం, కొన్ని పార్టీ ఖాతాల ద్వారా అనుమానాస్పద నిధులను మళ్లించడం వంటి ఆరోపణలపై పశ్చిమ బెంగాల్ పోలీసులునమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా, మొత్తం రూ.440.42 కోట్ల నిల్వలు ఉన్న మూడు బ్యాంకు ఖాతాలను ఇడి స్తంభింపజేసిన విషయం తెలిసిందే.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
# ఫారం నెం. VII

(విభాగం 19(1) మరియు నియమము 25(1)మేరకు)
(భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013
(నెం: 30/2013)

RC. G2/324/2025 తేది. 10.08.2026
నెల్లూరు

## రూఢి ప్రకటన

ఈ క్రింద షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన ప్రకాశం జిల్లా, **ఉలవపాడు మండలము కరేడు** గ్రామములోవున్న భూముల విస్తీర్ణము **ఎ.189.9185సెంట్లు** భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు **ఉలవపాడు మండలము కరేడు గ్రామము** నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్ లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టరు వారు తృప్తిచెందివున్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్,మంగళగిరి వారు భూసేకరణ కు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

## డిక్లరేషన్

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం **ఎ.189.9185 సెంట్లు** గల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా **ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి** వారు ఉలవపాడు మండలము **కరేడు గ్రామము** నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వారు ప్రకటించుచున్నారు.

## షెడ్యూల్

జిల్లా: ప్రకాశం జిల్లా మండలము: ఉలవపాడు గ్రామము: కరేడు

| క్రమ సం | సర్వే నెం. | సర్వేనెం. సబ్ డివిజన్ | పూర్తి విస్తీర్ణం | భూమిరకం | సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | సంబంధిత ఆసామిపేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/అనుభావదారు | పరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు, కట్టడము లు మరియు ఇతరముల వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 376 | 376-B | 4.9800 | పట్టా | 1.1400 | దగ్గుమాటి వెంకమ్మ (వెంకటసుబ్బారెడ్డి) | 438 | 381/A | 377 | 376/A | సపోటా |
| 2 | | 376-B | | పట్టా | 0.3075 | సన్నెబోయిన చిన్న వెంకయ్య (సన్నెబోయిన) | 438 | 381/A | 377 | 376/A | |
| 3 | 377 | 377 | 4.1200 | పట్టా | 0.0300 | దగ్గుమాటి వెంకమ్మ (వెంకట సుబ్బారెడ్డి) | 438 434 | 515 | 378 | 376/A | సపోటా |
| 4 | 378 | 378-4 | 5.1200 | పట్టా | 0.1550 | పాటూరు శివశంకర్ రావు (కోటయ్య) | 379 | 376/B | 380 | 371 | సపోటా & నేరేడు |
| 5 | | 378 | | పట్టా | 0.1550 | పి. లోకేష్ నిహ్రుత్ (ఈశ్వర కుమార్) | 379 | 376/B | 380 | 371 | |
| 6 | | 378-4A | | పట్టా | 0.1550 | బడతల సుబ్రమణ్యం (వెంకట సుబ్బయ్య) | 379 | 376/B | 380 | 371 | |
| 7 | | 378-4E | | పట్టా | 0.1550 | పెరుగు హనుమంతరావు (శంకరయ్య) | 379 | 376/B | 380 | 371 | |
| 8 | 380 | 380 | 3.3500 | పట్టా | 0.4750 | పాటూరు శివశంకర్ రావు (కోటయ్య) | 371 | - | 384, 385 | 381/A, 378 | సపోటా |
| 9 | | 380 | | పట్టా | 0.4750 | పి. లోకేష్ నిహ్రుత్ (ఈశ్వర కుమార్) | 371 | - | 384, 385 | 381/A, 378 | |
| 10 | | 380 | | పట్టా | 0.4750 | బడతల సుబ్రమణ్యం (వెంకట సుబ్బయ్య) | 371 | - | 384, 385 | 381/A, 378 | |
| 11 | | 380 | | పట్టా | 0.4750 | పెరుగు హనుమంతరావు (శంకరయ్య) | 371 | - | 384, 385 | 381/A, 378 | |
| 12 | | 380 | | పట్టా | 0.3900 | బదితాల శేషయ్య (వెంకయ్య) | 371 | - | 384, 385 | 381/A, 378 | |
| 13 | 381 | 381-A | 5.8800 | పట్టా | 0.5200 | దబ్బుగొట్టు శ్రీనివాసులు (వీర రాఘవయ్య) | 376/B | 382/A | 380, 384 | 376 | |
| 14 | 384 | 384 | 8.3200 | పట్టా | 0.3500 | పాపబోయిన బ్రహ్మయ్య (చిన్న కొండయ్య) | 385 | 382 383 | 387 | 380 381 | |
| 15 | 385 | 385 | 3.4900 | చుక్కల భూమి | 0.1100 | తప్పకుండా యానాది రెడ్డి (సుబ్బ రెడ్డి) | 428 | 384 | 386 | 379 | |
| 16 | 386 | 386 | 9.7200 | చుక్కల భూమి | 0.0850 | షేక్ ఇస్మాయిల్ (ఖాదర్ మొహిద్దీన్) | 392 | 387 | 390 391 | 385 | |
| 17 | | 386 | | చుక్కల భూమి | 0.5100 | మల్లు అంజమ్మ (కోటేశ్వర రావు) | 392 | 387 | 390 391 | 385 | |
| 18 | | 386 | | చుక్కల భూమి | 0.7500 | కోటు వనమ్మ (రమణయ్య) | 392 | 387 | 390 391 | 385 | |
| 19 | | 386 | | చుక్కల భూమి | 0.3800 | గందు పోలయ్య | 392 | 387 | 390 391 | 385 | |
| 20 | 387 | 387-1 | 3.9200 | చుక్కల భూమి | 0.3900 | పాపనబోయిన వెంకటేశ్వర్లు (చెంచయ్య) | 386 | 386 | 388 390 | 384 | సపోటా |
| 21 | | 387-1 | | చుక్కల భూమి | 0.3900 | పాపనబోయిన బ్రహ్మయ్య (చిన కొండయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 22 | | 387-1 | | చుక్కల భూమి | 0.4400 | పెద్దినేని ఝాన్సీ లక్ష్మి (కృష్ణయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 23 | | 387-1 | | చుక్కల భూమి | 0.3900 | మర్రిబోయిన సుభాషిణి (కొండయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 24 | | 387-1 | | చుక్కల భూమి | 0.4500 | కారుసాల గోవిందమ్మ (వెంకయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 25 | | 387-1 | | చుక్కల భూమి | 0.4700 | బోగినేని సుబ్బానాయుడు & రాంబాబు (నాగయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 26 | | 387-2 | 9.5300 | పట్టా | 0.1000 | పాపనబోయిన బ్రహ్మయ్య (చిన కొండయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 27 | | 387-2 | | పట్టా | 0.1000 | కోటు వనమ్మ (రమణయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 28 | | 387-2 | | పట్టా | 0.4800 | కుంచాల అంకమ్మ రావు (పున్నయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 29 | | 387-2 | | పట్టా | 0.7700 | డబ్బుగొట్టు శ్రీనివాసులు (వీర రాఘవయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 30 | | 387-2 | | పట్టా | 1.2800 | కారుసాల గోవిందమ్మ (వెంకయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 31 | | 387-2 | | పట్టా | 1.1300 | దగ్గుమాటి వెంకట రామకృష్ణా రెడ్డి (దయాకర్రెడ్డి) | 386 | 386 | 388 390 | 384 | |
| 32 | | 387-2 | | పట్టా | 1.1500 | బోగినేని సుబ్బానాయుడు & రాంబాబు (నాగయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 33 | | 387-2 | | పట్టా | 0.0600 | పెద్దినేని ఝాన్సీ లక్ష్మి (కృష్ణయ్య) | 386 | 386 | 388 390 | 384 | |
| 34 | 389 | 389-1 | 1.3500 | పట్టా | 0.6750 | దాసరి శ్రీనివాసులు (ఏలమందయ్య) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 35 | | 389-1 | | పట్టా | 0.6750 | దాసరి నారాయణరావు (ఏలమందయ్య) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 36 | | 389-2 | 3.6000 | పట్టా | 0.6700 | మల్లు కోటేశ్వర రావు (కోటయ్య) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 37 | | 389-2 | | పట్టా | 0.6500 | దాసరి పార్వతి (శ్రీనివాసులు) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 38 | | 389-2 | | పట్టా | 1.7700 | బెల్లంకొండ ప్రసాద్ (కొండయ్య) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 39 | | 389-2 | | పట్టా | 0.1150 | దాసరి శ్రీనివాసులు (ఏలమందయ్య) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 40 | | 389-2 | | పట్టా | 0.3950 | దాసరి నారాయణరావు (ఏలమందయ్య) | 394 | 188 | 1197 1192 1186 | 390 | |
| 41 | 392 | 392 | 2.14 | చుక్కల భూమి | 0.5400 | షేక్ ఇస్మాయిల్ (ఖాదర్ మొహిద్దీన్) | - | 386 391 | 393, 406 | 448 | |
| 42 | 394 | 394 | 2.77 | చుక్కల భూమి | 0.6900 | సయ్యద్ సమీనా బేగన్ అడియాస్ ఖలున్నీసా బాగం (బాబుసాహెబ్) | 395 | 389 | 1185 1184 | 393 | |
| 43 | | 394 | | చుక్కల భూమి | 0.4100 | సన్నిబోయిన వెంకటేశ్వర్లు (సుబ్బులు) | 395 | 389 | 1185 1184 | 393 | |
| 44 | 396 | 396-1 | 6.68 | పట్టా | 0.1900 | వేమిరెడ్డి రాఘవ రెడ్డి (వెంకారెడ్డి) | 395 | 381 | 1185 1184 | 406 | యూకలిప్టస్ |
| 45 | | 396-2 | | పట్టా | 0.2000 | వేమిరెడ్డి రాఘవ రెడ్డి (వెంకారెడ్డి) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 46 | | 396-4 | | పట్టా | 0.0100 | వేమిరెడ్డి రాఘవ రెడ్డి (వెంకారెడ్డి) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 47 | | 396-8 | | పట్టా | 0.3000 | సన్నెబోయిన వెంకటేశ్వర్లు (సుందరరావు) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 48 | | 396-9 | | పట్టా | 0.3400 | సయ్యద్ సమీనా బేగన్ అడియాస్ ఖలున్నీసా బాగం (బాబుసాహెబ్) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 49 | | 396-9 | | పట్టా | 0.3400 | మల్లు అంజమ్మ (కోటేశ్వరరావు) (ప్రసాద్) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 50 | | 396-10 | | పట్టా | 0.8850 | సయ్యద్ సమీనా బేగన్ అడియాస్ ఖలున్నీసా బాగం (బాబుసాహెబ్) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 51 | | 396-10 | | పట్టా | 0.5400 | సయ్యద్ షాజహాన్ (ఇస్మాయిల్) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 52 | | 396-10 | | పట్టా | 0.1650 | సన్నెబోయిన వెంకటేశ్వర్లు (సుందరరావు) | 395 | 381 | 1185 1184 | 406 | |
| 53 | 397 | 397-1 | 8.66 | పట్టా | 0.6900 | బడితల కోటేశ్వరమ్మ (శేషయ్య) | 400 | 395 | 398 399 | 396 | యూకలిప్టస్ |
| 54 | | 397 | | పట్టా | 0.0700 | పెరుగు శ్రీనివాసులు (వెంకటేశ్వర్లు) | 400 | 395 | 398 399 | 396 | |
| 55 | 399 | 399 | 3.63 | చుక్కల భూమి | 1.8100 | బడితల శ్రీహరి రావు (కోటయ్య) | 400 | 398 | 401 402 | 397 | |
| 56 | | 399 | | చుక్కల భూమి | 1.8200 | బడితల కోటేశ్వరమ్మ (శేషయ్య) | 400 | 398 | 401 402 | 397 | |
| 57 | 401 | 401 | 5.48 | చుక్కల భూమి | 1.1700 | తన్నీరు సుబ్బారావు (పెద్ద వెంకయ్య) | 325 | 402 | 403 | 399 400 | |
| 58 | | 401 | | చుక్కల భూమి | 0.6700 | తన్నీరు ప్రభాకర్ (మాలకొండయ్య) | 325 | 402 | 403 | 399 400 | |
| 59 | | 401 | | చుక్కల భూమి | 0.1900 | తన్నీరు భాస్కర్ (చిన్న అంకయ్య) | 325 | 402 | 403 | 399 400 | |
| 60 | | 401 | | చుక్కల భూమి | 0.6600 | చల్లా బాబు (సుబ్బారావు) | 325 | 402 | 403 | 399 400 | |
| 61 | | 401 | | చుక్కల భూమి | 0.6600 | బాతిన కళ్యాణి (రమేష్) | 325 | 402 | 403 | 399 400 | |
| 62 | | 401 | | చుక్కల భూమి | 1.0300 | బడితల ఆదిలక్ష్మి (కోటయ్య) | 325 | 402 | 403 | 399 400 | |
| 63 | | 401 | | చుక్కల భూమి | 0.1000 | పాములపాటి ఓబయ్య (చిన్న సుబ్బయ్య) | 325 | 402 | 403 | 399 400 | |
| 64 | 403 | 403 | 4.02 | చుక్కల భూమి | 0.5000 | బడితల రమణయ్య (పెద్ద చెంచయ్య) | 404 | 401 | 402 | 406 | |
| 65 | | 403 | | చుక్కల భూమి | 0.3400 | సన్నెబోయిన ఆదెమ్మ (పెద వెంకయ్య) | 404 | 401 | 402 | 406 | |
| 66 | | 403 | | చుక్కల భూమి | 0.4800 | బదితాల శేషయ్య (వెంకయ్య) | 404 | 401 | 402 | 406 | |
| 67 | 405 | 405 | 0.56 | చుక్కల భూమి | 0.5600 | రావినూతల ప్రభాకర్ రెడ్డి (కోటయ్య) | 406 | 402 | 494 & 496 | 404 | |
| 68 | 407 | 407-1 | 4.71 | చుక్కల భూమి | 0.2700 | గంజి కోటేశ్వర్ రావు (యెర్ర కోటయ్య) | 406 & 408 | 406 | 409 | - | |
| 69 | | 407-1 | | చుక్కల భూమి | 0.2700 | గంజి చిన్న కోటేశ్వర్ రావు (ఏలమంద) | 406 & 408 | 406 | 409 | - | |
| 70 | | 407-2 | | చుక్కల భూమి | 0.3450 | గంజి రంగయ్య (వెంకటేశ్వర్లు) | 406 & 408 | 406 | 409 | - | |
| 71 | | 407-3 | | చుక్కల భూమి | 0.5900 | కొట్టె సుబ్బారావు (బాలకోటయ్య) | 406 & 408 | 406 | 409 | - | |
| 72 | | 407-3 | | చుక్కల భూమి | 0.2000 | కొట్టె దనుంజయ (చిన రాఘవులు) | 406 & 408 | 406 | 409 | - | |
| 73 | | 407-3 | | చుక్కల భూమి | 0.1950 | కొట్టె రాములు (రాగవులు) | 406 & 408 | 406 | 409 | - | |
| 74 | | 407-3 | | చుక్కల భూమి | 0.1950 | కొట్టె శేషమ్మ(శంకర) | 406 & 408 | 406 | 409 | - | |
| 75 | | 407-5 | | చుక్కల భూమి | 0.7400 | గంజీ రావణమ్మ (బుజ్జయ్య) | 406 & 408 | 406 | 409 | - | |
| 76 | 416 | 416-1 | 10.4 | పట్టా | 0.0400 | షేక్.నబీ సాహెబ్ (షేక్) | 414 415 417 | 406 407 408 | 409 | 422 | |
| 77 | | 416-1 | | పట్టా | 0.0100 | అదెల మల్లికార్జునరావు (చిట్టి రాజు) | 414 415 417 | 406 407 408 | 409 | 422 | |
| 78 | 422 | 422-2 | 5.99 | చుక్కల భూమి | 0.5400 | బడితుల ప్రసాద్ (రాఘవులు) | 421 | 406 | 416 | 426 427 | |
| 79 | 431 | 431 | 9.44 | పట్టా | 0.5700 | సయ్యద్ రఫి ఉన్నిషా (మున్వర్ బాషా) | 432 | 379 | 429 430 | 433 437 | సపోటా |
| 80 | | 431 | | పట్టా | 0.0400 | షేక్ రహానా బేగం (అన్వర్ హుస్సేన్) | 432 | 379 | 429 430 | 433 437 | |
| 81 | 432 | 432 | 6.54 | పట్టా | 0.0700 | పులిం వేణు గోపాల్ రెడ్డి (వెంకారెడ్డి) | 454 | 431 | 427 | 433 | |
| 82 | 433 | 433 | 10.6 | పట్టా | 0.3200 | పులిం వేణు గోపాల్ రెడ్డి (వెంకారెడ్డి) | 454 | 434 | 431 432 | 435 | |
| 83 | | 433 | | పట్టా | 0.3700 | షేక్ రహానా బేగం (అన్వర్ హుస్సేన్) | 454 | 434 | 431 432 | 435 | |
| 84 | 434 | 434 | 7.8 | పట్టా | 0.5225 | కోడూరి పద్మావతి (కోటయ్య) | 433 | 377 | 378 379 431 | 434 | |
| 85 | | 434 | | పట్టా | 1.0000 | కోడూరి యానాదమ్మ (సుయోధనరావు) | 433 | 377 | 378 379 431 | 434 | |
| 86 | | 434 | | పట్టా | 0.5225 | బడితల స్వరాజ్‌కుమార్ (వెంకట సుబ్బయ్య) | 433 | 377 | 378 379 431 | 434 | |
| 87 | 436 | 436 | 17.6 | ఇనం పట్టా | 0.1600 | బాపనపల్లి శారద (శ్రీనివాసులు) | 454 | 437 | 435 | 439 | |
| 88 | | 436 | | ఇనం పట్టా | 0.4000 | బాపనపల్లి స్వతంత్రబాబు (చెంచయ్య) | 454 | 437 | 435 | 439 | |
| 89 | | 436 | | ఇనం పట్టా | 0.5500 | చిట్టూరి కోటిలింగయ్య సెట్టి (సూర్యనారాయణ సెట్టి) | 454 | 437 | 435 | 439 | |
| 90 | | 436 | | ఇనం పట్టా | 0.5000 | ముప్పల శ్రీదేవి (ముప్పల అశోక్‌కుమార్) | 454 | 437 | 435 | 439 | |
| 91 | 438 | 438 | 8.23 | పట్టా | 0.0600 | షేక్ మొబీనా (సయ్యద్ జిలానీ బాషా) | 437 | 476/B | 434 435 | 445/B | |
| 92 | | 438 | | పట్టా | 0.1100 | కోడూరి పద్మావతి (కోటేశ్వరరావు) | 437 | 476/B | 434 435 | 445/B | |
| 93 | | 438 | | పట్టా | 1.8400 | షేక్ అబ్దుల్ రియాజ్ (షాబ్ ఝాన్) | 437 | 476/B | 434 435 | 445/B | |
| 94 | 490 | 490 | 4.9 | పట్టా | 0.7350 | దాసరి రామారావు (యలమంద) | 489 | 498 | 502 | 491 | కాజురినా |
| 95 | | 490 | | పట్టా | 0.5300 | పేరం పెద్ద వెంకటేశ్వర్లు (వెంకటయ్య) | 489 | 498 | 502 | 491 | |
| 96 | | 490 | | పట్టా | 0.1700 | లింగారెడ్డి సుబ్బారెడ్డి (కక్షారెడ్డి) | 489 | 498 | 502 | 491 | |
| 97 | | 490 | | పట్టా | 1.6350 | నల్లపరెడ్డి పర్వతవర్ధనమ్మ (శివరాంరెడ్డి) | 489 | 498 | 502 | 491 | |
| 98 | 491 | 491-1 | 0.61 | పట్టా | 0.0200 | పేరం పెద్ద వెంకటేశ్వర్లు (వెంకటయ్య) | 489 | 497 | 490 | 492 | |
| 99 | | 491-1 | | పట్టా | 0.5300 | సామంతుల దివ్య (వెంకట సుబ్బరామి రెడ్డి) | 489 | 497 | 490 | 492 | |
| 100 | | 491-1 | | పట్టా | 0.0600 | చిత్తా మధుసూధన్ రెడ్డి (వెంకారెడ్డి) | 489 | 497 | 490 | 492 | |
| 101 | | 491-3 | 0.34 | పట్టా | 0.3400 | జ్ఞాన ప్రసూనమ్మ అర్చకుల మన్యం | 489 | 497 | 490 | 492 | |
| 102 | | 491-4 | 0.36 | పట్టా | 0.2600 | జ్ఞాన ప్రసూనమ్మ అర్చకుల మన్యం | 489 | 497 | 490 | 492 | |
| 103 | | 491-4 | | పట్టా | 0.0800 | కాటాబటిన కోటయ్య (కోటిలింగం) | 489 | 497 | 490 | 492 | |
| 104 | 492 | 492 | 1.1 | పట్టా | 0.4000 | జ్ఞాన ప్రసూనమ్మ అర్చకుల మన్యం | - | 495 | 491 | 1500 | |
| 105 | | 492 | | పట్టా | 0.3400 | లింగారెడ్డి కోటిరెడ్డి (జాలి రెడ్డి) | - | 495 | 491 | 1500 | |
| 106 | | 492 | | పట్టా | 0.2400 | కాటాబటిన కోటయ్య (కోటిలింగం) | - | 495 | 491 | 1500 | |
| 107 | 495 | 495-1A | 1.72 | పట్టా | 0.5100 | రావినూతల ప్రభాకర్ రెడ్డి (కోటయ్య) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 108 | | 495-1B | | పట్టా | 0.3900 | మన్నెం చిన్నమ్మ (రామారావు) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 109 | | 495-1B | | పట్టా | 0.2000 | రావినూతల ప్రభాకర్ రెడ్డి (కోటయ్య) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 110 | | 495-2 | 1.48 | పట్టా | 0.0900 | సమంతుల దివ్య (ప్రద్యుమ్న) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 111 | | 495-2 | | పట్టా | 0.0900 | సామంతుల వెంకట్రామి రెడ్డి (సుబ్బరామిరెడ్డి) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 112 | | 495-2 | | పట్టా | 1.1400 | రావినూతల ప్రభాకర్ రెడ్డి (కోటయ్య) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 113 | | 495-2 | | పట్టా | 0.0700 | కటబటిన కోటయ్య (కోటి లింగం) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 114 | | 495-3 | 1.88 | పట్టా | 1.1500 | రావినూతల ప్రభాకర్ రెడ్డి (కోటయ్య) | 493 | 491 497 | 494 496 | 1501 | |
| 115 | | 495-3 | | పట్టా | 0.1100 | మన్నెం చిన్నమ్మ | 493 | 491 | 494 | 1501 | |

12-8Pg6fBPGOL_12-8Pg6fBPGOL.qxd 11/Aug/26 11:25 PM Page 1



# పండుగలా ప్రపంచ ఆదివాసి దినోత్సవాలు

## బాలికలతో థింసా డాన్స్ చేసిన మంత్రి సంధ్యారాణి



**సాలూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా 4వ రోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జరుపుకోవడం నా భూతో నా భవిష్యత్ అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంత్రి సంధ్యారాణి ఇంకా గిరిజన నాయకులు అలాగే ఉద్యోగులు బారీర్యాలీగా బయలుదేరి సంస్కృతిక, థింసా, కోలాటం, వాయిద్యాలు మధ్య బాలికలు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. అలాగే జాతీయ రహదారి గుండా ఎమ్మార్వో ఆఫీస్ కూడలి వద్దకు చేరుకుని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మంత్రి సంధ్యారాణి చేతుల మీదగా పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో గిరిజనులతో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక కాదని మన గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, చరిత్రకు గౌరవం, హక్కులకు గుర్తింపు, భవిష్యత్తుకు భరోసా అని స్పష్టం చేశారు.అలాగే ఐక్యరాజ్య సమితి ప్రపంచంలోని ఆదివాసి సమాజాల సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, హక్కులను గౌరవించడానికి ప్రత్యేక ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రకటించిందని క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా వేల సంవత్సరాలుగా ప్రకృతిని దేవత గా భావించి అడవిని తల్లిగాచూసి ఇంకా నీటిని జీవంగా భావించి,జీవ వైవిద్యాన్ని కాపాడుతూ జీవించిన సమాజం మన గిరిజన సమాజమన్నారు. అలాగే సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో 1000 కోట్లతో అడవితల్లి బాటలు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యం స్పష్టం చేశారు. ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, నిమ్మాది చిట్టి, ఆముదాల పరమేష్, ముఖి సూర్యనారాయణ, గిరిజన నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యువకుడి హత్యకేసులో నలుగురు అరెస్టు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ నెల 2 రాత్రి స్వర్ణముఖి ఆనకట్ట వద్ద దారుణ హత్యకు గురుకాబడిన ఎం శివకుమార్ దారుణ హత్యకు గురికాబడ్డారు. ఈ కేసును జిల్లా పోలీసు అధికారి ఎల్.సుబ్బరాయుడు, ఎయస్పి రవిమనోహరాచారిల పర్యవేక్షణలో శ్రీకాళహస్తి పోలీసులు తమ సత్తాను చూపి నలుగురిని అరెస్టు చేసినట్లు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ప్రకటించారు. ఈ హత్యను తమిళనాడుకు చెందిన పాతనేరస్థుల బృందం చేసినట్లు గుర్తించారు.

| 268 | 371/ఆ | 0.1500 | 0.1500 | 0.3750 | G.D | దొంతిరెడ్డి రామి రెడ్డి తండ్రి లక్ష్మి రెడ్డి / దొంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి | 373-372 | 370 | 378 | 348 | |
| 269 | 371/ఇ | 0.1500 | 0.1500 | 0.3750 | G.D | దొంతిరెడ్డి వీరబద్ర రెడ్డి తండ్రి లక్ష్మి రెడి | 373-372 | 370 | 378 | 348 | |
| 270 | 372/అ/ఆ | 0.2600 | 0.2600 | 0.6500 | G.D | తాండ్ర పావని తండ్రి రామకృష్ణారావు | 290 | 371 | 373-374 | 348-292, ఖాల్వా | |
| 271 | 373/అ | 0.1400 | 0.1400 | 0.3500 | G.D | నారెడ్ల నారాయణరెడ్డి తండ్రి పాకిరరెడ్డి | 374 | 371 | 376 | 372 | |
| 272 | 373/ఆ | 0.1500 | 0.1500 | 0.3750 | G.D | నరెడ్ల సత్తిరెడ్డి తండ్రి పాకిరరెడ్డి / నరెడ్ల సీతారవమ్మ భర్త సత్తిరెడ్డి | 374 | 371 | 376 | 372 | |
| 273 | 375 | 0.2900 | 0.2900 | 0.7250 | G.D | పూటుకురి గోపాల్ రావు తండ్రి నరసింహారావు / పూటుకురి భాస్కరరామ్ తండ్రి గోపాలరావు | దారి | 376 | దారి | 374 | |
| 274 | 376/అ | 0.1100 | 0.1100 | 0.2750 | G.D | షేక్ పెండు సాహెబ్ తండ్రి బికారి / షేక్ ఖాలిక్ పాషా తండ్రి పాండు సాహెబ్ | 375 | 378 | దారి | 373-374 | |
| 275 | 376/ఆ | 0.1100 | 0.1100 | 0.2750 | G.D | షేక్ నబీ సాహెబ్ తండ్రి బికారి | 375 | 378 | దారి | 373-374 | |
| 276 | 376/ఇ | 0.1100 | 0.1100 | 0.2750 | G.D | షేక్ మాధర్ సాహెబ్ తండ్రి బికారి | 375 | 378 | దారి | 373-374 | |
| 277 | 376/ఈ | 0.1100 | 0.1100 | 0.2750 | G.D | షేక్ మౌలానా తండ్రి బికారి | 375 | 378 | దారి | 373-374 | |
| 278 | 376/ఉ | 0.1200 | 0.1200 | 0.3000 | G.D | షేక్ ఇమ్మామ్ సాహెబ్ తండ్రి బికారి | 375 | 378 | దారి | 373-374 | |
| 279 | 377 | 1.0000 | 1.0000 | 1.0000 | G.D | షేక్ హుస్సైన్ తండ్రి షకీర్ అహమద్ / షేక్ గౌసు పాషా తండ్రి మూనవ్వర్ ఖాన్ | దారి | 378 | దారి | 378 | |
| 280 | 379/అ | 1.1400 | 1.1400 | 1.3500 | G.D | అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు తండ్రి సోమయ్య | 378 | 380 | దారి | 367 | |
| 281 | 379/ఆ | 1.1400 | 1.1400 | 1.3500 | G.D | ధరవత్ వెంకటప్పయ్య తండ్రి పిచ్చయ్య | 378 | 380 | దారి | 367 | |
| 282 | 379/ఇ | 1.1400 | 1.1400 | 1.3500 | G.D | అన్నపురెడ్డి చిట్టెమ్మ భర్త సోమయ్య / అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు తండ్రి సోమయ్య | 378 | 380 | దారి | 367 | |
| 283 | 380/ఆ/అ | 1.3200 | 1.3200 | 1.8000 | G.D | మండవ రామచంద్రయ్య తండ్రి అబ్బయ్య / మండవ లక్ష్మీనారాయణ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 284 | 380/ఆ/ఆ | 2.0000 | 2.0000 | 2.0000 | G.D | మండవ రామచంద్రయ్య తండ్రి అబ్బయ్య / మండవ వెంకటేశ్వరరెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 285 | 380/ఇ/అ | 2.3000 | 1.2500 | 1.6250 | G.D | దొంతిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి / దొంతిరెడ్డి వెంకమ్మ భర్త సుబ్బారెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 286 | 380/ఇ/అ | 2.3000 | 1.0500 | 1.1250 | G.D | దొంతిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి / గాది రమణమ్మ భర్త వెంకట రెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 287 | 380/ఇ/ఆ | 2.0400 | 1.0200 | 1.0500 | G.D | దొంతిరెడ్డి రామి రెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి / దొంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రి రామి రెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 288 | 380/ఇ/ఆ | 2.0400 | 1.0200 | 1.0500 | G.D | దొంతిరెడ్డి రామి రెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి / దొంతిరెడ్డి శ్రీనివాస రెడ్డి తండ్రి రామి రెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 289 | 380/ఇ/ఇ | 1.1200 | 1.1200 | 1.3000 | G.D | ఆలవాల సరస్వతి భర్త సీతారామిరెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 290 | 380/ఇ/ఈ | 0.1100 | 0.1100 | 0.2750 | G.D | దొంతిరెడ్డి వీరబద్ర రెడ్డి తండ్రి లక్ష్మి రెడి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 291 | 380/ఇ/ఉ | 1.0500 | 1.0500 | 1.1250 | G.D | వడ్డే వెంకటప్పయ్య తండ్రి పిచ్చయ్య / వడ్డే రామారావు తండ్రి వెంకటప్పయ్య | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 292 | 380/ఈ/1/అ | 0.2900 | 0.2900 | 0.7250 | G.D | నారెడ్ల నారాయణరెడ్డి తండ్రి పాకిరరెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 293 | 380/ఈ/1/ఆ | 1.0500 | 1.0500 | 1.1250 | G.D | నారెడ్ల సత్తిరెడ్డి తండ్రి పాకిరరెడ్డి / నరెడ్ల సీతారవమ్మ భర్త సత్తిరెడ్డి | 379-367 | 400/24-400/41 | దారి | 382-381 -365 | |
| 294 | 381/ఆ | 1.0300 | 1.0300 | 1.0750 | G.D | మండవ రామచంద్రయ్య తండ్రి అబ్బయ్య / మండవ లక్ష్మీనారాయణ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి | 365 | 382-383 -384 | 380 | 364-386 | |
| 295 | 381/అ/ఆ | 0.1500 | 0.1500 | 0.3750 | G.D | దొంతిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మి రెడి / దొంతిరెడ్డి వెంకమ్మ భర్త సుబ్బారెడ్డి | 365 | 382-383 -384 | 380 | 364-386 | |
| 296 | 381/అ/ఆ | 0.1500 | 0.1500 | 0.3750 | G.D | దొంతిరెడ్డి రామి రెడ్డి తండ్రి లక్ష్మి రెడి / దొంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రి రామిరెడ్డి | 365 | 382-383 -384 | 380 | 364-386 | |
| 297 | 381/అ/ఇ | 0.1300 | 0.1300 | 0.3250 | G.D | దొంతిరెడ్డి వీరభద్ర రెడ్డి తండ్రి లక్ష్మి రెడి | 365 | 382-383 -384 | 380 | 364-386 | |
| 298 | 381/ఇ | 1.0300 | 1.0300 | 1.0750 | G.D | నారెడ్ల నారాయణరెడ్డి తండ్రి పాకిరరెడ్డి / నరెడ్ల సీతారవమ్మ భర్త సత్తిరెడ్డి | 365 | 382-383 -384 | 380 | 364-386 | |
| 299 | 381/ఈ | 1.0300 | 1.0300 | 1.0750 | G.D | రంగు ఈశ్వరమ్మ భర్త నారాయణరెడ్డి / నారెడ్ల నారాయణరెడ్డి తండ్రి పాకిరరెడ్డి | 365 | 382-383 -384 | 380 | 364-386 | |
| 300 | 382/అ | 0.0200 | 0.0200 | 0.0500 | G.D | దొంతిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి / దొంతిరెడ్డి వెంకమ్మ భర్త సుబ్బారెడ్డి | 381 | 385 | 380 | 383 | |
| 301 | 382/ఆ | 0.0200 | 0.0200 | 0.0500 | G.D | దొంతిరెడ్డి రామి రెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి / దొంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రి రామిరెడ్డి | 381 | 385 | 380 | 383 | |
| 302 | 382/ఇ | 0.1200 | 0.1200 | 0.3000 | G.D | దొంతిరెడ్డి వీరబద్ర రెడ్డి తండ్రి లక్ష్మి రెడ్డి | 381 | 385 | 380 | 383 | |
| 303 | 383 | 1.1300 | 1.1300 | 1.3250 | G.D | నరుకుళ్ల రేణుక భర్త నారాసింహారావు | 381 | 385 | 382 | 385 | |
| | Total | | 203.1450 | 203.3625 | | | | | | | |

Place: వి.ఆర్.పురం యూనిట్ - 1
Date : 10-08-2026

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

కె.నాగమల్లేశ్వరరావు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
వి.ఆర్.పురం యూనిట్ - 1, చింతూరు.

12-8Pg8fHMNWJQE_12-8Pg8fHMNWJQE.qxd 12/Aug/26 12:07 AM Page 1



## పండుగలా ప్రపంచ ఆదివాసి దినోత్సవాలు

### బాలికలతో థింసా డాన్స్ చేసిన మంత్రి సంధ్యారాణి



**సాలూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా 4వ రోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జరుపుకోవడం నా భూతో నా భవిష్యత్ అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంత్రి సంధ్యారాణి ఇంకా గిరిజన నాయకులు అలాగే ఉద్యోగులు బారీర్యాలీగా బయలుదేరి సంస్కృతిక, థింసా, కోలాటం, వాయిద్యాలు మధ్య బాలికలు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. అలాగే జాతీయ రహదారి గుండా ఎమ్మార్వో ఆఫీస్ కూడలి వద్దకు చేరుకుని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మంత్రి సంధ్యారాణి చేతుల మీదగా పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో గిరిజనులతో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక కాదని మన గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, చరిత్రకు గౌరవం, హక్కులకు గుర్తింపు, భవిష్యత్తుకు భరోసా అని స్పష్టం చేశారు.అలాగే ఐక్యరాజ్య సమితి ప్రపంచంలోని ఆదివాసి సమాజాల సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, హక్కులను గౌరవించడానికి ప్రత్యేక ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రకటించిందని క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా వేల సంవత్సరాలుగా ప్రకృతిని దేవత గా భావించి అడవిని తల్లిగాచూసి ఇంకా నీటిని జీవంగా భావించి,జీవ వైవిద్యాన్ని కాపాడుతూ జీవించిన సమాజం మన గిరిజన సమాజమన్నారు. అలాగే సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్టంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో 1000 కోట్లతో అడవితల్లి బాటలు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యం స్పష్టం చేశారు. ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, నిమ్మాది చిట్టి, ఆముదాల పరమేష్, ముఖి సూర్యనారాయణ, గిరిజన నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువకుడి హత్యకేసులో నలుగురు అరెస్టు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ నెల 2 రాత్రి స్వర్ణముఖి ఆనకట్ట వద్ద దారుణ హత్యకు గురుకాబడిన ఎం శివకుమార్ దారుణ హత్యకు గురికాబడ్డారు. ఈ కేసును జిల్లా పోలీసు అధికారి ఎల్.సుబ్బరాయుడు, ఎయస్పి రవిమనోహరాచారిల పర్యవేక్షణలో శ్రీకాళహస్తి పోలీసులు తమ సత్తాను చూపి నలుగురిని అరెస్టు చేసినట్లు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ప్రకటించారు. ఈ హత్యను తమిళనాడుకు చెందిన పాతనేరస్థుల బృందం చేసినట్లు గుర్తించారు.

పాతకక్షలతో శివకుమార్‌ను పథకం ప్రకారం హతమార్చినట్లు గుర్తించారు. హత్యకు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి వివరించారు.అరెస్టు చేసిన వారిలో తమిళనాడుకు చెందిన నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. తిరువళ్ళూరుకు చెందిన వి.కార్తీక్(32), అంబలత్తూరుకు చెందిన వేలుగోపినాథ్(27), పొన్నేరి తాలూకా ఎలమాంద్యంకు చెందిన బి.శ్రీధర్ అనే రెడ్డి(26), పుత్తూరు టౌన్ గాంధీ నగర్‌కు చెందిన మునస్వామి సూర్య(19)లను అదుపులో తీసుకొని వారు హత్యకు ఉపయోగించిన కత్తులను మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని జిల్లా ఎస్పి సుబ్బరాయుడు వివరించారు.ఈ కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులో తీసుకోటానికి చక్కగా వ్యవహరించిన డివైయస్పి నరసింహామూర్తి, సిఐలు వెంకటేష్, ఇబ్రహీం, నాగరాజు, లక్ష్మీనారాయణలను అభినందించారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

**• ఉన్నత విద్యతో గిరిజన పిల్లలు ఉన్నతస్థాయికి ఎదగాలి • రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వెంకటప్ప**



**కుప్పం, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వెంకటప్ప పేర్కొన్నారు. మంగళవారం కుప్పం వాణి మహల్‌లో జరిగిన గిరిజనుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రస ంగించారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అర్హులైన గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతోందన్నారు. సిఎం చంద్రబాబు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 175 నియోజకవర్గాల్లో ఉన్న గిరిజనులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులను ఆదేశిస్తున్నారన్నారు. నెలకు ఓసారి గిరిజనుల అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ అధికారులకు తగు సూచనలు అందిస్తున్నారన్నారు. గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చెందాలనా న్నరు. గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. గిరిజన సమాజ ం నుంచి ఇప్పటికే ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నతస్థాయికి ఎదిగిన వారు ఉన్నారన్నారు. విద్యతో గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. గిరిజన గ్రామాలు, గూడెంలు, తాండాలు, కొండ ప్రాంతాల్లోని ప్రజలకు విద్యుత్, సోలార్, తాగునీరు, రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రత్యేక చర్యలు చేపట్టి ఆధార్ కార్డులు అందించేందుకు అధికారులు కృషి చేశారన్నారు. ఆధార్ కార్డులు అందుబాటులో రావడంతో పింఛన్లు, రేషన్ ప్రయోజనాలు అందుతున్నాయన్నారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని చెంచు గిరిజన ప్రాంతాల్లో సైతం ఆధార్‌కార్డులు, పింఛన్లు, రేషన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కుప ్పంలో ముప్పై పరిశ్రమలు రావడంతో యువతకు ప్రయోజనం కలుగుతుందన్నారు. త్వరలో విమానాశ్రయం రావడం సంతోషకరమైన విషయం అన్నారు.

కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎపి ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు ఎస్టీ కమీషన్ సభ్యులు వెంకటప్ప స్థానిక శ్రీ తిరుపతి

## శతాధిక వృద్ధురాలు ఆవుల చెంగమ్మ కన్నుమూత



**తిరుపతి, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పనబాకం గ్రామానికి చెందిన దేశ భక్తురాలు, శతాధిక వృద్ధురాలు ఆవుల చెంగమ్మ(101) మంగళ వారం కన్నుమూశారు. భారత స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ వారి అరాచకాల మీద తిరుగుబాటు చేసిన కుటుంబానికి చెందిన ఆమె, అన్నదాతగా కూడా పేరు గడించారు. వలసపాలనలోనే అటవీశాఖలో ఉద్యోగిగా వున్న ఆమె బావ ఒకరు, బ్రిటిష్ అధికారి నిరంకుశ వైఖరి పట్ల తొలిసారిగా తిరుగుబాటు చేశారు. దీంతో వీరి కుటుంబం కొంతకాలం అజ్ఞాత జీవితాన్ని కూడా గడపాల్సి వచ్చింది. ఆ సమయంలో కుటుంబ భారాన్ని మొత్తం చెంగమ్మ మోయడమే కాకుండా, ఎంతో ధైర్యంగా గ్రామంలో దేశభక్తి భావాలను పెంపొందింపజేశారు. అప్పట్లో ఎలాంటి విపత్కర పరిస్థితులు, బెదిరింపులు ఎదురైనా తలొగ్గని సాహసిగా పేరు పొందారు. సామాజిక చైతన్యంతో అక్షరాస్యత పెంపుకోసం ప్రయత్నిస్తూ, పేదలకు అన్నపూర్ణగా తనదైన శైలిలో సేవలందించారు. తమిళనాడు రాష్ట్రంలో 1925లో జన్మించిన ఆమె అక్కడే ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. బాల్యం నుండే భారతీయ సాహిత్యాన్ని, దేశభక్తిని ప్రచారం చేస్తూ వచ్చారు. వివాహం తర్వాత భర్త స్వగ్రామం, స్వర్ణముఖి నదీపరివాహక ప్రాంతమైన పనబాకం గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. ఆమె భర్త రామయ్య అటవీశాఖలో ఉద్యోగిగా వుంటూనే, వ్యవసాయం కూడా చేసేవారు. ప్రస్తుతం రాష్ట్ర అటవీశాఖలో డిప్యూటీ కన్జర్వేటర్ హోదాలో ఆమె కుమారుడు ఆవుల చంద్రశేఖర్ ఇటీవల లండన్‌లో అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఓ)గా విజయవాడలో ఆయన పనిచేస్తున్నారు. సిఇఓ మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు చెంగమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బుధవారం తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని పనపాకం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆమె బంధువులు తెలిపారు.

## రైతన్నలు పంట బీమా చేయించుకోవాలి

### ప్రకృతి వైపరీత్యాల్లో ఆసరా: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రైతన్నలు ప్రధానమంత్రి పంట బీమా పథకాన్ని (పీఎంఎఫ్ బివై) నమోదు చేయించుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలలో రైతన్నలకు ఈ పథకం ఆసరాగా ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా సమీపంలోని రైతు సేవా కేంద్రాల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. ఆగస్టు 15 వరకు మాత్రమే గడువు ఉన్నదని ఆయన తెలిపారు. బీమా నమోదుకు పంట సాగు ధ్రువీకరణ పత్రం సరిపోతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతన్నల ప్రయోజనాల కోసం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. రైతులను ఊహించని నష్టాల నుండి ఆదుకుని, తిరిగి వ్యవసాయం చేసుకునేలా రైతులను ప్రోత్సహించడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

ఎలినినో ప్రభావాన్ని ఎదుర్కోవాలి. అలాగే ప్రస్తుతం ఎలినినో ప్రభావాన్ని రైతులు ధైర్యంగా ఎదుర్కోవాలనీ, నీటి ఆధారిత పంటలు వేసి రైతన్నలు నష్టపోవద్దనీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. వర్షాలు కురవని కారణంగా చెరువులలో నీరు లేదని, ఎలినినో కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయన్నారు. కేవలం బోరు మోటార్లను నమ్ముకుని సాగు చేయడం ద్వారా రైతన్నలు నష్ట పోయే అవకాశం ఉందన్నారు. నీటి ఎద్దడి కారణంగా వరి పంట సాగు చేసే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు.

వాతావరణంలో వచ్చిన సమూల మార్పుల కారణంగా రైతన్నలు ఆరుతడి పంటలు సాగు చేయటం మంచిదన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనల ప్రకారం, ఎలినినో ప్రభావం కారణంగా సంప్రదాయ వరి సాగుకు దూరంగా ఉండి, ఆరుతడి పంటలు మరియు ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులు (బిందు సేద్యం) పాటిస్తే రైతులు నష్టాల నుంచి తప్పించుకుని మంచి లాభాలు పొందవచ్చన్నారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలైన వేరుశనగ, కంది, పెసర వంటి పంటలు సాగు చేసి రైతన్నలు లబ్ది పొందాలని రైతన్నలను మంత్రి కోరారు. మరిన్ని వివరాల కోసం రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

## ఆధ్యాత్మికనగరంలో గుంతలరోడ్లు

### రోడ్లను బాగుచేయాలని సిపిఐ వినూత్న పాదయాత్ర



**తిరుపతి, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** యాత్రాస్థలం,ఆధ్యాత్మికనగరం తిరుపతిలో గుంతలరోడ్లు దర్శనమిస్తున్నాయి. గుంతలమయమైన రోడ్లతో వాహనాల ప్రయాణం అవస్థలు తప్పడంలేదని సిపిఐ నిరసన తెలిపింది. మంగళవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రల్లో భాగంగా తిరుపతి నగరంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ పాదయాత్రల ప్రధాన ఉద్దేశమన్నారు. పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. తిరుపతి నగరంలో అనేక ప్రాంతాల్లో కాలువలు సక్రమంగా లేకపోవడం,గుంతలమయమైన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు నెలల క్రితం వేసిన రోడ్లు కూడా ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారాయని విమర్శించారు. ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్, రిజిస్ట్రార్ కార్యాలయం పరిసరాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. పోలీస్ స్టేషన్ ముందు గత నాలుగు నెలలుగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే మార్గంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, ప్రజలు, వేలాది మంది విద్యార్థులు, యాత్రికులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఇటీవల గుంతల్లో పడి ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనను తాము ప్రత్యక్షంగా చూశామని పేర్కొన్నారు. తిరుపతి నగరానికి స్మార్ట్ సిటీ పేరుతో కోట్లాది రూపాయల నిధులు వచ్చినప్పటికీ ఆ నిధులను ఎక్కడ ఖర్చు చేశారు అన్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్ శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## 23నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు

### ఒకే టిక్కెట్‌పై 3రోజులు గృహస్థ భక్తులకు దర్శనాలు



**తిరుమల, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 23నుండి 25వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. 22వ తేదీ శనివారం సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆగస్టు 23న పవిత్రాల ప్రతిష్ట, 24న పవిత్ర సమర్పణ, 25న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు:** పవిత్రోత్సవాల్లో ఈనెల 22న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవ టిటిడి రద్దు చేసింది. 23 నుండి 25వ తేది వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార, 25న అష్టదళ పాదపద్మారాధన సేవను, ఆగస్టు 26న (పవిత్రోత్సవాలు ముగిసిన తర్వాత రోజు) కల్యాణోత్సవ సేవలను రద్దు చేశారు.

**ఒకే టిక్కెట్‌పై మూడురోజులు దర్శనం:** ఆలయంలోపల కల్యాణోత్సవ మండపంలో 23 నుండి 25వరకు జరిగే ఈ పవిత్రోత్సవాలకు ఏ రోజుకారోజు టిక్కెట్లు పొందిన గృహస్థభక్తులను సహజంగా అనుమతినిస్తారు. అయితే ఈ ఏడాది టిటిడి పెద్దలు వినూత్నంగా ఆలోచన చేసి ఏకంగా పవిత్రోత్సవాల టిక్కెట్‌ను రూ.5వేలు చేశారు. ఈ టిక్కెట్ ఆన్‌లైన్‌లో పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడురోజులు ఆలయంలోనికి చేరుకుని మలయప్ప ఉత్సవర్లు సేవతోబాటు శ్రీవారి మూలవిరాట్టును దర్శించుకునే భాగ్యం కల్పించారు. పవిత్రోత్సవాల సేవా టిక్కెట్లపై ఒకే టికెట్ పొందిన గృహస్థ భక్తులు మూడురోజులు సేవలో పాల్గొనే అవకాశం కల్పించింది.

## శివయ్యకు వెండి గంట బహూకరణ

**శ్రీకాళహస్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరునికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు సుమారు రూ.4.29 లక్షల విలువ కల్గిన వెండి గంటను అందించారు. మంగళవారం జి.హరినాథ్‌రెడ్డి, జి.పుష్పలత దంపతులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం స్వామికి ప్రత్యేకంగా తయారు చేసిన 1.5కిలోల వెండి గంటను బహూకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ అకౌంటెంట్ యుగంధర్, నాగయ్యలు పాల్గొన్నారు. గంటను బహూకరించిన భక్తులకు ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## దేవాలయాల సమగ్ర వికాసానికి స్థానిక సలహా మండలి ఏర్పాటు చేయాలి

**తిరుపతి, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఇప్పటికే హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, ముంబై, భువనేశ్వర్, బెంగళూరు, కురుక్షేత్ర తదితర ప్రముఖ నగరాల్లో స్థానిక సలహా మండలులు విజయవంతంగా పనిచేస్తున్న విషయం విదితమే. టిటిడిపాలకమండలి పరిధిలోనే ఈ కమిటీలకు నిర్దిష్టమైన బాధ్యతలు, సూచనలు చేసే పరిధిని కల్పించారు. అదే తరహాలో ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి నగర పరిధిలోని దేవాలయాల అభివృద్ధి, భక్తుల వసతుల పెంపునకు కూడా ఒక ప్రత్యేక స్థానిక సలహా మండలిని ఏర్పాటు చేయాలని టిటిడి యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వానికి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కమిటీకి రిటైర్డ్ ఐఎఎస్ గానీ రిటైర్డ్ జడ్జిని చైర్మన్‌గా నియమించాలని కోరారు.

## అన్నప్రసాదంలో మసాల 'వడ' కిరికిరి!

**• చైర్మన్ అభిప్రాయానికే గండి? • అరకొరగా తయారీతో కొందరు భక్తులకే పరిమితం**



**తిరుమల, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకొండపై అధికారుల మాటలు కోటలు దాటుతున్నా ఆచరణలో మాత్రం పర్యవేక్షణ కరువై అరకొర సదుపాయాలతోనే నెట్టుకుపోతున్నారు. శ్రీవారిపట్ల భక్తివిశ్వాసాలు కలిగిఉండే సిఎం చంద్రబాబు కూడా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అన్నప్రసాదంలో అదనపు మెనూగా మసాల వడ వడ్డింపు ఆలోచన, ప్రతిపాదనను అమోదించి అభినందించడం విశేషం. ఏడాదిన్నర క్రిందట టిటిడి బోర్డు తీర్మానం చేసి తిరుమల అన్నప్రసాదంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అదనపు మెనూగా చేర్చిన మసాల వడ వడ్డింపుపై మెల్లగా సుస్తీపలికేస్తున్నారనే వాదనలు భక్తుల నుండి వ్యక్తమవుతున్నాయి. మసాలవడ (అదనంగా శనగపిండి, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, సోంపు వంటి పదార్థాలతో తయారుచేసేది) వడ్డించాలనే అభిప్రాయంతో ఎంతో మంచి ప్రతిపాదనను టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ప్రవేశపెట్టారు. ఇందుకు బోర్డు సభ్యులు, అధికారులు కూడా ఆమోదించారు. 2025 మార్చి 6వతేదీ తొలిసారిగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదాలతోబాటు మధ్యాహ్నం వేళ మాత్రం భోజనంలో అదనంగా మసాల వడ వడ్డింపుతో మెనూ ప్రారంభమైంది. తొలుత 35 వేల వడలను మాత్రమే తయారుచేసి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్నప్రసాదాలు స్వీకరించే భక్తులకు మాత్రమే వడ్డించారు. ఆ తరువాత ఐదు నెలలకు ఈ అదనపు మెనూ వడను రోజుకు 75వేలు తయారుచేసి ఉదయం 11గంటల నుండి రాత్రి 10గంటల వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదంలో వడ్డిస్తూ వచ్చారు.

అన్నప్రసాద భవనం లో నాణ్యమైన అన్నంతోబాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి, తాళింపు(కర్రీ)ని అప్పటి వరకు వడ్డించేవారు. ఆ తరువాత గత ఏడాది మార్చి 6న మసాలవడ ప్రవేశపెట్టారు. రద్దీ పెరిగిన సమయాల్లో తరచూ అన్న ప్రసాదం భవనాన్ని టిటిడి తిరుమల అధికా రులు ఆకస్మికంగా తనిఖీ చేయడం, నాణ్యత రుచి వంటి వాటిపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవడం చేస్తున్నారు. అన్నప్రసా దంలో అదనపు మెనూ మసాల వడ పూర్తిగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అభిప్రాయం తోనే అమలు చేశారనేది భక్తుల్లోనూ సదభిప్రాయంగా ఉంది. ఇంకా రానున్న రోజుల్లో అదనపు మెనూగా 'పప్పు' కూడా ప్రవేశపెట్టాలని భక్తుల నుండి సూచనలు, అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని గతంలో బోర్డు సమావేశంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే అన్నప్రసాదంలో మసాల వడ వడ్డింపుపై గతంలో వైసిపి నాయకులు వ్యంగ్యాస్త్రాలు కూడా సంధించారు.

అయితే అన్నప్రసాదం విభాగానికి టిటిడిలో కొందరు పైఅధికారుల నుండి హుకుం జారీ అయిందో లేక కొనసాగుతున్న బోర్డుకు చెడ్డపేరు తీసుకురావాలనే ఆలోచన తోచిందో ఏమోగానీ గత 20రోజులుగా అన్నప్రసాదంలో అదనంగా వడ్డిస్తున్న మసాల వడకు సుస్తీచేసేశారు. ఇదివరకు రోజంతా ఉదయం 11గంటల నుండి రాత్రి 10గంటల వరకు నిరంతరాయంగా 75వేల వరకు తయారుచేసి వస్తున్న ప్రతిభక్తునికి వడ్డించే మసాల వడను ఏకంగా మధ్యాహ్నం ఒంటి గంట తరువాత కనిపించకుండా చేసేశారనేది అధిక శాతం మంది భక్తుల నుండి వస్తున్న విమర్శలు.

రెండువారాల క్రిందట గతనెల 18వ తేదీ తమిళనాడు తిరువళ్ళూరుకు చెందిన ఓ భక్తబృందం శ్రీవారి దర్శనం తరువాత అన్నప్రసాదం స్వీకరించడానికి తరిగొండ వెంగమాంబ భవనం వెళ్ళారు.

అక్కడ ఆ రోజు మధ్యాహ్నం 1.30గంటలకు అన్నప్రసాదంలో మసాల వడ వడ్డించలేదు. ఈ విషయంగా అక్కడి సిబ్బందిని వాకబుచేస్తే లేదనే మాట వినిపించారు. భక్తులు కావడంతో సరిపెట్టుకుని వెళ్ళిపోయారు. తాజాగా గత శుక్రవారం తిరుపతికి, నెల్లూరుకు చెందిన ఇద్దరు భక్తులు అన్నప్రసాదం భవనానికి వెళ్ళారు. మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో హాల్‌లో అన్నప్రసాదం స్వీకరించారు. వీరికి కూడా మసాలవడ అంద లేదు. వడలు తయారుచేయలేదేమోనని భావించి అన్నప్రసాదాలు స్వీకరించి వచ్చేశారు.

ఈ విషయంపై 'వార్త'కు కొందరు భక్తులు సమాచారం అందించారు. సోమవారం మధ్యాహ్నం వార్త పరిశీలనలో వడ వడ్డించలేకపోవడం తెలిసింది. దీనిపై అన్నప్రసాదం విభాగం అధికారులను తెలుసుకున్నా పూర్తిస్థాయిలో వడలు వడ్డింపుకు కసరత్తు చేస్తున్నామని, అరకొర వడలు తయారీ జరుగుతోందని, త్వరలోనే మరింత నాణ్యతగా రుచికరంగా వడలు తయారుచేసేలా చూసి భక్తులు అభినందించేలా ఉంటుందని వివరణ ఇచ్చేశారు. వడల కొరత పై మాత్రం మాటదాటేశారు.

## జోరుగా పుష్కరిణి మరమ్మతు పనులు... పైపులైన్ల మార్పు



**తిరుమల, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణి మరమ్మతులు, శుద్ధిచేసే పనులు వేగంగా సాగుతున్నాయి. గత పదిరోజులుగా పుష్కరిణిని పూర్తిగా మూసివేసిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఈ నెలరోజుల పాటు వివిధ రకాల మరమ్మతు పనులు చేస్తారు. ఈ నెలరోజులు భక్తులు స్నానాలాచరించేందుకు వరాహస్వామి ఆలయం సమీపంలో స్నాన కుళాయిలు ఏర్పాటుచేశారు. ప్రతి ఏటా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులపాటు స్వామి పుష్కరిణి మూసివేసి మరమ్మతులు చేపట్టడం పరిపాటి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు మొదలుపెట్టారు. ఇప్పటికే పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్‌పనులు చేపడుతున్నారు. దీని కారణంగా నెలరోజులు పుష్కరిణి హారతి కూడా రద్దుచేశారు. అదనంగా మరో 10రోజులు సెప్టెంబర్ 10వరకు పుష్కరిణి మూసివేసేలా నిర్ణయం తీసుకున్నారు. స్వామిపుష్కరిణిలో నీరు నిల్వఉండే అవకాశం లేదు. పుష్కరిణిలోని నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులోఉంది.

## తిరుమల సమాచారం



## మలయప్పకు రెండు గరుడసేవలు

### - భక్తులకు ఆధ్యాత్మిక సదవకాశం

**తిరుమల, ఆగస్టు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి ఈనెలలో రెండుసార్లు గరుడసేవ జరుగుతుంది. సాధారణంగా నెలలో పౌర్ణమిన గరుడసేవ జరుగుతుంది. ఈనెల 17వతేదీ సోమవారం గరుడపంచమి పర్వదినాన ఆరోజు రాత్రి మలయప్పస్వామి గరుడుని అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు. అలాగే 28న శ్రావణ పౌర్ణమి పర్వదినం సందర్భంగా పౌర్ణమి గరుడ సేవ అత్యంత వైభవంగా జరగనుంది. సర్వాంగ సుందరంగా ముస్తాబైన మలయప్పస్వామి గరుడ వాహనంపై కొలువుదీరి భక్తులను కటాక్షించనున్నారు. దివ్యాభరణాలు ధరించే మలయప్పస్వామి జగన్మోహన రూపంలో గరుడ వాహనంపై అధిష్ఠించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. బ్రహ్మోత్సవాలకు ముందు నెలలో రెండు సార్లు గరుడసేవ జరగనుండటంతో భక్తులకు ఆధ్యాత్మిక తన్మయత్వంతో తిరుమల వీధులన్నీ మారుమోగనున్నాయి. 108 వైష్ణవ దివ్య దేశాలలో గరుడ వాహనసేవకు ఎంతో పవిత్రమైన స్థానం ఉంది. శ్రీమహావిష్ణువు పరమ భక్తుడు, వాహనమైన గరుడుడు వేద స్వరూపానికి, ఆధ్యాత్మిక జ్ఞానానికి వైరాగ్యానికి ప్రతీక. తనను సంపూర్ణ విశ్వాసంతో శరణు కోరిన భక్తులకు భగవంతుడు అందించే అపారమైన అనుగ్రహానికి ఈ సేవ నిదర్శనమని పండితులు చెబుతుంటారు. గరుడ వాహనంపై ఉన్న స్వామి వారిని దర్శించుకోవడం వల్ల పూర్వ జన్మల పాపాలు తొలగిపోవడమే కాకుండా, మనశ్శాంతి, సకల ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.

## 14న ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం



**తిరుమల, ఆగస్టు 11 ప్రభాత వార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయంలో ఈనెల 14న శుక్రవారం ఆండాళ్ అమ్మ వారి తిరువడిపురం ఉత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు గోవిందరాజస్వామి ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు గోవిందరాజస్వామి ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుంచి గీతామందిరం, రామనగర్ క్వార్టర్స్, వైఖానసాచార్యుల వారి ఆలయం, ఆర్.ఎస్. మాడ వీధి, చిన్నజీయర్ మఠం మీదుగా స్వామి, అమ్మవార్ల ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. ఈ పవిత్ర ఉత్సవంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవారి దివ్య అనుగ్రహాన్ని పొందాలని టిటిడి కోరింది.

12-08pg10fHMNWJQE_12-08pg10fHMNWJQE.qxd 11/Aug/26 11:40 PM Page 1



# రోహిత్, విరాట్, బుమ్రా రీఎంట్రీ



## బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా కూర్పు

**న్యూఢిల్లీ:** సెప్టెంబర్‌లో జరగనున్న బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియాను పంపించేందుకు బిసిసిఐ సన్నాహాలు చేస్తోంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం దిగ్గజ ఆటగాళ్లతో కూడిన 15 మంది సభ్యుల భారత జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు విజ్ఞప్తి మేరకు సెప్టెంబర్ 1 నుంచి 6 వరకు జరగాల్సిన మూడు వన్డేల సిరీస్ కోసం టీమిండియాను పంపించేందుకు బిసిసిఐ కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరేందుకు సిద్ధమైంది. కేంద్ర సర్కార్ నుంచి పచ్చజెండా లభిస్తే భారత జట్టు వెంటనే అక్కడకు పయనమవుతుంది. ఈ క్రమంలోనే సీనియర్లు, యంగ్ ప్లేయర్ల కలయికతో ఒక పటిష్టమైన 15 మంది సభ్యుల స్క్వాడ్‌ను సిద్ధం చేసేందుకు సెలెక్టర్లు కసరత్తు చేన్నారు. ముఖ్యంగా లార్డ్స్‌లో సెంచరీతో పాత ఫామ్‌ను రీ క్రియేట్ చేసిన రోహిత్ శర్మకు మరో అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. యశస్వి జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపిక చేసే అవకాశం ఉంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే యోచనలో మేనేజ్‌మెంట్ ఉంది. వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ వ్యవహరించే అవకాశాలను పరిశీలిస్తోంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా ఈ జట్టులో కొనసాగనున్నాడు. వికెట్ కీపింగ్ విభాగంలో మొదటి ప్రాధాన్యతగా కేఎల్ రాహుల్ ఉండగా, రెండో వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను జట్టులోకి తీసుకోనున్నారు. యువత, అనుభవజ్ఞుల కలయికతో కూడిన ఈ బ్యాటింగ్ లైనప్ బంగ్లాదేశ్ పరిస్థితుల్లో భారీ స్కోర్లు సాధించడానికి బాగా ఉపయోగపడుతుందని సెలక్టర్లు భావిస్తున్నారు. రైట్ ఆర్మ్ పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌తో మళ్లీ వన్డే జట్టులోకి అడుగుపెట్టడం దాదాపు ఖాయంగా మారింది. దీంతో శివమ్ దూబేకు చోటు దక్కకపోవచ్చు.

స్పిన్ విభాగంలో ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లతో పాటు ప్రధాన స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఎంపికయ్యే సూచనలు ఉన్నాయి. పేస్ విభాగానికి స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహించనున్నాడు. అతడితో పాటు మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్ బౌలింగ్ దళంలో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రసిద్ధ్ కృష్ణస్థానంలో సిరాజ్‌కు జట్టులో చోటు లభించవచ్చని భావిస్తున్నారు. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా, ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ ఇంకా గాయాల నుంచి పూర్తిస్థాయిలో కోలుకోలేదు. దాంతో ఈ ఇద్దరు ఆటగాళ్లు బంగ్లాదేశ్ పర్యటనకు అందుబాటులో ఉండటం కష్టమేనని క్రీడా వర్గాలు చెబుతున్నాయి.



## వెస్టిండీస్ కొంపముంచిన అఫ్గాన్

### వరల్డ్ కప్ డైరెక్ట్ క్వాలిఫికేషన్‌కు దూరం

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఒకప్పుడు క్రికెట్ రారాజుగా వెలుగొందిన వెస్టిండీస్ దారుణమైన ప్రదర్శనతో పాతాళానికి పడిపోయి వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి నేరుగా అర్హత సాధించలేకపోయింది. గత వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ కూడా వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించకపోగా, క్వాలిఫయర్స్‌లోనూ పసికూన జట్లతో ఓడి టోర్నీకి దూరమైంది. క్వాలిఫయర్స్‌లోనూ పేలవ ప్రదర్శనతో టోర్నీకి అర్హత సాధించలేదు. ఇప్పుడు కూడా వెస్టిండీస్ అదే పరిస్థితి ఎదుర్కొంటుంది. తాజాగా ఐర్లాండ్‌తో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్ విజయం సాధించి ప్రపంచకప్ బెర్త్‌ను దక్కించుకుంది. దాంతో వెస్టిండీస్ ఆశలు ఆవిరయ్యాయి. వన్డే ర్యాంకింగ్స్ ద్వారా నేరుగా టోర్నీకి అర్హత సాధించడానికి ఐసిసి ఈ సెప్టెంబర్ 30 వరకు డెడ్‌లైన్ విధించింది. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్8లో ఉన్న దేశాలు నేరుగా అర్హత సాధిస్తాయి. ఈ 8 జట్లతో పాటు ఆతిథ్య దేశాలుగా ఉన్న సౌతాఫ్రికా, జింబాబ్వే కూడా క్వాలిఫై అవుతాయి. 8వ స్థానంతో అఫ్గాన్ నేరుగా క్వాలిఫై అయ్యింది. ప్రస్తుతం వన్డే టీమ్ ర్యాంకింగ్స్‌లో పదో స్థానంలో ఉన్న కరేబియన్ టీమ్, కటాఫ్ తేదీ నాటికి రెండు వన్డేలు మాత్రమే ఆడనుంది. ఆ రెండూ సెప్టెంబర్‌లో భారత్‌తోనే జరగనున్నాయి. ఆ రెండింటిలో గెలిచినా వెస్టిండీస్ టాప్8లో నిలవదు. ఆ జట్టు ప్రపంచకప్‌లో ఆడాలంటే ఫిబ్రవరి 2027లో నిర్వహించే క్వాలిఫయర్ టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. లేదంటే వరుసగా రెండోసారి ప్రపంచకప్‌నకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

## రేప్ కేసులో.. ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్



**న్యూఢిల్లీ:** భారత దేశవాళీ క్రికెట్‌తో పాటు, ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మెరుపులు మెరిపించిన యువ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ అభిషేక్ పోరెల్ తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణల్లో చిక్కుకున్నాడు. రేప్, వేధింపుల కేసులో అభిషేక్‌ను పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్‌చేశారు. పెళ్లిచేసుకుంటానని నమ్మించి శారీరక సంబంధం పెట్టుకుని మోసం చేశాడని, బెదిరింపులకు పాల్పడ్డాడని కర్ణాటకకు చెందిన ఓ వైద్య విద్యార్థిని హుగ్లీలోని మొగ్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు హుగ్లీలోని ఎమామి సిటీలో 23 ఏళ్ల పోరెల్‌ను అదుపులోకి తీసుకుని, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చించురా న్యాయ స్థానంలో హాజరుపరిచారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, 2023 జనవరి నుంచి అభిషేక్ పోరెల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుంటానని చెప్పి, పోరెల్ తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని సదరు విద్యార్థిని ఆరోపించింది. తాము కలిసి విదేశాలకు సైతం వెళ్లామని తెలిపింది. యేడాది కాలంగా వీరి మధ్య విబేధాలు తలెత్తాయి. ప్రశ్నించిన తనపై దాడి చేసి, బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితురాలు తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ కేసులో పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదని బాధితురాలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ధర్మాసనం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుడైన అభిషేక్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, అతడి వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేయాలని బెంగాల్ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు కీలక ఆధారాలతో కూడిన పెన్ డ్రైవ్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పోరెల్‌ను కస్టడీలోకి తీసుకున్నారు.

## సింక్‌ఫీల్డ్ కప్.. డ్రాతో ప్రజ్ఞానంద ప్రారంభం



**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్‌లోని చివరికి ముందు జరిగే ఈవెంట్ అయిన సింక్‌ఫీల్డ్ కప్ మొదటి రౌండ్‌లో, భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద అమెరికన్ జీఎం శామ్యూల్ సెవియన్‌తో డ్రా చేసుకుని తన ప్రయాణాన్ని పారంభించాడు.

మంగళవారం నల్ల పావులతో ఆడుతూ, ప్రజ్ఞానంద చాలావరకు నియంత్రణలో ఉన్న ఆటలో రూయ్ లోపెజ్ యొక్క ఆర్ఖంగెల్స్క్ వేరియేషన్‌ను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నా ఇరు పక్షాలలో ఏ ఒక్కరికీ గెలిచేందుకు గట్టి అవకాశాలు లేకుండా పోయాయి. ఈ విధంగానే 48 ఎత్తుల పాటు సాగిన ఈ పోరు డ్రాగా ముగిసింది. 10 మంది ఆటగాళ్లు పాల్గొని, తొమ్మిది రౌండ్లు జరిగే ఈ టోర్నమెంట్ తొలి రౌండ్‌లో టాప్ సీడ్ ఫాబియానో కరువానా ఏకైక విజేతగా నిలిచాడు. ఆట మధ్యలో తన ప్రత్యర్థి ఒక పాన్‌ను కోల్పోయేలా చేసిన వ్యూహాత్మక తప్పిదాన్ని సద్వినియోగం చేసుకుని, ఈ అమెరికన్ ఆటగాడు డచ్ ఆటగాడైన జోర్డెన్ వాన్ ఫోరెస్ట్‌ను ఓడించాడు. కరువానా తనదైన కచ్చితత్వంతో వస్తుపరమైన ఆధిక్యాన్ని సద్వినియోగం చేసుకుని, 55 ఎత్తుల తర్వాత పూర్తి పాయింట్‌ను కైవసం చేసుకుని, టోర్నమెంట్‌లో తొలి ఆధిక్యాన్ని సాధించాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీదారు, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జవోఖిర్ సిందరోవ్, యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన లెవాన్ అరోనియన్‌తో డ్రా చేసుకున్నాడు. నెదర్లాండ్స్‌కు చెందిన అనీష్ గిరి మరియు ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమ్ వాచియర్‌లగ్రావ్ రెండవ డ్రాను పూర్తి చేశారు. రూక్‌అండ్‌పాన్స్ ఎండింగ్‌కు చేరుకున్న ఈ మ్యాచ్, ఆటగాళ్లు స్ప్లిట్ పాయింట్‌కు అంగీకరించే వరకు పోటీగా కొనసాగింది.

## వన్డే వరల్డ్ కప్: అఫ్ఘాన్‌కు అర్హత

### ఐర్లాండ్‌పై 3 వికెట్ల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌పై విజయం సాధించి అఫ్గానిస్థాన్ వన్డే ప్రపంచ కప్-2027కు అర్హత సాధించింది. వన్డే మ్యాచ్‌లో అఫ్గాన్ 3 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 46.3 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌట్ అయింది. గావిన్ హోయ్ 36 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కేడ్ కారనఇమచల్ 32, జై మూంద్రా 31తో పర్వాలేదనిపించారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్‌ఖాన్, గజన్‌ఫర్ చెరో 3 వికెట్లతో విజృంభించగా, యామిన్ అహ్మద్‌జయ్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం అఫ్గానిస్తాన్ 44.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ రహమనుల్లా గుర్బాజ్ 71 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించగా, చివర్లో రషీద్‌ఖాన్ 37 పరుగులతో నాటౌట్‌గా మెరుపు ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఐర్లాండ్ బౌలర్లలో గావిన్ హక్షయ్ 4 వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అఫ్గానిస్తాన్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది.

## స్మాల్‌క్యాప్ ఫండ్లలో రికార్డు స్థాయి పెట్టుబడులు..

### డెట్ ఫండ్లకు భారీగా నిధులు




**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాలలో పెట్టుబడులు గత జులైలో కొంత మందగించాయి. జూన్‌లో రూ.28,973 కోట్లుగా ఉన్న మొత్తం ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ ఇన్‌ఫ్లోస్ జులైలో 15 శాతం తగ్గి రూ.24,697 కోట్లకు చేరాయి. ఈక్విటీ ఫండ్ పెట్టుబడులు మొత్తం మీద తగ్గినప్ప టికీ, అన్ని విభాగాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించలేదు. స్మాల్‌క్యాప్ ఫండ్లు పెట్టుబడిదారులను విశేషంగా ఆకర్షించాయి. జులైలో ఈ పథకాల్లోకి రూ.7,767 కోట్ల తాజా పెట్టుబడులు వచ్చాయి. ఈ విభాగానికి ఒక నెలలో వచ్చిన అత్యధిక పెట్టుబడులు ఇవే కావడం విశేషం. జూన్‌తో పోలిస్తే స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి వచ్చిన పెట్టుబడులు 39 శాతం పెరిగాయి. దీంతో 11 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ విభాగాల్లో నెలవారీ వృద్ధి పరంగా స్మాల్‌క్యాప్ ఫండ్లు అగ్రస్థానంలో నిలిచాయి. మిడ్‌క్యాప్ ఫండ్లు రూ.6,192 కోట్ల ఇన్‌ఫ్లోతో రెండో స్థానంలో నిలిచాయి. ఫ్లెక్సీక్యాప్ ఫండ్లలోకి రూ.4,709 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మల్టీక్యాప్ ఫండ్లు కూడా జూలైలో సానుకూల ఇన్‌ఫ్లోలను నమోదు చేశాయి. ఈ రెండు విభాగాల్లో వరుసగా రూ.3,425 కోట్లు, రూ.3,227 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అయితే లార్జ్‌క్యాప్ ఫండ్ల నుంచి అత్యధికంగా రూ.1,321 కోట్లను ఇన్వెస్టర్లు ఉపసంహరించుకున్నారు. ఈఎల్ఎస్ఎస్ ఫండ్ల నుంచి రూ.959 కోట్ల ఔట్‌ఫ్లో నమోదైంది. డివిడెండ్‌యీల్డ్ ఫండ్లు, వ్యాల్యూ/కాంట్రా ఫండ్ల నుంచి కూడా వరుసగా రూ.169 కోట్లు, రూ.144 కోట్ల నిధులు బయటకు వెళ్లాయి. ఫోకస్డ్ ఫండ్లలోకి వచ్చిన పెట్టుబడులు గత నెలతో పోలిస్తే 43 శాతం తగ్గడం కూడా గమనార్హం. మరోవైపు మల్టీక్యాప్ ఫండ్లలో ఇన్‌ఫ్లోస్ 5 శాతం పెరగగా, స్మాల్‌క్యాప్ ఫండ్లు 39 శాతం వృద్ధితో డెట్ ఫండ్లలోకి ఏకంగా రూ.1.87 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు రెండు నెలల్లో కలిపి రూ.2.06 లక్షల కోట్ల ఔట్‌ఫ్లో నమోదైన నేపథ్యంలో జూలై గణాంకాలు భారీ రికవరీని సూచిస్తున్నాయి.

## వేదాంత కొత్త కంపెనీల్లోకి రూ.1,300 కోట్ల నిధులు!




**న్యూఢిల్లీ,ఆగస్టు 11:** వేదాంత గ్రూప్ నుంచి విడిపోయి కొత్తగా ఏర్పడిన నాలుగు కంపెనీలు వేదాంత అల్యూమినియం మెటల్, వేదాంత ఆయిల్ అండ్ గ్యాస్, వేదాంత ఐరన్ అండ్ స్టీల్, వేదాంత పవర్‌లు సెప్టెంబర్ 2026లో జరగనున్న ఎన్ఎస్ఇ సూచీల పునర్వ్యవస్థీ కరణతో భారీగా ప్రయోజనం పొందే అవకాశం ఉందని అంచనాలు వెలువడ్డాయి. ఈ నాలుగు కంపెనీల్లోకి కలిపి సుమారు రూ.1,300 కోట్ల వరకు నిధులు రావచ్చు.ఇది ముఖ్యంగా ఇండెక్స్ ఫండ్లు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు వంటి ఎన్ఎస్ఇ సూచీలను అనుసరించే పాసివ్ ఫండ్లపై ప్రభావం చూపనుంది. ఒక స్టాక్ సూచీలో చేరినప్పుడు, ఆ సూచీని అనుసరించే ఫండ్లు తమ పోర్ట్‌ఫోలియోలను సర్దుబాటు చేసి కొత్తగా చేరిన షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీంతో ఆయా కంపెనీల షేర్లకు అదనపు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. వేదాంత అల్యూమినియం మెటల్‌కే అత్యధిక వాటా దక్కనుంది. వేదాంత పవర్, వేదాంత ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలకు మాత్రం తక్కువ స్థాయిలో పాసివ్ ఫ్లోస్ ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే ఈ కంపెనీల షేర్లను కలిగిఉన్న ఇన్వెస్టర్లకు స్వల్పకాలంలో ఇది సానుకూల పరిణామంగా మారవచ్చు. సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి కొనుగోళ్లు పెరగడం వల్ల షేర్లలో లిక్విడిటీ మెరుగుపడటంతో పాటు ధరలకు కొంత మద్దతు లభించే అవకాశం ఉంది. వేదాంత గ్రూప్ డీమెర్జర్ తర్వాత ఈ కంపెనీలు ప్రత్యేక సంస్థలుగా ఏర్పడిన నేపథ్యంలో ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యత ఉంది. కొత్తగా పెట్టుబడి పెట్టాలనుకునే వారు కేవలం ఇండెక్స్ రీబ్యాలెన్సింగ్ ద్వారా వచ్చే అంచనా నిధుల ప్రవాహాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా, సూచీల రీబ్యాలెన్సింగ్ ఈ నాలుగు కొత్త వేదాంత కంపెనీల షేర్లకు డిమాండ్ పెంచే ఉత్ప్రేరకంగా పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ, ఇది షేర్ ధర పెరుగుదలకు పెట్టుబడి హామీ మాత్రం కాదని నిపుణులు చెబుతున్నారు.

## వార్ ఎఫెక్ట్... నష్టాల్లో ముగిసిన బెంచ్‌మార్క్ సూచీలు




**ముంబయి, ఆగస్టు 11:** ముడిచమురు ధరలు పెరగడం, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంపై ఆశలు సన్నగిల్లడంతో మళ్లీ భౌగోళిక రాజకీయ అనిశ్చితి నెలకొనడం దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపింది. మంగళవారం కీలక బెంచ్ మార్క్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. బ్యారెల్ ముడిచమురు ధర 90 డాలర్లకు చేరువ కావడంతో భారత్ దిగుమతి బిల్లు, ద్రవ్యోల్బణం, కంపెనీల లాభాల మార్జిన్లపై ఆందోళనలు పెరిగాయి. బలహీనమైన అంతర్జాతీయ మార్కెట్ సంకేతాలు కూడా దేశీయ మార్కెట్లపై ఒత్తిడి పెంచాయి. ఎఫ్ఎంసీజీ, మెటల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొనడంతో నిఫ్టీ ఒత్తిడికి లోనయింది.

ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 388.19 పాయింట్లు నష్టపోయి 78,154.25 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 112.10 పాయింట్లు శాతం తగ్గి 24,471.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో మహీంద్ర 1.62 శాతం, ఎయిర్‌టెల్ 1.43 శాతం,యాక్సిస్‌బ్యాంకు 1.40 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ దాదాపు మార్పు లేకుండా ముగియగా, బిఎస్ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.24 శాతం లాభపడింది. బిఎస్ఇలో మొత్తం 2,033 షేర్లు లాభపడగా, 2,279 షేర్లు నష్టపోయాయి. మరో 209 షేర్లలో ఎలాంటి మార్పు కనిపించలేదు. కమోడిటీ మార్కెట్లో అక్టోబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర 2.14 డాలర్లు పెరిగి బ్యారెల్‌కు 89.86 డాలర్లకు చేరింది.ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. గత సెషన్‌లో 95.3050 వద్ద ముగిసిన పాక్షిక కన్వర్టబుల్ రూపాయి,

మంగళవారం 95.4450 వద్ద ట్రేడైంది.ఎంసిఎక్స్‌లో అక్టోబర్ 5, 2026 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 0.50 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,53,869కు చేరాయి.మ్యాట్రిమోనీ డాట్‌కామ్ షేరు 10.34 శాతం ఎగిసింది. కోల్టేపాటిల్ షేరు 11.48 శాతం దూసుకెళ్లింది.ఇండ్ స్విఫ్ట్ ల్యాబ్స్ షేరు 20 శాతం లాభపడింది. త్రివేణి టర్బైన్స్ షేరు 5.63 శాతం పడిపోయింది.

కంపెనీ ఏకీకృత నికర లాభం 20.78 శాతం తగ్గి రూ.51.1 కోట్లకు చేరినట్లు ప్రకటించడంతో షేరుపై ఒత్తిడి నెలకొంది. వొడాఫోన్ ఐడియా షేరు 0.23 శాతం తగ్గింది. 202627 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టెలికాం సంస్థ ఏకీకృత సర్దుబాటు చేసిన నికర నష్టం రూ.5,361.99 కోట్లకు తగ్గింది.భారత్ ఫోర్జ్‌షేరు 2.01 శాతం నష్టపోయింది.ఫినోలెక్స్ కేబుల్స్ షేరు 14.64 శాతం పెరిగి ర్యాలీ తీసింది.

## మూడు బిలియన్ డాలర్ల నిధుల సమీకరణలో ఐదు బ్యాంకులు




**ముంబయి,ఆగస్టు 11:** భారతీయ ప్రైవేట్ బ్యాంకులు విదేశీ మార్కెట్ల నుంచి భారీగా నిధులు సమీకరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఐదు బ్యాంకులు సుమారు 3 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు డాలర్ బాండ్లు లేదా విదేశీ రుణాల జారీని పరిశీలిస్తున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ డాలర్ బాండ్ల జారీ ద్వారా గరిష్ఠంగా 1 బిలియన్ డాలర్లు సమీకరించాలని యోచిస్తోంది. మరో నాలుగు బ్యాంకులు ఫెడరల్‌బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఆర్బీఎల్ బ్యాంకు, యెస్ బ్యాంక్ ఒక్కొక్కటి 250 మిలియన్ డాలర్ల నుంచి 500 మిలియన్ డాలర్ల వరకు బాండ్లు లేదా రుణాల ద్వారా సమీకరించేందుకు పరిశీలిస్తున్నాయి. భారతీయ రూపాయిపై ఒత్తిడిని తగ్గించి, దేశంలోకి డాలర్ల ప్రవాహాన్ని పెంచేందుకు ఆర్బీఐ తీసుకుంటున్న చర్యలకు ప్రైవేట్ బ్యాంకుల తాజా విదేశీ నిధుల సమీకరణ ప్రణాళికలు ప్రత్యక్ష స్పందనగా నిపుణులు భావిస్తున్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు ఇది రెండో డాలర్ బాండ్ జారీ కానుంది.

ఈ యేడాది జూన్‌లో ఐదేళ్ల కాలపరిమితి కలిగిన డెట్ సేల్ ద్వారా బ్యాంక్ 750 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆర్‌బిఐ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గతంలో చేపట్టిన 750 మిలియన్ డాలర్ల బాండ్ జారీకి ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. కరెన్సీ మారకం రేటు, భవిష్యత్తులో రుణాల రీఫైనాన్సింగ్‌కు సంబంధించిన రిస్కులు ఉన్నాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.మరోవైపు, చమురు ధరలు అధికంగా ఉండటం, అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి కొనసాగుతున్న సమయంలో విదేశీ మారక ద్రవ్య లిక్విడిటీని పెంచి, రూపాయిపై ఒత్తిడిని తగ్గించేందుకే ఆర్‌బీఐ డాలర్ ఇన్‌ఫ్లోలను ప్రోత్సహిస్తోందని మరికొందరు విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గతంలో జారీ చేసిన 750 మిలియన్ డాలర్ల బాండ్ ఆర్‌బిఐ ప్రత్యేక స్వాప్ సదుపాయాన్ని వినియోగించిన తొలి బ్యాంకింగ్ లావాదేవీగా నిలిచింది. ఆర్‌బిఐ స్వాప్ సదుపాయం గడువు ముగిసిన తర్వాత హెడ్జింగ్ ఖర్చులు పెరిగితే విదేశీ కరెన్సీ రుణాలపై అదనపు భారం పడే అవకాశం ఉందని, కరెన్సీ మారకం రేటు, రీఫైనాన్సింగ్‌కు సంబంధించిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు విదేశీ రుణాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని వారు సూచిస్తున్నారు.

## భారత్‌లో కుటుంబ వ్యాపారాలు రూ.138 లక్షల కోట్లు

### నంబర్ వన్ స్థానంలో జిందాల్ కుటుంబం

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** భారత్‌లో కుటుంబ వ్యాపార సంస్థల విలువలు భారీగా పెరుగుతున్నాయి. దేశంలోని టాప్ 300 కుటుంబ వ్యాపారాల సంయుక్త విలువ 1.46 ట్రిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.138 లక్షల కోట్లు కు చేరుకుంది. 2026 బార్క్లేస్ ప్రైవేట్ క్లయింట్స్ హురున్ ఇండియా మోస్ట్ వాల్యూబుల్ ఫ్యామిలీ బిజినెస్ జాబితాలో భారీ పరిశ్రమలు, ఇంజినీరింగ్, తయారీ రంగాల్లోని కుటుంబ వ్యాపారాలు అత్యధికంగా విలువను సృష్టించగా టెక్నాలజీ, రియల్ ఎస్టేట్, వినియోగదారుల వ్యాపారాల విలువలు గత మూడేళ్లలో తగ్గినట్లు నివేదిక తెలిపింది.జిందాల్ కుటుంబం టాప్‌లో జెఎస్‌డబ్ల్యు స్టీల్ అధినేత జిందాల్ కుటుంబం అత్యధిక విలువను సృష్టించింది. గత మూడేళ్లలో రూ.3.3 లక్షల కోట్ల విలువను జోడించడంతో కుటుంబ వ్యాపారాల మొత్తం విలువ 70 శాతం పెరిగి రూ.8.02 లక్షల కోట్లకు చేరుకుంది. వేదాంతకు చెందిన అనిల్ అగర్వాల్ కుటుంబం రూ.3.03 లక్షల కోట్ల విలువను జోడించింది. కుటుంబ వ్యాపారాల మొత్తం విలువ రూ.4.45 లక్షల కోట్లకు చేరింది. వేదాంతను ఐదు వేర్వేరు లిస్టెడ్ సంస్థలుగా విభజించడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణమైంది. కుమార మంగళం బిర్లా కుటుంబం రూ.2.75 లక్షల కోట్ల విలువను జోడించింది. దీంతో ఆదిత్య బిర్లా గ్రూప్ వ్యాపారాల మొత్తం విలువ 51 శాతం పెరిగి రూ.8.14 లక్షల కోట్లకు చేరింది. మహీంద్రా కుటుంబం రూ.1.69 లక్షల కోట్ల విలువను జోడించగా, ఇది 49 శాతం వృద్ధి. దీంతో మొత్తం విలువ రూ.5.15 లక్షల కోట్లకు చేరుకుంది.నాదర్ కుటుంబానికి భారీ నష్టంకాగా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు చెందిన నాడార్ కుటుంబం మూడేళ్లలో రూ.1.39 లక్షల కోట్ల విలువ తగ్గి రూ.2.95 లక్షల కోట్లకు పడిపోయింది. డిఎల్ఎఫ్ రాజీవ్ సింగ్ కుటుంబం రూ.51,000 కోట్ల మేరవిలువ కోల్పోవడంతో మొత్తం విలువ రూ.1.53 లక్షల కోట్లకుపడిపోతే ఏసియన్‌పెయింట్స్ యజమానులు చోక్సీ, వకీల్ కుటుంబాలు రూ.23,000 కోట్లను కోల్పోయి రూ.2.48 లక్షల కోట్లకు చేరింది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ కుటుంబం రూ.19,300 కోట్ల విలువను కోల్పోయింది. అదానీ కుటుంబం విలువ రూ.19.6 లక్షల కోట్లు, సునీల్ భారతి మిట్టల్ కుటుంబం విలువ రూ.12.1 లక్షల కోట్లు, దిలీప్ సంఘ్వీ కుటుంబం విలువ రూ.4.55 లక్షల కోట్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14

# గుంటూరు వార్త



## చిలకలూరిపేట మండలంలో అనారోగ్యంతో జింక మృతి



చిలకలూరిపేట, **ఆగస్టు11 ప్రభాతవార్త :** చిలకలూరిపేట రూరల్ పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామ సమీపంలో పోలేరమ్మ గుడి ఎదురుగా ఉన్న పంట కాలువ పక్కన ఒక జింక మృతి చెందడం స్థానికంగా విషాదం నింపింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే అప్రమత్తమై ఘటనాస్థలికి చేరుకున్నారు. కోటప్పకొండ బీట్ ఆఫీసర్ కిరణ్ ఆధ్వర్యంలో అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించగా, పశువైద్యులు జింక మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. వైద్యుల ప్రాథమిక నిర్ధారణ ప్రకారం జింకకు ఎలాంటి బాహ్య గాయాలు లేవని, కేవలం అనారోగ్యంతోనే ఇది మృతి చెందిందని స్పష్టమైంది. ఈ సందర్భంగా అటవీ ప్రాంతం చుట్టుపక్కల ఎక్కడైనా వన్యప్రాణులు మృతి చెందినా లేదా గాయపడినా ప్రజలు వెంటనే తమకు సమాచారం అందించి, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని అటవీశాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**మంగళగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు

మంగళగిరి ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయాన్ని మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా



సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ముందస్తు జాగ్రత్తలతో అన్ని రకాల పరీక్షలు చేయించడం, ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అవసరమైన రోగులకు అన్ని రకాల వైద్య చికిత్సలు చేయిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని అన్ని విధాల పరిరక్షించడమే తమ ప్రభుత్వ భాధ్యతగా భావిస్తున్నామని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తమ సంఘ బీసీ నాయకులతో కలిసి మంత్రికి పూలమాలలతో శాలువాలు కప్పి బొకేల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన బీసీలకు ఎన్నికల వాగ్దానాలుగా ప్రత్యేక రక్షణ చట్టం వెంటనే అమలు జరపాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి బీసీకి సామాజిక వృద్ధాప్య పెన్షన్లు అందించాలని, స్త్రీ నిధిగా ప్రతి మహిళకు రూ:1500 లు అందించాలని కోరారు. అలాగే చట్టసభలు, స్థానిక సంస్థలలో వరుసగా 33,34 శాతాల రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరిపించాలన్నారు. చట్టసభల మహిళా రిజర్వేషన్లలో బీసి మహిళలకు ఉప కోటా ఉండేలా కృషి చేయాలన్నారు. శంకరరావు కోరిన బీసీల డిమాండ్ల పై స్పందించిన మంత్రి సత్య కుమార్ తప్పనిసరిగా బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అనేక దశాబ్దాలుగా బీసీల సమస్యలపై గల్లీ నుండి ఢిల్లీ వరకు అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నందుకు బీసీ సమాజం తరపున ధన్యవాదాలన్నారు. ప్రజలందరితో పాటు అణగారిన బీసీల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంరక్షి ంచేందుకు తోడ్పడతానన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఏపీ ఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, జిల్లా యువజన నాయకులు ఆలా శివాజీ, పట్టణ అధ్యక్షురాలు జి జయలక్ష్మి, సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్ పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## మైనర్ బాలికని వేధించిన యువకుడు అరెస్ట్

**తెనాలి ఆగస్ట్ 11(ప్రభాతవార్త):** తెనాలి మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన సయ్యద్ మహాబూబ్ బాష అనే యువకుడు,అదే గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను వెంబడిస్తూ, ఇబ్బంది పెడుతూ ఉన్నందున బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై తెనాలి టూటౌన్ పోలీసు స్టేషన్ నందు పోక్సో కేసు నమోదు చేసి, అరెస్టు చేసి కోర్టు వారి ముందు హాజరు పరచగా, కోర్టు అతనికి పద్నాలుగు రిజుల రిమాండ్ విధించడమైనది.తెనాలి పట్టణంలో మహిళల పై, మైనర్ బాలికల పై ఎటువంటి అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగిన పోలీసు వారు వెంటనే స్పందించి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటారని పత్రికాపూర్వకంగా తెలియచేయడమైనది. ముద్దాయిని తెనాలి డీఎస్పీ బి.జనార్దన రావు అధ్వర్యంలో,టూ టౌన్ సీఐ డి.రవీంద్ర బాబు పర్యవేక్షణలో,ఎస్సై రాజ్యలక్ష్మి ముద్దాయిని అరెస్టు చేయడం జరిగినది.



## న్యాయవాది పై దాడిచేసిన ఎంపీపీతో సహా నలుగురు అరెస్టు

**తెనాలి ఆగస్టు11(ప్రభాతవార్త):** తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్టెవరం గ్రామంలో జరిగిన దాడి ఘటనకు సంబంధించి తెనాలి మండల ఎంపీపీ తో పాటు ముగ్గురు వ్యక్తులను, రూరల్ పోలీసులు పోలీసులు అరెస్ట్ చేశారు.



వివరాల్లోకి వెళితే, ఆదివారం మధ్యాహ్నం 1.00 గంట సమయంలో కట్టెవరం గ్రామంలోని అయ్యప్పస్వామి గుడి వద్దకు వెళ్ళే సీసీ రోడ్డులో ద్విచక్ర వాహనాల ప్రయాణం విషయంలో, న్యాయవాది షేక్ ఖాదర్ హుస్సేన్ మరియు ప్రస్తుత తెనాలి మండల ఎంపీపీ ధర్మరాజులు చెన్నకేశవులు (చెన్నయ్య)మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం చెన్నయ్య తన అనుచరులకు ఫోన్ చేసి పిలిపించగా, సుమారు 50 మంది వ్యక్తులు షేక్ ఖాదర్ హుస్సేన్ నివాసానికి చేరుకున్నారు. నిందితులు ఇంటిలోకి ప్రవేశించి తలుపులు, కిటికీలు, ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. కుటుంబ సభ్యులపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. షేక్ ఖాదర్ హుస్సేన్ మరియు కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించి, గది తలుపులు పగలగొట్టేందుకు ప్రయత్నించారు. నిందితులు "నీవు లాయర్ అయితే ఎవడికి గొప్పరా" అంటూ దూషించి, పెట్రోల్ తెప్పించి తగలబెడతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. చెన్నయ్య కట్టేవరం నుండి టెంటు, కుర్చీలు ఆటోలో తెప్పించి ఇంటి బయట కాపు కాసినట్లు పోలీసులు తెలిపారు. తర్వాత షేక్ ఖాదర్ హుస్సేన్ మిత్రులు అయిన లాయర్లు రావడంతో నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు సోమవారం సాయంత్రం బుర్రిపాలెం రోడ్డులో మధ్యవర్తుల సమక్షంలో తెనాలి రూరల్ ఎస్సై కె. ఆనంద్ ఈ నలుగురిని అరెస్ట్ చేశారు.నిందితులు ధర్మరాజులు చెన్నకేశవులు,కొంటి అంకమ్మ రావు,సొంటి సాయి కుమార్,మదీర కోటేశ్వరరావు లను అరెస్ట్ చేశారు.పోలీసుల విచారణలో ఇప్పటి వరకు మొత్తం 17 మంది ముద్దాయిలను గుర్తించినట్లు, మరికొందరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ,ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, ఏవైనా వివాదాలు వస్తే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెనాలి రూరల్ పోలీసులు సూచించారు.

## ఛోరీలకు పాల్పడుతున్న ఇరువురు మహిళలు అరెస్ట్

### -వివరాలు వెల్లడించిన రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య

**పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త:** ఛోరీలకు పాల్పడుతున్న ఇరువురు మహిళలను అరెస్టు చేసిన సంఘటన మంగళవారం జరిగింది. పొన్నూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.కృష్ణయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేబ్రోలు మండలం సంగం జాగర్లమూడి గ్రామానికి చెందిన వెలగపూడి సాయిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. వెలగపూడి సాయిబాబు చేబ్రోలు మండల పరిధిలోని గరువుపాలెం గ్రామ పరిధిలో వికె ఇంజనీర్స్ షాపు నిర్వహిస్తూ శానిటరీ వస్తువులను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతి ఉదయం 9.30గంటలకు వచ్చి సాయంత్రం 6.30గంటలకు షాపు మూసేసి వెళ్తుంటారు. ఈ ఏడాది మార్చి 14వ తేదీన రాత్రి 11గంటల సమయంలో ఛోరీకి పాల్పడ్డారు. ఛోరీ జరిగిన విషయాన్ని సాయిబాబు చేబ్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టారు పోలీసులు వివిధ మార్గాల ద్వారా, వివిధ కోణాలలో విచారణ చేశక పల్నాడు జిల్లా, చిలకలూరిపేటకు చెందిన దార్ల తిరుపతమ్మ, ఏలూరు జిల్లా, తాడేపల్లి గూడెంకు చెందిన మింగి మేరమ్మలుగా గుర్తించడంతో నిందితులను మంగళవారం మధ్యాహ్నం నారాకోడూరు గ్రామ పరిధిలోని గజవల్లి స్పిన్నింగ్ మిల్లు దగ్గర్లో అనుమానాస్పదంగా కాగితాలు ఏరుకొంటూ పోలీసుల కంట పడ్డారు. చేబ్రోలు ఎస్సై పి.వీరనారాయణ తన సిబ్బందితో వెంబడించి ఇరువురు మహిళలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి త్రీ ఇన్ వన్ వాల్ మిక్సర్ ట్యాప్‌లు-3, కన్సీల్డ్ ఫ్లష్ వాల్స్-3,బేసిన్ మిక్సర్ పిల్లర్ ట్యాప్స్-1, షార్ట్ బాడీ ట్యాప్-1, టాల్ పిల్లర్ బేసిన్ మిక్సర్-1తోపాటు రూ.1.50లక్షల నగదును స్వాధీనం చేసుకొన్నారు. గతంలో ఈ ఇరువురి మహిళలపై పెదకాకాని, లాలాపేట, గుడివాడ, బందరు పోలీస్ స్టేషన్లలో కూడా ఇత్తడి సామాన్లు, వైర్లు దొంగిలించినట్లు పలు చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. జైలుకు వెళ్ళి బెయిల్‌పై వచ్చి మళ్ళీ ఇలాంటి నేరాలకు పాల్పడుతుంటారని చెప్పారు. కేసును ఛేధించిన పోలీసులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, తెనాలి డిఎస్పీ జనార్ధనరావు అభినందించారు.



## ఏపీలో తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి నూతన శకం

**నరసరావుపేట టౌన్, ఆగస్టు11 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రసవానంతర తల్లి, శిశువుల సురక్షిత రవాణాకు కొత్త అధ్యాయం ప్రారంభమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు లతో

### -ఆధునిక తల్లి బిడ్డఎక్స్‌ప్రెస్ వాహనాల ప్రారంభం

### -పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ కృత్తికా శుక్లా, ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

కలిసి తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఆధునిక వాహనాలను ప్రారంభించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్,ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రూపొందించిన ఈ వాహనాలు దేశంలోనే తొలిసారి అత్యాధునిక భద్రతా సౌకర్యాలతో కూడినవని తెలిపారు. మొత్తం 500 వాహనాలను ప్రభుత్వం సమకూర్చుతోందన్నారు.తొలి దశలో 300 వాహనాలను రోడ్డెక్కించగా మిగిలిన 200 వాహనాలను రెండు నెలల్లోపు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. జిల్లాల్లో నమోదవుతున్న ప్రసవాల సంఖ్య ఆధారంగా వాహనాలను శాస్త్రీయంగా కేటాయించడం జరిగిందని వారు వివరించారు. కొత్త వాహనాలలో ఎయిర్ కండిషన్డ్ ఎస్‌యూవీ/ఎంయూవీ తరహాలో



ఉన్నాయన్నారు. ప్రయాణికుల భద్రతకు ఆరు ఎయిర్‌బ్యాగులు, వెనుక సీట్ బెల్టులు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్‌పీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, 80 కిమీ/గంట వేగం దాటితే స్పీడ్ అలర్ట్ వ్యవస్థ వంటి సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కడానికి ప్రత్యేక ఫుట్‌రెస్టులు, హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాహనంలోనే ఎస్‌ఓఎస్ బటన్ ఉందని . ఏదైనా సమస్య వస్తే నొక్కగానే సమాచారం నేరుగా 102 కాల్ సెంటర్‌కు చేరుతుందని తెలియజేశారు.లైవ్ జీపీఎస్ ట్రాకింగ్ (ఏఐఎస్140 ప్రమాణాలు, జీపీఎస్, నావిక్ డ్యూయల్ సాటిలైట్), డ్యూయల్ సిమ్ 4జీ కనెక్టివిటీ, ఆఫ్‌లైన్ డేటా స్టోరేజ్, బ్యాకప్ బ్యాటరీ, మొబైల్ ఛార్జింగ్ పోర్టులు, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి సౌకర్యాలు ఉన్నాయని వివరించారు.నవజాత శిశువులకు అనుకూలమైన ఉష్ణోగ్రత నియంత్రణ ఏసీ వసతి కూడా కల్పించారు. ప్రయాణ సమయంలో వాహనంలోని ఆడియో సిస్టమ్

### మంత్రి సత్య కుమార్

ద్వారా తల్లిపాలు, నవజాత సంరక్షణ, పోషణ, టీకాలు, ప్రసవానంతర జాగ్రత్తలపై ప్రభుత్వ సూచనలు నిరంతరం వినిపిస్తాయని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, శిశువుకు మాత్రమే ఈ డ్రాప్‌బ్యాక్ సేవ ఉచితం. తల్లి, బిడ్డతో పాటు ఇద్దరు అటెండెంట్లు ప్రయాణించవచ్చు. హైరిస్క్ గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైనవారికి ప్రత్యేక పికప్, డ్రాప్ బ్యాక్ సేవలు అందుతాయని తెలియజేశారు.రాష్ట్రంలో ఏ ఫోన్ నుంచైనా టోల్ ఫ్రీ 102కు కాల్ చేస్తే సరిపోతుంది. 202627కి రూ.37.40 కోట్ల బడ్జెట్ కేటాయించారు. మాతా, శిశు మరణాలు తగ్గించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, హైరిస్క్ గర్భిణులకు సకాలంలో రవాణా అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి సత్య కుమార్,ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబులు వివరించారు. తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రాధాన్యత రాష్ట్రంలోని వేలాది కుటుంబాలకు ఊరటగా నిలుస్తుందని మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలియజేశారు. తోలుత వాహనాలు జిల్లా కలెక్టర్ తో కలిసి వారు ప్రారంభించారు. జిల్లా ఆసుపత్రిని పరిశీలించారు. కార్య క్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ సతీష్, తెలుగుదేశం,బిజెపి నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు .

## నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పన పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### -కమిషనర్ కే. మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 11 (ప్రభాతవార్త ) :** త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై క్షేత్ర స్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్ తో కలిసి కబాడీగూడెం, సంగడిగుంట, ఆనందపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి, త్రాగునీటి సరఫరా, డ్రైన్ల నిర్మాణం, పారిశుధ్య పనులపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కబాడీగూడెంలో పెండింగ్ లో ఉన్న మేజర్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టాలని, తద్వారా షుమారు 6 వార్డ్ ల ప్రజలు మురుగునీటి ముంపు నుండి బయటపడతారని శాసన సభ్యులు నసీర్ అహ్మద్ తెలియచేయగా, కమిషనర్ పరిశీలించి, మేజర్ డ్రైన్ నిర్మాణంకు వెంటనే మార్కింగ్



చేపట్టాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. మార్కింగ్ మేరకు డ్రైన్ నిర్మాణంకు చర్యలు, త్రాగునీటి సరఫరాలో సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం నగరానికి త్రాగునీటి సరఫరా జరిగే ప్రకాశం బ్యారేజిలోకి పులిచింతల నుండి నీరు వస్తున్నందున, నీటి సరఫరా సమయంలో తగు మోతాదులో క్లోరిన్ ఉండేలా హెడ్ వాటర్ వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు, క్షేత్ర స్థాయిలో శ్యాంపిల్స్ తీసి సిఎంఎం యాప్ లో అప్ లోడ్ చేయాలని ఎమినిటి కార్యదర్శులును ఆదేశించారు. పిచ్చి మొక్కలు పెరిగిన ఖాళీ స్థలాలు సంబందిత యజమానులు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, స్పందించని వాటిని జిఎంసి ప్రజారోగ్య విభాగం శుభ్రం చేసి, జిఎంసి బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సిల్ట్ ని వెంటనే తరలించాలన్నారు. సంగడి గుంట మెయిన్ రోడ్ డ్రైన్ పై నిర్మాణాలు తొలగించాలని ఏసిపీని ఆదేశించారు. అలాగే రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి ఉండడానికి వీలు లేదని, నిర్మాణదారులు రోడ్లపై వేస్తే తొలగించాలని ప్లానింగ్ కార్యదర్శులకు స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న బోర్లు మరమత్తు చేయాలని ప్రజలు కోరగా వాటిని 2 రోజుల్లోగా చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్ 11, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల బృందం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంకు 22వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిభిరం వద్దకు అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు చేరుకున్నారు. ఈ సందర్భంలో పలు నినాదాలు చేశారు. న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ విధానంలో విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినదించారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 జూన్‌లో ఇచ్చిన జీఓ ఎంఎస్.నెం.20ను రద్దుచేయాలని కోరారు. జీఓ ఎంఎస్ నెం.46, జిఓ ఎంఎస్ నెం.14ల ప్రకారం తమకు యూజిసి పే స్కేల్స్ అమలు చేయాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని నినాదాలు చేశారు. గత 15-20 ఏళ్ళుగా వర్సిటీలో విధులు నిర్వహిస్తున్న తమకు న్యాయం చేసిన తరువాతే రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, న్యాయమైన మాడిమాండ్‌లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలని కోరారు. మా సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళి మీవంతు కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. వినతిపత్రం అందించిన వారిలో వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.తిరుమలరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.రవి, డాక్టర్ డి.చంద్రమౌళి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ కృష్ణ, ఇసి మెంబర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, తదితరులు ఉన్నారు.

## డిమాండ్ల సాధనకు జూడా సమరభేరి...

### -న్యాయబద్ధమైన డిమాండ్లపై ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్...

### - నేటి నుంచి రెండో దశ సమ్మెకు సిద్ధం..

### -అత్యవసర వైద్యం, అత్యవసర చికిత్స విభాగం, శస్త్రచికిత్సలకు మినహాయింపు...

**గుంటూరు మెడికల్ , ఆగస్టు 11: (ప్రభాత వార్త )**

పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యుల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె తొలిదశ మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో వైద్య విద్యార్థులు, జూనియర్ వైద్యులు



మంగళవారం ఆందోళనకు దిగారు. గుంటూరు వైద్య కళాశాలలో శిక్షణ వైద్యులు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, సూపర్ స్పెషాలిటీ పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, సీనియర్ రెసిడెంట్లు, గుంటూరు వైద్య కళాశాల జూడా సభ్యులతో కలిసి గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ కార్యాలయం సమీపంలో ఉదయం 9 గంటలకు సమావేశమయ్యారు. మధ్యాహ్నం 1 గంట వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల అవసరాలు, ఆసుపత్రి వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.సమ్మె తొలిదశలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పొరుగు సేవలు, ఇతర అత్యవసరం కాని వైద్య సేవలను నిలిపివేశారు. అయితే అత్యవసర వైద్య సేవలు, అత్యవసర చికిత్స విభాగం, అత్యవసర శస్త్రచికిత్సలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగాయి. దీంతో తక్షణ వైద్య చికిత్స అవసరమైన రోగులకు నిరంతర వైద్య సేవలు అందించారు.ప్రభుత్వంతో చర్చలు, సంప్రదింపులకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఏపీ జూడా ప్రతినిధులు తెలిపారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వం నుంచి పరస్పరం అంగీకరించిన లిఖితపూర్వక హామీ లభిస్తే సమ్మెను విరమించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

తదుపరి చర్చల్లో భాగంగా ఏపీ జూడా ప్రతినిధులు మంగళవారం మరోసారి ఆరోగ్య శాఖ కార్యదర్శి, వైద్య విద్య సంచాలకులతో



సమావేశం కానున్నారు. ఈ చర్చల ద్వారా సానుకూల ఫలితం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**నేటి నుంచి రెండో దశ**

చర్చల ద్వారా సంతృప్తికరమైన పరిష్కారం లభించకపోతే నేటి నుంచి 15వ తేదీ వరకు సమ్మె రెండో దశ కొనసాగుతుందని ఏపీ జూడా ప్రకటించింది. ఈ దశలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పొరుగు సేవలు, అంతర్గత రోగుల సేవలు, ఇతర అత్యవసరం కాని వైద్య సేవలను నిలిపివేయనున్నారు. అత్యవసర వైద్య సేవలు, అత్యవసర చికిత్స విభాగం, అత్యవసర శస్త్రచికిత్సలకు మాత్రం ఎలాంటి అంతరాయం ఉండదని స్పష్టం చేశారు.అత్యవసర, కీలకమైన వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆందోళనను శాంతియుతంగా, బాధ్యతాయుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగిస్తామని ఏపీ జూడా ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని వీలైనంత త్వరగా అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు

**గుంటూరు,ఆగస్టు 11: (ప్రభాతవార్త ) :** ఈ నెల 12 బుధవారం నుండి యోనెక్స్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ 2026 రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల బాలికల జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఒంగోలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగుతాయని ప్రకాశంజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి కార్యదర్శి పి.విజయ కృష్ణా,లార్డ్ కృష్ణా బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ ఒక ప్రకటన తెలియజేశారు.ఒంగోలు హైదరి క్లబ్ లో జరిగిన ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు పోటీల నిర్వహణ నిర్ణయం తీసుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి,కార్యదర్శి పి.విజయ కృష్ణా తెలిపారు. లార్డ్ కృష్ణా బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా బుధవారం నుండి అండర్ 19 బాల బాలికలు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్నట్టు తెలిపారు. ఇందుకుగాను. ఈనెల 12 బుధవారం క్వాలిఫైయింగ్ మ్యాచులు, 13 నుంచి మెయిన్ డ్రా, 16న ఫైనల్ పోటీలు జరుగుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు.నాలుగు రోజులు జరిగే పోటీలలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మరియు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఇ.సి.మెంబర్ ఎమ్.రఘుబాబు పోటీలకు ఆర్గానై జింగ్ సెక్రటరీ గా వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు. అంతే కాకుండా ప్రకాశం జిల్లాకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధులు,ప్రముఖులు హాజరవు వుతారని తెలిపారు.



## సర్వాంగ సుందరంగా సీడ్‌యాక్సెస్‌రోడ్డు

### 26 రకాల మొక్కలతో సుందరీకరణ

రాజధాని అమరావతి ప్రధాన మార్గమైన సీడ్ యాక్సెస్‌రోడ్డును ప్రారంభోత్సవానికి అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తోంది. ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదు ఈ రహదారిని సీఎం చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించనున్న తరుణంలో వివిధ రకాల అందమైన మొక్కలు, చెట్లను ఏడీసీ సీఎండీ శ్రీమతి డి.లక్షీ మ్మపార్థసారథి వారి ఆదేశాలను పాటిస్తూ గ్రీనరీ విభాగం అధికారులు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో కడియం ప్రత్యేకంగా నర్సరీల నుంచి తీసుకువచ్చిన గోల్డెన్ నీమ్, ఫ్లుమేరియా రుబ్రా ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి. వీటిని ఉండవల్లిలోని స్టీల్ బ్రిడ్జి దగ్గర నుంచి గుంటూరు ఛానెల్, కొండవీటివాగులపై నిర్మిస్తున్న మేజర్ స్టీల్ బ్రిడ్జి వరకు రహదారి మధ్యలో నాటుతున్నారు. అంతేకాకుండా ఉండవల్లి వద్ద బకింగ్‌హాం కెనాల్‌కు ఇరువైపులా ఉన్న రోటరీ భాగాలలో మరో 21 రకాల మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో మంచి ఆక్సిజన్‌తో పాటు చక్కటి నీడనిచ్చే స్టెర్క్యూలియా అలాటా, స్పైడర్ లిల్లీ,జెఫిరాంథస్ (వర్షపు), లిల్లీ సింగోనియం, నల్ల ఫౌంటెన్ గడ్డి, ల్యాకోఫిల్లమ్, సాంగ్ ఆఫ్ ఇండియా,



క్రాసాండ్రా, రుసెలియా రెడ్, ఫెర్న్‌లు, టెకోమా కాపెన్సిస్ న్యూ పింక్, అల్పినయా, టెకోమా కాపెన్సిస్ (ఆరెంజ్), కలాథియా, బాటిల్ బ్రష్ డ్వార్ఫ్, చైనా డాల్, క్లూసియా రోసియా, జాట్రోఫా రెడ్, హెలికోనియా రెడ్, య్లాంగ్ య్లాంగ్, ఫ్లోరిడా ఫిడిల్ వుడ్, బ్లాక్ లోకస్ట్ వంటి అధునాతనమైన మొక్కలను రోటరీలో వేస్తున్నారు. కెనాల్‌కు ఇరువైపులా ల్యాండ్ స్కేపింగ్ చేయించి పచ్చటి గ్రాస్‌వేసి వాటి మధ్య మొక్కలు వేస్తున్నారు.ఇవే కాకుండా అనంతవరంలోని ఏడీసీ ట్రాన్స్‌లొకేషన్‌లో సంరక్షి స్తున్న బహుళ వృక్షాలను భారీ క్రేన్ల సహాయంతో బ్యూటిఫికేషన్ చేస్తున్నారు. గ్రీనరీ ఏర్పాట్లతో ఈ ప్రాంతం ముచ్చటగొల్పుతుంది

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు..
## రైతాంగానికి తీవ్ర నష్టం

**యడ్లపాడు, అగస్టు 11, ప్రభాతవార్త :** అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశ రైతాంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజాశక్తి డిప్యూటీ ఎడిటర్ వి రాంభూపాల్ అన్నారు. యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ పోపూరి రామారావు 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన స్మారకోపన్యాసంలో ఆయన మాట్లాడారు. అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు–భారత రైతాంగంపై ప్రభావం" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ.. ఒప్పందాలు అమల్లోకి వస్తే అమెరికా నుంచి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులతో పాటు పాలు, పాల ఉత్పత్తులు భారీగా భారత మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వ.. భారీగా సబ్సిడీలు అందిస్తుండగా, భారతదేశంలో వ్యవసాయ రంగానికి అందుతున్న ప్రభుత్వ సహాయం తక్కువగా ఉందని పేర్కొన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు తక్కువ ఉత్పత్తి వ్యయంతో మార్కెట్‌లోకి వస్తే, దేశీయ రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు మార్కెట్ సమస్య ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.


ప్రసంగిస్తున్న ప్రజాశక్తి డిప్యూటీ ఎడిటర్ వి రాంభూపాల్

భారత వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా అధిక పన్నులు విధిస్తే దేశం నుంచి జరిగే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు తగ్గే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న దిగుమతి సుంకాలను తగ్గించడం లేదా తొలగించడం జరిగితే అమెరికా ఉత్పత్తులు భారత మార్కెట్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని రాంభూపాల్ అన్నారు. ఇప్పటికే అనేక పంటలకు కనీస మద్దతు ధర లభించక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగితే రైతులపై మరింత భారం పడుతుందని పేర్కొన్నారు. పాడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, దేశీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, విదేశీ మార్కెట్‌లో ఎగుమతులకు అవకాశాలు లేకపోతే వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. దేశ వ్యవసాయాన్ని, రైతాంగాన్ని రక్షించేందుకు రైతు సంఘాలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న సభకు రైతులు, ప్రజాస్వామ్యవాదులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. తొలుత పోపూరి విజ్ఞాన కేంద్ర అవరణలో ఉన్న కామ్రేడ్ పోపూరి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు వై రాధాకృష్ణ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఎపూరి గోపాలరావు, సిపిఎమ్ నాయకులు అలోకం పెద్దబ్బయ్య, నూతలపాటి కాళిదాసు ముత్తవరపు రామారావు, ముత్తవరపు పద్మారావు, నారాయణ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ సిహెచ్ సృజన తదితర రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్ష

**యడ్లపాడు, అగస్టు 11, ప్రభాతవార్త :** మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వంకాయలపాడు గ్రామంలోని జెడ్‌పీ పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. ఐసిడిఎస్ ధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వెంకట రమణ, అరుణ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కె సాయిబాబు, యడ్లపాడు మండల ఇన్‌చార్జి రాజేష్, పల్నాడు జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు వీరారెడ్డి, రాజు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. పిల్లల్లో జరిగే వివిధ అభివృద్ధి దశలను గుర్తించడం, వారి వయస్సుకు అనుగుణంగా వివిధ ఆటలు, విద్యా కార్యక్రమాలు, యాక్టివిటీస్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలను శిక్షకులు వివ రించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో యడ్లపాడు మండలానికి చెందిన అంగన్‌వాడీ కార యకర్తలు పాల్గొంటున్నారు.


శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులు

## ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేసుకునేందుకు అవకాశం

**యడ్లపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితాలో నమోదైన చిన్నచిన్న తప్పులను సరిచేసుకునేందుకు చర్యలు చేపట్టామని తహాశీల్దార్ విజయశ్రీ మంగళవారం తెలిపారు. ఓటర్ల జాబితాలో పేరు, స్పెల్లింగ్, తండ్రి లేదా భర్త పేరు, నివాస చిరునామా, ఫొటో తదితర వివరాల్లో ఉన్న లోపాలను ఎనామలీస్ కింద గుర్తించి, ఆయా ఓటర్లకు నోటీసులు జారీ చేయటం జరిగిందని, ఎనామలీస్ కింద నోటీసులు అందుకున్న ఓటర్లు నోటీసులో పేర్కొన్న తేదీ, సమయం, వెన్యూ వద్ద స్వయంగా హాజరై, తమ వివరాలను సరిచేసుకునేందుకు అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత ఓటరే స్వయంగా హాజరై ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని, కుటుంబ సభ్యులు, బంధువులు లేదా ఇతరులు వారి తరఫున హాజరుకావడం అనుమతించబడదని స్పష్టం చేశారు. నోటీసులో ఏ వివరాలను సరిచేయాల్సిందిగా పేర్కొన్నారో, వాటికి సంబంధించిన సరైన ఆధారాలను తీసుకువస్తే ఓటరు వివరాలను సరిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా నో మ్యాపింగ్ కింద సుమారు 1,600 మంది ఓటర్లు ఉన్నారని, వీరంతా స్వయంగా హాజరై మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ ఆగస్టు 13 నుంచి గ్రామాల వారీగా ప్రారంభమై, సెప్టెంబర్ 3వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. నోటీసులో పేర్కొన్న సమయంలో హాజరుకాని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. సుమారు వారం రోజుల తర్వాత మరోసారి నోటీసు జారీ చేసి, హాజరై తమ వివరాలను సరిచేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మొత్తంగా 7,839 నోటీసులు జారీ కాగా, అందులో సుమారు 1,600 నో మ్యాపింగ్ కేసులు ఉన్నాయని, మిగిలినవి ఎనామలీస్ కింద ఉన్నాయని అధికారులు వివరించారు. ఓటర్ల జాబితాలో ఉన్న చిన్నచిన్న తప్పులను ఇప్పుడే సరిచేసుకుంటే భవిష్యత్తులో ఓటు వేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని తెలిపారు. ఓటు పోతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే భవిష్యత్తులో ధ్రువపత్రాలు చూపించాల్సిన పరిస్థితుల్లో ఇబ్బందులు రాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.


తహాశీల్దార్ జె.విజయక్ష్మీ

## డివిజన్ కేంద్రానికి వెళ్లాలంటే నరకమే..!

### ప్రైవేటు వాహనాలలో ప్రయాణం.. జేబులకు చిల్లులు

**కారంపూడిఆగస్టు 11, ప్రభాతవార్త ::** కారంపూడి ఏ చిన్న పాటి పని ఉన్న ప్రజలు డివిజన్ కేంద్రానికి వెళ్తున్నారు. డివిజన్ కేంద్రమైన గురజాలలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, ట్రెజరీ తదితర కార్యాలయాలు ఉన్నాయి. కార్యాలయాలకు వెళ్లాలంటే నరకంగా మారి ంది. గతంలో రెండు ప్రైవే టు బస్సులను నడిపేవారు. వాటిని తొలగించిన తర్వాత రెండు ఆర్టీసీ బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. గురజాల.,... కారంపూడి, కారంపూడి.... గురజాల బస్సు నడిపేవారు. ప్రైవేటు వాహనాలు ఎక్కువ కావడంతో ఆర్టీసీ అధికారులు గతి పది సంవత్సరాల నుండి నిలుపుదల చేశారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఆసరాగా చేసుకున్న ఆటోలు పరిమితిని మించి లోడుతో, సుమారు యాభై రూపాయల వరకు ప్రయాణికుల వద్ద నుండి వసూలు చేస్తున్నారు. ఆటోలో పదిమంది ఉంటేనే నడపడం జరుగుతుందని ఆటో డ్రైవర్లు కరాకండిగా చెప్తున్నారు. గత్యంతరం లేని ప్రయాణికులు ఆటోల కోసం ఎదురుచూసి, అధిక డబ్బులతో ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది. డివిజన్ కేంద్రంలో అన్ని హంగులు ఉన్న ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇటీవల కాలంలో ఆటో డ్రైవర్ల మధ్య కూడా వివాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తుంది. కారంపూడి నుండి బయలుదేరిన ఆటో మిరియాల వరకు వెళ్లి అక్కడనుండి గురజాల ఆటోలు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని అయినా ఆర్టీసీ అధికారులు కారంపూడి నుండి డివిజన్ కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.




# జీతాలు చెల్లించకుంటే బ్రతికేది ఎలా..!

**కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్యం**
**సమ్మెకు సై అంటున్న కార్మికులు**
**సమ్మె నోటీసును అధికారులకు**
**అందజేసిన పారిశుద్ధ్య కార్మికులు**
**ఆగస్టు 15 నుండి నిరవధిక సమ్మె**





**కారంపూడి, అగస్టు 11, ప్రభాతవార్త :** కారంపూడిమేజర్ గ్రామపంచాయతీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న పరిస్థితి కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని పలు వీధులలో మురికి కాలువల పూడిక తీయించి, రోడ్లు శుభ్రం చేసి, వీధిలైట్లు బాగు చేసి, నీటిని సమయానికి అందిస్తున్న కార్మికుల జీతాలు చెల్లిం పులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పరిస్థితి కార్మికులు ఆరోపిస్తున్నారు. గత 16 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం విలేకరులకు తెలిపారు. సమ్మె నోటీసును డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఆగస్టు 15వ తేదీ నాట కి పూర్తిస్థాయి జీతాలు చెల్లించుకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని కార్మికుల తెలిపారు. చాలీ, చాలని వేతనాలతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం వేతనాలు చెల్లింపులో మోనం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వేతనాల చెల్లింపు పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని స్పందించిన ఆమె వేతనాలు చెల్లింపును తక్షణమే చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అధికారుల ఆదేశాలను కూడా మండల స్థాయి అధిక ారులు ధిక్కరిస్తున్నారని తెలుస్తుంది. జిల్లా పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ సిబ్బందిని విచారించారు. తక్షణమే జీతాలు చెల్లింపుకు పరిస్థితి కార్మికులకు బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించి వారి ఖాతాలో నగదు జమ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. నెలరోజులు గడుస్తున్న ఇప్పటికీ జీతాలు చెల్లింపులో అధికారులు మోనంగా ఉన్నట్లు తెలుస్తుంది. పంచాయతీరాజ్ కమిషనర్ నుండి ఆదేశాలు రాలేదని అధికారులు సాకు చెబుతూ మూడు నెలల వేతనాలు ఇస్తామంటూ తెలిపారని కార్మికులు అంటున్నారు. మిగిలిన 13 నెలల వేతనాలు ఎలా వస్తాయి అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. తక్షణమే జీతాలు చెల్లించుకుంటే సమ్మెకు సై అంటూ కార్మికులు భీష్మించారు. కారంపూడి మేజర్ పంచాయతీలో 20 మంది పారిశుద్ధ కార్మికులు, ఒకరు ఎలక్ట్రిషన్, ఒకరు ఫిట్టర్, ఒక మెకానిక్, ఇద్దరూ ట్ర న్న కాల్, పంపు వాచ్మెన్, రిక్షా డ్రైవర్ మొత్తం 27 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వేతనాలను తక్షణమే చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారి కోరుతున్నారు. విలేకరుల సమావేశంలో తండా అసలు అహ్మద్, జి రత్తయ్య, వెంకయ్య, ప్రభుదాసు, రుతమ్మ, ఎస్ దానమ్మ, సాగర్ బాబు, ఆనంద్, దానం, రాములు తదితరులు ఉన్నారు.

# మునగ రైతులకు మార్కెటింగ్ భరోసా

**ఎఐతో పంటల మ్యాపింగ్**
**మునగాకు పొడి తయారీపై దృష్టి**

**యడ్లపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మునగ సాగు చేస్తున్న రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, వారి ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె అమల కుమారి తెలిపారు. మంగళవారం మండల పరిదిలోని కొత్తపాలెం గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ బృందం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో మునగ సాగు చేస్తున్న రైతుల పొలాలను సందర్శించింది. ఈ సందర్భంగా మునగలోని అధిక పోషక విలువలను గుర్తించి, మునగ సాగు చేస్తున్న రైతుల వివరాలను కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారంగా మ్యాపింగ్ చేయనున్నట్లు బృందం తెలిపింది. మునగ ఆకులను సేకరించి పొడి తయారు చేయడం, విలువ ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడం, వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా సరఫరా వ్యవస్థను రూపొందించడం వంటి అంశాలపై ప్రాజెక్టు దృష్టి సారించనున్నట్లు వివరించింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న రైతుల వివరాలను కూడా మ్యాపింగ్ చేసి, భవిష్యత్‌లో వారి ఉత్పత్తులను మార్కెట్‌తో అనుసంధానం చేయడం ద్వారా మెరుగైన ధరలు, స్థిరమైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ వన సంరక్షణ)లో భాగంగా పంటల మ్యాపింగ్, రైతుల వివరాల సేకరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలతో సమావేశం అనంతరం మహిళా సంఘాల సభ్యులతో సమావేశమైన బృందం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ అవకాశాలపై చర్చించింది. ప్రకృతి వ్యవసాయంలో ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం ద్వారా రైతులు, మహిళా సంఘాలను మార్కెట్‌తో అనుసంధానం చేసే అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో అర్ఐఎస్ఎస్ కు చెందిన డాక్టర్ చంద్రశేఖర్ బిరాదార్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సస్టైనబిలిటీ యాక్సిలరేటర్ డైరెక్టర్ జెఫ్రీ బ్రౌన్, పరిశోధకుడు సిద్ధార్థ్ సచ్‌దేవ, బిదిదిద ప్రాజెక్ట్ ట్రైనర్ వేణుగోపాల్, ఎస్‌పిఎమ్‌యూ గుంటూరుకు చెందిన పిఎల్ఎ, అకడమిక్స్ పి లక్ష్మీ శ్రావ్య, కొత్తపాలెం వెంకటేశ్వరరావు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


వ్యవాసయ పంటలను పరిశీలిస్తున్న స్టాండ్ పోర్టు యూనివర్సిటీ బృందం

## అభివృద్ధి,సంక్షేమ లక్ష్యంగా ప్రతి గ్రామంలో జూలకంటి మార్కు!

**విజయపురిసౌత్,ఆగస్టు 11, ప్రభాతవార్త :** అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అని మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ రామిశెట్టి సైదారావు నాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ళపల్లి, 7వ మైల్ గ్రామాలలో ఇంటింటికి టీడీపీప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి గడచిన రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై వివరించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని అమలు చేస్తున్న పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి కొండా హుస్సేన్, జూలకంటి నర్సిరెడ్డి, రమావత్ బాలు నాయక్, కొండా నాయక్, హరి, కాశయ్య పలువురు పాల్గొన్నారు



## అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూ

**విజయపురిసౌత్ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్థానిక దక్షిణ విజయపురిలో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టు ఖాళీ గా ఉన్నది. ఆసక్తి గల అభ్యర్థులు14.08.2026 శుక్రవారం కళాశాల ప్రాంగణవ ములో ఇంటర వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాగలరని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా మరియు సర్టిఫికెట్స్ తప్పని సరిగా కాలేజీ మెయిల్ నకు రెజ్యూమ్ మరియు సర్టిఫికెట్లు పిడిఎఫ్ లో పంపవలెనని అయన తెలి పారు. ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలస్టాటిస్టిక్స్ – 01 ( మైనర్ సబ్జెక్ట్ )విద్యా అర్హతలు సంబంధిత సబ్జెక్టు (పీజీ – రెగ్యులర్ ) లో కచ్చితం గా 55 మార్కులకు తగ్గకుండా ఉండాలి. యు.జి.సి.నెట్, ఏపీ సెట్, పీహెచ్డీ కలిగి . అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని,ఇంగ్లీషు మీడియంలో బోధించగలిగి ఉండేవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్.ఎన్.శ్రీనివాసరావు తెలియజేసేరు.



## ఇస్లాం పేటలో కార్డెన్ సెర్చ్

**నరసరావుపేట క్రైమ్ , ఆగస్టు 11, ప్రభాతవార్త: :** జిల్లా అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ఇస్లాం పేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు డి.ఎస్.పి హను మంతరావు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా నిర్వహించామన్నారు. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు,సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. పోలీసు అధికారులను మరియు సిబ్బందిని బృందాలుగా విభజించి రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా,ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీ లలో సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 63,ఆటో 01 స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా తిరుగుతున్నట్లయితే 112 కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో టు టౌన్ సీఐ ప్రభాకర్ , వన్టౌన్ సీఐ ఫిరోజ్, రూరల్ సీఐ సుబ్బారావు, ఎస్సై సౌందర్యరాజన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కేశవనపల్లిలో ముచ్చు కోటేశ్వరరావుకు టీడీపీ నేతల నివాళి

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 11 ప్రభాత వార్త ::** కేశానుపల్లి గ్రామానికి చెందిన నరసరావుపేట మండల వైస్ ఎంపీపీ ముచ్చు వీరయ్య కుటుంబ పెద్ద ముచ్చు కోటేశ్వరరావు అకాల మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య గ్రామానికి చేరు కొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటేశ్వరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కోటేశ్వరరావు మృతి బాధాకరమని సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య పేర్కొన్నారు. భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో స్వయంగా పార్థివ దేహాన్ని మోసి అంతమ యాత్రలో పాల్గొన్నారు. ముచ్చు కోటేశ్వరరావు మృతి కుటుంబ సభ్యులతో పాటు, పార్టీకి, గ్రామానికి తీరని లోటన్నారు., ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని టీడీపీ నాయకులు ఆకాంక్షి ంచారు. అంతిమయాత్రలో గ్రామస్థులు, బంధువులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు.



## సత్తెనపల్లి వైసీపీ ఇన్‌చార్జ్‌పై కేసు నమోదు



**సత్తెనపల్లి (ఆగస్టు 11, ప్రభాతవార్త):** నిన్న సోమవారం సాయంత్రం డీఎస్పీకి అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించినందుకు సత్తెనపల్లి పట్టణ వైసీపీ పార్టీ ఇన్‌చార్జ్, మరో 19 మందిపై కేసు నమోదు చేశారు.144 సెక్షన్‌ను ఉల్లం ఘించినందుకు సుధీర్ రెడ్డి భార్గవ రెడ్డి, నాగార్జున యాదవ్, కొర్లకుంట్ల వెంకటేశ్వర్లు, పురుషోత్తం, గజ్జల నాగభూషణ్ రెడ్డి, స్వాతి, మాజీ కౌన్సిలర్ మోలాలి, పలువురు నాయకులు, కార్యకర్తలపై తీవిళీసెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## ఘనంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి అన్నాభిషేకం



**యడ్లపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 60 కిలోల అన్నంతో ఘనంగా అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి చైతన్య శర్మ మాట్లాడుతూ మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం విశేషంగా అలంకరణ గావించినట్లు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు, గ్రామ పెద్దల సహ కారంతో పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు పూజారి చైతన్య శర్మ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారు

**యడ్లపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శ్రీ గంగా పార్వతి సమేత రాజరాజేశ్వరి అమ్మవారు



మంగళవారం శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఆషాఢ మాసాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరి దేవిగా ప్రత్యేకంగా అలంకరించినట్లు ఆలయ పూజారి చైతన్య శర్మ తెలిపారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ పూజా కార్యక్రమాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బుచ్చయ్యపాలెం రోడ్‌లో గుర్తుతెలియని మృతదేహం గుర్తింపు



**పెదకూరపాడు ( ఆగస్టు 11 ప్రభాతవార్త ):** బుచ్చయ్యపాలెం పెద్ద కాలువ సమీపంలోని నీటి కుంటలో కుళ్ళిపోయిన స్థితిలో మగ మృత దేహం మంగళవారం పెదకూరపాడు పోలీసులు గుర్తించారు. గత నాలుగు ఐదు రోజుల క్రితమే మృతి చెంది ఉంటారని కుళ్ళిపోయిన స్థితిని బట్టి డాక్టర్ అన్నారు. బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ధరించి, నల్లని బ్లూ కలర్ రెడ్ కలర్ వైట్ కలర్ గడులతో ఉన్న షర్టు ధరించి 35 నుంచి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తిగా గుర్తించారు. శరీరం మొత్తం కుళ్ళిపోయి బయటికి కనిపిస్తూ ఉండడంతో గుర్తించుటకు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదని ఎస్సై అల్లు రెడ్డి తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుంట సమీపానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి విఆర్వో నరసింహారావు వివరాల మేరకు కేసు నమోదు చేసి ఎస్సై అల్లు రెడ్డి దర్యాప్తు చేపట్టారు. సంఘటన ప్రదేశంలోనే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, హెచ్ పి సి రాజేష్ పిసి మురళి దాశరధి పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



**వినుకొండ,ఆగస్ట్11,ప్రభాతవార్త:** మండలంలోని పిట్టంబండ ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త అంగలూరి నవీన అంజయ్య కుటుంబానికి ఉమ్మడి దీవరం మాజీ సర్పంచ్ వీరగంధం ఆనంద్, రంగాయపాలెం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, టీడీపీ నాయకులు మేడా అశోక్,సీతారామయ్య పరామర్శించారు. పిట్టంబండ మాజీ వైస్ ప్రెసిడెంట్ బైలడుగు వెంకటేశ్వర్లు,ఎస్సీకాలనీ టీడీపీ నాయకులు వీరాంజనేయులు ద్వారా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వాళ్లకి 50,000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మక్కెన శ్రీను,నేలపాటి రామాంజనేయులు,వీరగంధం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



**వినుకొండ, ఆగస్ట్11, ప్రభాతవార్త:** మండలంలోని నరగాయపాలెం,వెంకుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి మాట్లాడుతూ రైతులతో మాట్లాడుతూ లోన్ తీసుకోని రైతు సోదరులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద దగ్గర్లోని కామన్ సర్వీస్ సెంటర్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. కంది పంటకు ఎకరాకు ప్రీమియం 40 రూపాయలు చొప్పున ఇన్సూరెన్స్ కవరేజ్ 20000,మిరపకు ఎకరాకు 360 ఇన్సూరెన్స్ కవరేజ్ ఎకరాకు 90000 రూపాయలు దిగుబడి ఆధారిత పంటల విషయంలో పంటకోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని గత ఏడు సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించిన హామీ దిగుబడితో పోల్చి వాస్తవ దిగుబడి తగ్గినప్పుడు సంబంధిత భీమా యూనిట్‌కి నష్టశాతం వర్తింప చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎం అరుణ మాట్లాడుతూ రైతు సోదరులు జీవన ఎరువులు అయిన అజెటోబాక్టర్,పాస్ఫేట్ సొలబ్లిబలైజ్ బ్యాక్టీరియా పొటాషియం సొలిబుల్ బ్యాక్టీరియా లాంటి జీవన ఎరువులు వాడకం ద్వారా భూమిలో నిల్వ ఉన్న పోషకాలు మొక్కకు అందుబాటు రూపంలో వస్తుందని తద్వారా రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించుకోవచ్చని తెలిపారు.మెట్ట పంటల్లో మరి యు మిరపలోఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మావిరిడి అను జీవ శిలీంద్రాన్ని ఎకరానికి నాలుగు కిలోలు పశువుల ఎరువుతో కలిపి మాగబెట్టి వేయడం ద్వారా ఎండు తెగులు అరికట్టవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్‌సిఏ ఓ అరుణ,ఏఈఓ ఆరీఫ్,విహెచ్‌ఏ గురునాథం,ఏహెచ్‌ఏ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార లక్ష్మి పథకం ప్రారంభించిన డీసీసీబి ఛైర్మన్ మక్కెన



**వినుకొండ,ఆగస్ట్11,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు సహకార లక్ష్మి పేరుతో 444 రోజుల ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాన్ని బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మక్కెన మాట్లాడుతూ సహకార లక్ష్మి 444 రోజుల ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం ద్వారా ఖాతాదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నామని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 8.10 శాతం, ఇతర ఖాతాదారులకు సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక డిపాజిట్ పథకం 2026 సెప్టెంబర్ 10వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పొదుపులను జీడీసీసీ బ్యాంకులో డిపాజిట్ చేసి ఆకర్షణీయమైన వడ్డీ ఆదాయాన్ని పొందాలని ఆయన కోరారు. బ్యాంకు సిబ్బంది ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి,పెద్ద ఎత్తున డిపాజిట్లను సమీకరించేందుకు కృషి చేయాలని చెప్పారు. బ్యాంకులో పెరిగే డిపాజిట్ల ద్వారా సమీకరించిన నిధులను రైతులు,చిన్న వ్యా పారులు,సామాన్య ప్రజలకు అవసరమైన రుణాలను అందించేందుకు కృషి చేస్తావన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు,ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా జీడీసీసీ బ్యాంకు నిరంతరం సేవలందిస్తుందని ఛైర్మన్ మక్కెన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు,బ్యాంకు సీఈవో వివిఎస్ ఫణి కుమార్,ఇతర ఉన్నతాధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్నిస్ బాల్ క్రికెట్‌లో పల్నాడు జిల్లా జట్టు సత్తా

### - వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ..



**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త ::** బాపట్ల జిల్లా గాజువారిపల్లి కేవీఆర్ కళాశాలలో ఆగస్టు 8, 9 తేదీల్లో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ అంతర జిల్లాల అండర్17 బాల, బాలికల రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పల్నాడు జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో పల్నాడు జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించింది.ఈ పోటీల్లో వాగ్దేవి కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు పల్నాడు జిల్లా అండర్17 జట్టుకు ప్రాతినిధ్యం వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. వారిలో రమావత్ దుర్గా ప్రసాద్ నాయక్, కత్తి చరణ్, మాదినేని వెంకటేశ్వర్లు, షేక్ పి. మహమ్మద్, షేక్ కె. యాసిన్ ఉన్నారు.విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ద్వితీయ స్థానం సాధించడంలో భాగస్వాములు కావడం పట్ల వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి. అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.1,01,116 విరాళం



**నరసరావుపేట టౌన్ , ఆగస్టు 11 ప్రభాతవార్త ::** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయానికి భక్తులు, దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా కోవూరి నరసింహారావు కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి రూ.1,01,116/ నగదు విరాళాన్ని అందజేశారు.కోవూరి నరసింహారావు ధర్మపత్ని మురళీదేవి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని ఆలయ నిర్మాణం కోసం అందించినట్లు తెలిపారు. మంగళవారం ఇస్సపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో విరాళం మొత్తాన్ని ఆలయ ఈవో నలబోతు మాధవీదేవికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.మురళీదేవి జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి విరాళం అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### - 19న ప్రత్యేకంగా శ్రీ గరికపాటి నరసింహారావు గారి ప్రవచనాలు

**రాజుపాలెం (ఆగస్టు 11, ప్రభాతవార్త):** పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో పద్మావతీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ పొత్తూరి వెంకట సుబ్బారావు తెలిపారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 19వ తేదీన ప్రముఖ ప్రవచనకర్త శ్రీ గరికపాటి నరసింహారావు గారి ప్రత్యేక ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రతి ఒక్కరూ సకుటుంబ, సపరివార సమేతంగా హాజరై బ్రహ్మోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ పొత్తూరి వెంకట సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### చీఫ్‌విప్ జీ.వీ

### వినుకొండ నుంచి నూజెండ్లకు

### నూతన ఆర్టీసి బస్సు సర్వీసు





**వినుకొండ,ఆగస్ట్11,ప్రభాతవార్త:** విద్యార్థుల చదువుకు రవాణా సమస్య అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో గ్రామాలకు ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యంగా పాఠశాలలు వెళ్లే విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.వినుకొండ నుంచి నూజెండ్లకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడారు నూజెండ్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా కొత్త బస్సు సర్వీసు వినుకొండ నుంచిజంగాలపల్లి,మదమం చిపాడు,త్రిపురాపురం,గొల్లపాలెం,ఓబనపాలెం,రెడ్డిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా నూజెండ్ల వరకు ఈ బస్సు సర్వీసు నడుస్తుందని జీవీ తెలిపారు. నూజెండ్ల మోడల్ స్కూల్,కేజీబీవీతో పాటు ఈ మార్గంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్కూల్ సమయాలకు అనుగుణంగా బస్సు నడిచేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.విద్యార్థులు చదువుకోవాలంటే పాఠశాల ఉండటం ఒక్కటే సరిపోదని, అక్కడికి సురక్షితంగా వెళ్లి వచ్చే రవాణా సదుపాయం కూడా ఉండాలన్నారు. గ్రామీణ విద్యార్థుల అవసరాలను గుర్తించి ఈ సర్వీసును అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి పెద్దపీట వేస్తోందన్నారు. అందులో భాగంగా వినుకొండ ఆర్టీసీ డిపోకు 32 కొత్త బస్సులు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచేందుకు పెద్దఎత్తున కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని,పర్యావరణహిత రవాణాలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని జీవీ ఆంజనేయులు అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం-2 వంటి పథకాల ప్రయోజనాలు నేడు రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు చేరుతున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కుటుంబాలపై ప్రయాణ వ్యయ భారాన్ని తగ్గించడంతో పాటు చిరు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థినులు సహా వివిధ వర్గాల మహిళలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపుతోనూ సామాన్య కుటుంబాలపై అదనపు భారం పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమాంతరంగా సాగుతోందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని,పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని వెలిగొండ సహా కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల గురించి వైసీపీ మాట్లాడటం విడ్డూరంగా ఉందని జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ముందడుగు వేసిందని,ఐదేళ్లలో వైసీపీ చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. మెగా డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా జరిగిందని, రోస్టర్ విధానాన్ని పాటిస్తూ మానవ ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ విధానంలో మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాలపై బహిరంగ చర్చకు మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరినప్పుడు వైసీపీ నాయకత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. వైకాపాకు 151 సీట్లతో అధికారం ఇచ్చిన ప్రజలే తిరిగి 11 సీట్లకు పరిమితం చేశారని అయినా జగన్ వైఖరిలో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం,అధికారులు, ప్రజాప్రతినిధులు ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవచ్చు

### - ప్రేమ్‌రాజ్



**సత్తెనపల్లి (ఆగస్టు 11, ప్రభాతవార్త):** వాతావరణంలో మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ప్రకృతి వ్యవసాయంలో చేపడుతున్న విత్తన గుళికలు ప్రధాన పాత్ర పోషిస్తాయని జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రేమ్‌రాజ్ తెలిపారు. సత్తెనపల్లి మండలం బృగుబండ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు పత్తిలో అంతర పంటలుగా గోరుచిక్కుడు, బెండ, చెట్టు చిక్కుడు, గోంగూర తదితర పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పత్తి మొక్కల మధ్య అంతర పంటలను సాగు చేయడం ద్వారా ప్రధాన పంటతో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు తమ వద్ద ఉన్న విత్తనాలతో విత్తన గుళికలను తయారు చేసుకుని భూమిలో విత్తడం ద్వారా వర్షాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా, తగిన మోతాదులో వర్షం పడినప్పుడు విత్తనాలు మొలకెత్తేలా చేయవచ్చని వివరించారు. రైతు సేవా కేంద్రం వద్ద విత్తన గుళికల తయారీ విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా తయారు చేసి చూపించారు.విత్తన గుళికల ద్వారా మొలకెత్తిన మొక్కలకు తగిన పోషకాలు అందడంతో మొక్కలు ఏపుగా పెరిగేందుకు సహాయపడతాయని ప్రేమ్‌రాజ్ తెలిపారు. ప్రకృతి వ్యవ సాయ పద్ధతులను రైతులు అవలంబించి వాతావరణ ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్‌వైఎస్‌ఎస్ స్టేట్ హెచ్‌ఆర్ సత్యసాయి, బృగుబండ గ్రామ వీఏఏ తిరుమల, కందులవారిపాలెం వీఏఏ జ్యోతి, మండల ప్రకృతి వ్యవసాయ ఇన్‌చార్జి మధుబాబు, ప్రకృతి వ్యవసా య సిబ్బంది వెంకు వెంకట నాగలక్ష్మి, గంపల నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ప్రత్తిలో పచ్చదోమ, తామర పురుగుల నివారణకు చర్యలు

### -వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి



**సత్తెనపల్లి (ఆగస్టు 11, ప్రభాతవార్త):** సత్తెనపల్లి మండలం భట్లూరు గ్రామంలో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పంటలో పచ్చదోమ, తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 18.5 ఎస్‌ఎల్ 40 మి.లీ/ ఎకరానికి లేదా ఫ్లోనికామిడ్ 60 గ్రాములు/ఎకరానికి లేదా ఫిప్రోనిల్ 400 మి.లీ/ ఎకరానికి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అలాగే ప్రత్తి పంటలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు కూడా గమనించినట్లు తెలిపారు. దీని నివారణకు మాంకోజెబ్ + కార్బెండజిమ్ మిశ్రమ శిలీంధ్రనాశిని 400 గ్రావులు/ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు.పురుగుమందులతో పాటు పైపాటుగా 191919 లేదా మల్టీకె పోషకాలను పిచికారీ చేయాలని వ్యవసాయ అధికారి సూచించారు. కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డుల్లోనే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**రొంపిచర్ల ఆగస్టు 11 ప్రభాతవార్త ::** మార్కెట్ యార్డుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద ఉన్న పత్తిని మొత్తం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపా లరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో మార్కెటింగ్ శాఖ, సీసీఐ, జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, రైతు సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ "కప్పాస్ కిసాన్" యాప్ ద్వారా రిజిస్ట్రేషన్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేపట్టాలని కోరారు. జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు చేయడం వల్ల 70-80 కిలోమీటర్ల దూరం నుంచి పత్తిని తరలించాల్సి వస్తోందని, రవాణా భారం పెరగడంతో పాటు పంటను తిరస్కరించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సీసీఐ కేంద్రాల్లో వారానికి ఆరు రోజుల పాటు కొనుగోళ్లు చేపట్టి, ప్రతి కేంద్రానికి ఒక బయ్యర్‌ను నియమించాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై ఉన్న 11.5 శాతం సుంకాన్ని రద్దు చేయడం వల్ల విదేశీ పత్తి దిగుమతులు పెరిగి దేశీయ రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పత్తికి క్వింటాలుకు రూ.11 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమం-అభివృద్ధి అందించడమే లక్ష్యం



**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త ::** ఉమ్మడి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నరసరావుపేట పట్టణంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నల్లపాటి రాము, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్త, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయ్ కుమార్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.మంగళవారం సాయంత్రం 23వ వార్డులోని రామిరెడ్డిపేట పావులూరి సుబ్బారావు స్కూల్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ గత నెల 17వ తేదీ నుంచి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఇంటికీ సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలు అందించే బాధ్యతను తాము తీసుకుంటున్నామని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను ఇంటింటికి వెళ్లి వివరించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల అవగాహన

**అచ్చంపేట, ఆగస్టు 11:** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం శాస్త్రవేత్తలు మంగళవారం అచ్చంపేట మండలంలోని పెదపాలెం, అచ్చంపేట గ్రామాల్లో పర్యటించి వివిధ పంటల పరిస్థితులను పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను విశ్లేషించి, రైతులకు పంటల సాగులో పలు సూచనలు చేశారు.ప్రధాన శాస్త్రవేత్తలు డా. హరి సత్యనారాయణ (ప్లాంట్ బ్రీడింగ్), డా. బి. ఆశాజ్యోతి (సాయిల్ సైన్స్), డా. కిషోర్ వర్మ (పాథాలజీ), డా. బి. శ్రీకాంత్ (ఫిజియాలజీ) పత్తి, పసుపు, బొప్పాయి తదితర పంటలను పరిశీలించారు. గత వారం, పది రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో రైతులు వేసిన పత్తి విత్తనాలు మొలకెత్తడంతో పాటు, ముందుగా నాటిన పత్తి మొక్కలు కూడా కొంతవరకు నిలదొక్కుకున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.కలుపు మొక్కలు పంటతో తేమ, పోషకాల కోసం పోటీ పడకుండా చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, పంటలపై దాని ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి పి. వెంకటేశ్వర్లు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు



**అచ్చంపేట, ఆగస్టు 11 (ప్రభాత వార్త):** అచ్చంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు "జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా సెకండ్ ఇయర్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులు ఆగస్టు 11, 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్నారు.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్ )లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు చిన్నారుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పెంపొందించే విధానాలపై శిక్షణ అందిస్తున్నారు. పిల్లల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచే విధానాలు, బోధనా పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్, పి. నాగమల్లేశ్వరరావు, పి. బాబు రావు, కే. నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఎన్. మాణిక్యమ్మ, కే. పద్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ అందిస్తున్నారు.అచ్చంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఈ శిక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొంటున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎం.ఏ.ఎం. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంపిక



**నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త ::** అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడల్లో భాగంగా నరసరావుపేటలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అండర్-23 కబడ్డీ పోటీల్లో ఎం.ఏ.ఎం. ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.కళాశాలకు చెందిన జీ. రూప, బిందు, మోనిక, అమూల్య ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19వ తేదీన తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.విద్యార్థినులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు శరత్ చందు, సన్నీ దేనియల్లు కళాశాల యాజమాన్యం అభినందించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రామారావు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచి విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కళాశాల ఛైర్మన్ రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృధ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థినులను అభినందించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 10:08 Page 1



బాపట్ల జిల్లా వార్త



## ఎన్‌సిసి బి,సి సర్టిఫికెట్ల అందజేత



రేపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:పట్టణంలోని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌సిసి బి,సి సర్టిఫికెట్లను అర్హత సాధించిన కేడెట్లకు అందజేశారు. ఈ సందర్భంగా 22 ఆంధ్రా బెటాలియన్ తెనాలి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఉదయకుమార్ మాట్లాడుతూ ఎన్‌సిసిలో సి సర్టిఫికెట్ కలిగిన కేడెట్లకు రక్షణ రంగం(ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్)తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక అవకాశాలు, సడలింపులు లభిస్తాయని వివరించారు. క్రమ శిక్షణ,దేశభక్తితో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని చెప్పారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఎంపికై కళాశాలకు,ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్రకుమార్ కోరారు.

## ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలి

**రేపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పిరాట్లంక గ్రామంలో గురువింద నామాలు,శ్రీరామ ఆంజనేయ అంటూ నగర సంకీర్తన చేశారు.శ్రీ కోదండ రామాలయం సత్సంగం భజన సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మంపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని 22 మంది ధార్మిక సమితి సభ్యులతో అర్చకులు,కుల పెద్దలు,భజన గురువులు,దేవాలయ కమిటీ సభ్యులు కలిసి హిందూ ధర్మ రక్షణ కృషి చేయాలని చెప్పారు.సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో 820 దేవాలయాల నిర్మాణాలు పూర్తి చేసి ఏ కులస్తులకోసమైతే దేవాలయాలు ఏర్పాటు చేసామో వారినే అర్చకులుగా నియమించి రూ.5 వేల గౌరవ వేతనం చెల్లించటం అభినందనీయమన్నారు. సత్సంగాలు,సామూహిక హారతులు,ప్రతి వారం భజనలు నిర్వహించాలని ఆయన కోరారు.

## సహకార సంఘాల పనితీరు జిల్లా అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలి

**బాపట్ల, ఆగస్టు11,ప్రభాతవార్త.ప్రతినిధి:** సహకార సంఘాల పనితీరు జిల్లా అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా సహకార సంఘాల అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్అధ్యక్షతన నిర్వహించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్ ల ద్వారా జిల్లాలో నిర్వహించే ఎంపీ ఎఫ్ సి గోడౌన్స్, పెట్రోల్ బంక్, కామన్ సర్వీస్ సెంటర్స్,జనరిక్ మందుల దుకాణాలు, పురుగుమందు వ్యాపారాలు, వరి కొనుగోలు తదితర అంశాలపై సహకార సంఘ అభివృద్ధి కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు.బాపట్ల జిల్లాకు 45 ఎంపిఎఫ్సి గోడౌన్లో మంజూరు కాగా అందులో 10 గోడౌన్లను స్థానిక సమస్యల కారణంగా రద్దు చేశామని,30 గోడౌన్లు పూర్తయినట్లు మిగిలిన 5 గోడౌన్లో నిర్మాణ దశలో ఉన్నాయని జిల్లా సహకార సంఘ అధికారి కలెక్టర్ కు వివరించారు. జిల్లాకు మంజూరైన 5 జెనరిక్ మందుల దుకాణాలలో 3 దుకాణాలు నిర్వహణలో ఉన్నాయని, ఇసుకపల్లి పిఎసిఎస్ సంబంధించిన జనరిక్ మందుల కేంద్రం యొక్క సమస్యపై కలెక్టర్ సహకార సంఘ అధికారిని ప్రశ్నించారు. వాటికి సంబంధించి ఈ ఫైల్ ద్వారా లేఖను పంపాలని ఆయన ఆదేశించారు. అమర్తలూరు సిఆర్సిఎస్ కు సంబంధించిన ఔషధ కేంద్రమును దగ్గరలోని సిహెచ్ సి లేక పి హెచ్ సి కి మార్చాలని సూచించారు.ఎంపీఎఫ్సి గోడౌన్ల వివరాలను గూగుల్ షీట్ ద్వారా తయారుచేసి ఇవ్వాలని మార్కెటింగ్ శాఖ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ నిర్దిష్టమైన ప్రణాళిక తయారు చేసుకొని ఆ శాఖ యొక్క పనితీరు సంబంధించి అధ్యయనం చేసి నోట్స్ తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ శాఖల యొక్క లక్ష్యాలను అంకెల రూపంలో తారతమ్యం లేకుండా తయారు చేయాలన్నారు.పురుగు మందులు,పెట్రోల్ బంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు, పి ఎస్ ఏ ఎస్ లకు సంబంధించి షాప్ ల వారి నివేదికలను తయారు చేసి అందచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘ అధికారి కే ఎలమందరావు,వ్యవసాయ శాఖ జెడి శ్రీలక్ష్మి, మత్స్య శాఖ జెడి శ్రీనివాస్ నాయక్ .జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్,మార్కెటింగ్ ఎడి రమేష్ బాబు, మార్క్ ఫెడ్ డిఎం కరుణశ్రీ. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ రవికుమార్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు.. చేతల్లో చూపించారు!

**అవయవదానానికి బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు శ్రీకారం**

**ఏరియా ఆసుపత్రిలో అవయవదాన పక్షోత్సవాలు.. పోస్టర్ ఆవిష్కరణ**

**స్వయంగా ఆధార్ వివరాలు ఇచ్చి అవయవదాన రిజిస్ట్రేషన్**



**బాపట్ల, ఆగస్టు11,ప్రభాతవార్త.ప్రతినిధి:** ప్రసంగాలకే పరిమితం కాకుండా.. తాను చెప్పిన మాటను ఆచరణలో పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలిచారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బాపట్ల ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన అవయవదాన పక్షోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవదాన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్వయంగా తన ఆధార్ కార్డు వివరాలను అందించి అవయవదాన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రజాప్రతినిధిగా తానే ముందడుగు వేసి అవయవదానానికి నమోదు చేసుకోవడం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారు.

**మరొకరికి పునర్జన్మ ఇవ్వడమే.**

అవయవదానం అంటే మరొకరికి పునర్జన్మ ఇవ్వడమేనని ఆయన తెలిపారు. మరణానంతరం కూడా తమ అవయవాల ద్వారా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందన్నారు. కేవలం అవయవదానంపై ప్రసంగించడం కాకుండా.తానే స్వయంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆచరించి చూపించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తుల నుంచి సేకరించే అవయవాలు ఎంతోమంది ప్రాణాలను కాపాడగలవని పేర్కొన్నారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవయవదానానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అవయవదానంపై అవగాహన కల్పించేందుకు ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పక్షోత్సవాలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిని ప్రశంసించారు.కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్దార్థ, వైద్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యలంక అభివృద్ధిలో ప్రతిపాదనలన్నీ మావే!

**- రూ.47 కోట్లతో 47 షాపుల నిర్మాణం ఏమిటి? -కాంక్రీట్ నిర్మాణాలతో సహజ అందాలకు ముప్పు**

**- పర్యాటక అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేయొద్దు - మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి**

**బాపట్ల, ఆగస్టు11,ప్రభాతవార్త.ప్రతినిధి:**

సూర్యలంక పేరును, సహజసిద్ధమైన అందాలను కాపాడుతూ అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ హయాంలోనే పలు సమగ్ర ప్రతిపాదనలు రూపొందించామని మాజీ ఎమ్మెల్యే,మాజి శాసన సభ ఉపసభాపతి కోన రఘుపతి తెలిపారు. పర్యాటక అభివృద్ధి పేరుతో ప్రస్తుతం చేపడుతున్న భారీ కాంక్రీట్ నిర్మాణాలు సూర్యలంక సహజ స్వరూపానికే ముప్పుగా మారుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి అంటే ప్రకృతిని ధ్వంసం చేయడం



కాదని, పర్యాటకుల సౌకర్యాలతోపాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మంగళవారం బాపట్లలోని కోన చాంబర్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రం కనిపించని పరిస్థితి ఉందన్నారు.

సూర్యలంకలో విచ్చలవిడిగా కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతుండటంతో రానున్న రోజుల్లో సముద్రతీర అందాలను ఆస్వాదించేందుకు వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు తప్పవన్నారు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో నిర్మాణాలు పెరగడంతో సముద్రతీరం వైపు ఉండాల్సిన సహజ దృశ్యాలు కనుమరుగవుతున్నాయని ఆయన అవేదన వ్యక్తం చేశారు.సూర్యలంకకు ప్రధాన ఆకర్షణ అక్కడి సముద్రతీరం, ఇసుక తిన్నెలు, సహజ వాతావరణమేనని అన్నారు. అలాంటి ప్రత్యేకతను కాపాడకుండా భారీ భవనాలు, కాంక్రీట్ నిర్మాణాలు చేపడితే మిగతా సాధారణ పర్యాటక ప్రాంతాలకు, సూర్యలంకకు తేడా లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు.

రూ.47 కోట్లతో 47 షాపులా?:

రూ.47 కోట్ల భారీ వ్యయంతో కేవలం 47 షాపుల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంపై కోన రఘుపతి ప్రశ్నలు సంధించారు. రూ.47 కోట్లతో 47 దుకాణాలు నిర్మించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఒక్కో షాపు నిర్మాణానికి అయ్యే వ్యయం, దాని ద్వారా వచ్చే ఆదాయం, పర్యాటకులకు కలిగే ప్రయోజనం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజాధనం భారీగా ఖర్చు చేస్తున్నప్పుడు ఆ వ్యయంపర్యాటకులకు, స్థానికులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలన్నారు.సూర్యలంకకు వచ్చే పర్యాటకులకు పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత, భద్రత, పర్యావరణహిత సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రతిపాదనలన్నీ మా హయాంలోనే:**

సూర్యలంకను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన తమ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందన్నారు. పర్యాటకుల అవసరాలు, స్థానిక ప్రజల జీవనోపాధి, సముద్రతీర పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పలు ప్రతిపాదనలు రూపొందించామన్నారు. సూర్యలంకను కేవలం భవనాలు, దుకాణాలతో నింపేయకుండా ప్రకృతితో మమేకమయ్యేలా అభివృద్ధి చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు.పర్యాటకులు కొద్దిసేపు వచ్చి వెళ్లే ప్రాంతంగా కాకుండా ఎక్కువ సమయం గడిపేలా ప్రకృతి ఆధారిత పర్యాటక సదుపాయాలు కల్పించాలని అప్పట్లోనే ప్రతిపాదించామన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి చేయాలి.పర్యాటక అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో సూర్యలంక సహజ స్వరూపాన్ని దెబ్బతీయడాన్ని మాత్రం అంగీకరించబోమన్నారు.సముద్రతీర ప్రాంతాల్లో నిర్మాణాల విషయంలో పర్యావరణ నిబంధనలు, కోస్టల్ జోన్ నిబంధనలు,భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.సూర్యలంకలో ఒకసారి కాంక్రీట్ నిర్మాణాలు పెరిగిపోయిన తర్వాత వాటిని తొలగించడం సాధ్యం కాదని, అందువల్ల ప్రస్తుతం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ఉండాలన్నారు.

**పనులపై సమగ్ర సమీక్ష చేయాలి**

ప్రస్తుతం సూర్యలంకలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.నిర్మాణాల అవసరం,వ్యయం,పర్యావరణంపై ప్రభావం, పర్యాటకులకు కలిగే ప్రయోజనం వంటి అంశాలను నిపుణులతో పరిశీలించాలన్నారు.తమ హయాంలో రూపొందించిన ప్రతిపాదనలను కూడా పరిశీలించి,అవసరమైన మార్పులు చేర్పులతో అమలు చేయాలన్నారు.సూర్యలంకను భవిష్యత్‌లో మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలంటే ప్రకృతి పరిరక్షణ,పర్యాటక సౌకర్యాలు,స్థానికుల ఉపాధి అవకాశాలు ఈ మూడు అంశాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.సూర్యలంక అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేసే ప్రతి పనికి జవాబుదారీతనం ఉండాలని, ప్రకృతి అందాలను కాపాడేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.సమావేశంలో నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతర భృతి ప్రకటించాలి, పిఆర్‌సి కమిషన్ వెంటనే వేయాలి

కర్లపాలెం,ఆగస్టు11,ప్రభాతవార్త. : మధ్యతర భృతి ప్రకటించాలి, పి అర్ సి కమిషన్ వెంటనే వేయాలనిఎపిఎస్‌టిఎఫ్ ఆర్థిక కార్యదర్శి సిహెచ్ జోసఫ్ సుధీర్ బాబు డిమాండ్ చేశారు.కర్లపాలెం మండలంలోని కర్లపాలెం ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలన్నారు.మద్యంతర భృతిని వెంటనే ప్రకటించాలన్నారు.ఉపాధ్యాయులకు బోధనకు ఆటంకం లేకుండా అన్ని యాప్లను రద్దుచేసయాలని,ఐ గాట్ కర్మయోగి,లీప్‌యాప్ డౌన్లోడింగ్ వంటి పనులను ఉపాధ్యాయులకు సంబంధం లేకుండా అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల ద్వారా డేటాను సేకరించాలన్నారు.మిషన్ మార్చి పేరిట హై స్కూల్ లోని ఉపాధ్యాయులకు సిలబస్ కంప్లీట్ కాకుండా ఆందోళనకు గురిచేసే చర్యలను మానుకోవాలన్నారు.ప్రభుత్వం విద్య,ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు మానుకోవాలని,మూడు దశాబ్దాలుగా సమస్యలపై



అలుపెరుగని పోరాటం చేస్తున్న తనను రాబోయే కృష్ణా గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో తనను బలపరచాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు ,బాపట్ల జిల్లా ఆర్థిక కార్యదర్శి పి వి నాగరాజు, బాపట్ల జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎన్ బి సుభాని, వి. శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను

## రాజకీయ నాయకుల వలసలు ప్రభావితం చేస్తాయా.!?

**రేపల్లె-ప్రభాతవార్త**

75 ఏళ్ళ రేపల్లె రాజకీయ చరిత్రలో ఎన్నెన్నో మలుపులు.ప్రజా ప్రతినిధులకు అంతుచిక్కని ఓటర్ల నాడి.ప్రజాసేవే ముఖ్యమని అంటున్నప్పటికీ వ్యక్తిగత ప్రయోజనం కోసమే రాజకీయ పార్టీలు మారుతూ ఉనికిని కాపాడుకుంటున్న ఆయా సామాజిక వర్గాల నేతల వైనం.పార్టీ అధిష్టానం ఆదేశాలే తమకు శిరోధార్యమనే ప్రకటనలు.అసెంబ్లీ ఎన్నికలకు సుదీర్ఘ సమయం ఉన్నప్పటికీ సమీపిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలను రాజకీయ పార్టీలను వీడుతూ వలస మార్గాన్ని ఎంచుకుంటున్న నాయకులు ఏ స్థాయిలో ప్రభావితం చేయగలరనే చర్చకు ఆస్కారమేర్పడింది.నాయకుల పరస్పర ఆరోపణలతో పాటు తాజాగా రేపల్లె నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలను ఓటర్లు నిశితంగా గమనిస్తున్నారు.ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో రేపల్లె నియోజకవర్గం తొలిసారిగా 1951లో డీలిమిటేషన్ ఉత్తర్వుల ప్రకారం ఏర్పడింది.1952లో తొలిసారిగా ఎన్నికలు జరిగాయి.రేపల్లె నియోజకవర్గం ఆవిర్భావం నుండి చూసుకుంటే కమ్మ,కాపు,గౌడ సామాజిక వర్గాల అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.1952,1962,1978 ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన మోటూరు హనుమంతరావు(ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసనసభలో),1953లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసన సభలో కొరటాల సత్యనారాయణ(కమ్యూనిస్టు పార్టీ) ఎమ్మెల్యేగా విజయం సాధించారు.1955,1967,1972ఎన్నికలలో కాపు సామాజిక వర్గానికి చెందిన యడం చెన్నయ్య(కాంగ్రెస్) ఎమ్మెల్యే అయ్యారు.ఇదే సామాజిక వర్గానికి చెందిన అంబటి రాంబాబు(కాం గ్రెస్) 1989 ఎన్నికలలో ఎమ్మెల్యే అయ్యారు. 1983,1985 ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన యడ్ల వెంకట్రావు(ఇండిపెండెంట్, తెదేపా),1994,1999 ఎన్నికలలో ముమ్మనేని వెంకటసుబ్బయ్య(తెదేపా), 2004 ఎన్నికలలో దేవినేని మల్లికార్జునరావు(కాంగ్రెస్),2009 ఎన్నికలలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన మోపిదేవి వెంకట రమణరావు(కాంగ్రెస్) ఎమ్మెల్యేగా గెలిచారు.2014,2019,2024 ఎన్నికలలో గౌడ సామాజిక వర్గానికి చెందిన అనగాని సత్యప్రసాద్(తెదేపా) ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు.2004 సంవత్సరం వరకు జరిగిన ఎన్నికలలో కమ్మ,కాపు సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులే పోటీపడ్డారు.1985,2004 ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం పోటీ చేయించింది.కాంగ్రెస్‌లో కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు మాత్రమే అధిక ప్రాధాన్యత లభించింది.తెలుగుదేశం పార్టీ తరపున కాపు సామాజిక వర్గం అభ్యర్థులకు మాత్రం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం లభించలేదు.వీరు స్థానిక సంస్థల ఎన్నికల పోటీకే పరిమితమయ్యారు.2008లో జరిగిన శాసనసభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 1955లో ఆవిర్భవించిన కూచినపూడి నియోజకవర్గం రద్దయింది.ఈ నియోజకవర్గంలోని మండలాలు రేపల్లె నియోజకవర్గంలో కలిసిపోయాయి.2009 ఎన్నికల నుండి తెలుగుదేశం పార్టీ పరంగా రేపల్లె నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత లభించింది.2009లో కాంగ్రెస్ పార్టీ తొలిసారి బిసి అభ్యర్థి మోపిదేవి వెంకట రమణరావుకు పోటీ చేసే అవకాశం కల్పించింది.2014 ఎన్నికలు వచ్చేసరికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీ తరపున మోపిదేవి వెంకటరమణరావు పోటీచేసినా నెగ్గలేకపోయారు.వైకాపా అధికారంలో ఉండటంతో ఎమ్మెల్సీ హోదా దక్కించుకుని మంత్రి బాధ్యతలు చేపట్టి,అనంతరం రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు.ఇదిలా ఉండగా రాష్ట్రంలో వైకాపా అధికారాన్ని కోల్పోయింది.పదవీకాలం పూర్తికాకముందే రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన మోపిదేవి వెంకట రమణరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ తరపున కాపు సామాజిక వర్గానికి చెందిన మోపిదేవి శ్రీనివాసరావు పోటీ చేస్తూ వస్తున్నారు.వైఎస్ షర్మిల కారణంగా ప్రజలలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చనందునే వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్ కాం గ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చిందని మోపిదేవి శ్రీనివాసరావు ప్రకటించారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో విభేదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు ఆ పార్టీని వదలి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు.కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు వైకాపాలో చేరటం చర్చనీయాంశంగా మారింది.రేపల్లె నియోజకవర్గంలో వైకాపా ఖాతా ప్రారంభించాలనే ప్రణాళికతో ఆ పార్టీ ముందుకు సాగుతోంది.రాజకీయ పార్టీల అధిష్టానాలు ఆది నుంచి కూచినపూడి నియోజకవర్గంలో బిసిలను పోటీకి నిలబెడుతున్న విధానాన్ని రేపల్లె నియోజకవర్గంలో కొనసాగిస్తున్నాయి.భవిష్యత్‌లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఆయా సామాజిక వర్గాల మధ్య రాజకీయ పరిణామాలు మారే అవకాశం ఉంటుంది. తెలుగుదేశం పార్టీకి చెందిన అనగాని సత్యప్రసాద్ వరుసగా 3 పర్యాయాల నుండి విజయం సాధిస్తూ వస్తున్నారు.కొంతకాలంగా కమ్మ సామాజిక వర్గం స్తబ్దతగా ఉందనే చర్చ జరుగుతున్న తరుణంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ కార్యక్రమాలలో ఆ వర్గం తిరిగి చురుకుగా పాల్గొంటోంది.ఏ రాజకీయ పార్టీ అయినా సరే గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంఘటితంగా వ్యవహరిస్తేనే వారు ఆశించిన ఫలితాలు లభిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తెనాలి న్యాయవాదిపై దాడికి రేపల్లె న్యాయవాదుల నిరసన



**రేపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:** తెనాలి బార్ అసోసియేషన్ సభ్యుడు,న్యాయవాది షేక్ ఖాదర్ హుస్సేన్‌పై జరిగిన అమానుష దాడిని ఖండిస్తూ రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం,న్యాయస్థానాల ఎదుట న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.దాడికి కారకులైన తెనాలి మాజీ ఎంపిపి ధర్మరాజు చెన్నకేశవులు,వారి అనుచరులపై తక్షణమే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని రేపల్లె న్యాయవాదులు డిమాండ్ చేశారు.న్యాయవాది ఖాదర్ హుస్సేన్‌పై దాడి చేయడం అమానుషమన్నారు.న్యాయవాదికి రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు,ఉపాధ్యక్షుడు యెందూరు రాజేష్,ప్రధాన కార్యదర్శి పెదపల్లి జాన్ హనోక్,జాయింట్ సెక్రటరీ పి.నాగాంజనేయులు,కోశాధికారి గుంటూరు విజయకుమారి,స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ ఆళ్ళ సూరిబాబు,లైబ్రేరియన్ మహ్మద్ జహంగీర్ బేగ్,మహిళా ప్రతినిధి కోనేరు మమత,కార్యవర్గ సభ్యులు దీపాల శివప్రసాద్,కొలుసు వీర రాఘవులు,పప్పుల జయప్రకాష్,మోర్ల కృష్ణరామ్,బూర్లె ఉదయ శంకర్,మాదాసు పవన్ కుమార్,ఎస్.వెంకట శివకుమారి,గుజ్జర్లమూడి ఇమ్మానియేల్ భాస్కర్,దున్నా నాగలక్ష్మి కుమారి,కట్టుపల్లి కాకమ్మ,చేబ్రోలు పూర్ణకుమారి,మాజీ అధ్యక్షులు ఒడుగు రాంబాబు,దారం సాంబశివరావు,న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ,కె.శివగంగాధర్,షేక్ రబ్బాని,కె.శ్రీవాణి,ఆయుబ్‌ఖాన్,మహ్మద్ ఖాసిం,డిఎస్ హరికుమార్,దారం క్రాంతి కిరణ్,బడుగు ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మానవసేవే మాధవ సేవ

**రేపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:** సమాజంలో మానవ సేవయే మాధవ సేవ అని రేపల్లె చైతన్య వేదిక అధ్యక్షుడు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత



కొండపల్లి వెంకటేశ్వరరావు చెప్పారు.మంగళవారం పురపాలక సంఘంలోని 18వ వార్డులోని జవహర్ పాఠశాల విద్యార్థులకు 50 స్టీల్ ప్లేట్లు,గ్లాసులను కొండపల్లి పార్వతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని 2004 సంవత్సరం నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్,మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పేదలు, బడుగు,బలహీన వర్గాలకు కొండపల్లి పార్వతి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తామని ఆయన చెప్పారు.విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఉచిత దుస్తులు,పుస్తకాలు,నాణ్యమైన విద్యను అందిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రేపల్లె నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు అభినందనీయులని ఆయన వివరించారు.పిల్లల భవిష్యత్ విద్యపైనే ఆధారపడి ఉందనే వాస్తవాన్ని తల్లిద oడ్రులు తెలుసుకోవాలన్నారు.తెదేపా సీనియర్ నాయకురాలు డి.జయప్రద మాట్లాడుతూ దళిత వర్గాలకు చెందిన విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు.సీనియర్ ఉపాధ్యాయుడు ఆవుల సాంబశివరావు మాట్లాడుతూ కొండపల్లి పార్వతి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.యోగా మాస్టర్ గాలి సురేష్‌బాబు మాట్లాడుతూ సంపద ఎంత ఉన్నా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేయకపోతే ప్రయోజనం ఉండదని చెప్పారు.ఉపాధ్యాయుడు నాంచారయ్య మాట్లాడుతూ అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన వెలుగులను ప్రసాదించే విద్యను నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షుడు వాగోలు బాబురావు,ఉపాధ్యాయులు రత్నరాజు,చైతన్యలక్ష్మి,నల్లూరి అజయ్‌కుమార్,వెలుగోటి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ ప్రారంభం

**నిజాంపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్తః** జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ అనసూయ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తుపల్లి జడ్‌పి ఉన్నతపాఠశాలలో జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు చెపే ్ప విషయాలను అంగన్‌వాడీ కార్యకర్తలు తెలుసుకుంటే వృత్తిలో ఎంతో



ఉపయోగపడతాయన్నారు. 11,12,13లలో మొదటి విడత, 22,24, 25 తేదీలలో రెండవ విడత శిక్షణ ఇస్తారనా న్నరు. పిపి1, పిపి2 పిల్లల బోధనా పద్ధతులపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ శోభాచంద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, స్వరూపరాణి, మంజుల, వెంకటరత్నం, ఉపాధ్యాయుడు తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు సమగ్ర శిక్షణ

**రేపల్లె, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించి మంగళవారం సమగ్ర శిక్షణ నిర్వహించారు.అక్షరాస్యత,సంఖ్యా జ్ఞానం,ఆటల ఆధారిత బోధన,పాఠశాల సంసిద్ధత,తరగతి గది ప్రక్రియలు,మూల్యాంకన పద్ధతులు,వయస్సుకు అనుగుణమైన బోధన,అభ్యసన తదితర అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు.రేపల్లె పురపాలక



సంఘంలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు,నగరం మండలంలోని ఉల్లిపాలెం హైస్కూల్‌లో 97 మంది అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ పొందినట్లు రేపల్లె సిడిపివో ఎం.సుచిత్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు సిహెచ్.హిమబిందు, టి.రాధిక,నాగలక్ష్మి,సునీత,వెంకటరమణ,జ్యోతిలక్ష్మి,నరేంద్ర,రమణ,సురేష్,విఠల్ రావు,బాలకృష్ణ,కోటేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి,ఎం.ఫాలక్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కంటికి రెప్పలా చూసుకునే వ్యక్తి సీఎం చంద్రబాబు

## -ఎమ్మెల్యే రామాంజనేయులు

**ప్రత్తిపాడు,ఆగస్టు 11, ప్రభాతవార్త :** రైతులను అన్నివేళలా కంటికి రెప్పలా చూసుకునే ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం పరిధిలోని లాం గ్రామం వద్ద ఉన్న ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చర్ విశ్వవిద్యాలయంలో గుంటూరు జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సహకారంతో కిసాన్ మేళా 2026 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కిసాన్ మేళాను ప్రారంభించి, జిల్లా వ్యవసాయ మరియు




అనుబంధ శాఖల విజ్ఞాన ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలియజేశారు. రైతులను అన్నివేళలా కంటికి రెప్పలా కాపాడుకొనే ఏకైక వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడని వివరించారు. పంటలకు రక్షణ, అధిక దిగుబడులు, అత్యధిక ఆదాయాల దిశగా రైతులకు విలువైన అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఎల్నినో పరిస్థితులలో వివిధ పంటల సాగులో పాటించవలసిన మెలకువలను రైతులకు తెలియజేయడం, వ్యవసాయ విభాగాల శాస్త్రవేత్తలు ఉద్యాన పంటల పెంపకం, డెయిరీ, పౌల్ట్రీ, చేపల పంపకం వంటి రైతు మిత్రులకు ఎమ్మెల్యే మార్గదర్శనం చేశారు. అనంతరం ఎల్నినో ప్రభావం, నివారణ కార్యచరణ ప్రణాళిక కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులకు కేవలం పథకాల సమాచారం అందించడం మాత్రమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ అవగాహన, మార్కెట్‌పై పరిజ్ఞానం అందించి రైతును మరింత బలోపేతం చేయడమే కిసాన్ మేళా-2026 లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వ్యవసాయాధికారులు శాలువా, మెమొండో తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, ఆత్మ పిడి జి.వెంకటేశ్వరరావు, లాం ఏ డిఆర్ డాక్టర్ ఎన్వి.దుర్గాప్రసాద్, రిజిస్టర్ డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ రాజమణి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, ఏడిఏలు ఎన్.మోహన్రావు, రామకోటేశ్వరి, విజయబాబు, సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారులు బుల్లా కిషోర్, సునీత, సుగుణబేగం, సుబ్రహ్మణ్యం, రమణ కుమార్, లక్ష్మీ, వాసంతి, కూటమి నాయకులు జింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, రైతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షించాలి

**బాపట్ల,ఆగస్టు11,ప్రభాతవార్త.ప్రతినిధి:** గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశం మందిరంలో జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగ్రామ పంచాయతీల ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.ఇందుకు సంబంధించి ఒక కమిటీ ఏర్పాటు చేశామన్నారు.ఈ కమిటీ గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షిస్తుందన్నారు. నిబంధనల మేరకు గ్రామపంచాయతీకి చెందిన భూములు, ఆస్తులను స్థూలంగా మూడు వర్గాలుగా వర్గీకరించబడ్డాయన్నారు.అందు కేటగిరి ఏ నందు సొంత మరియు అర్జించిన ఆస్తులు,కేటగిరి బి నందు బహుమతులు విరాళాలు మరియు బదిలీలు,కేటగిరి సి నందు గ్రామపంచాయతీ పరిధిలోని ఆస్తుల వివరాలను నమోదు చేస్తున్నామన్నారు. సొంత మరియు ఆర్జించిన ఆస్తులు అనగా సాధారణ రహదారులు, కాలువలు, పశువుల పొండ్లు, పశువుల కొట్టాలు,సాధారణ మార్కెట్ ప్రాంతాలు,ఆమోదించబడిన లేఔట్లలో 10 ఖాళీ స్థలాలు, గ్రామపంచాయతీలచే కొనుగోలు చేయబడిన సేకరించబడిన ప్రస్తుత పార్కులు మరియు భూములు, బహుమతులు విరాళాలు మరియు బదిలీలు అనగా బహుమతిగా ఇచ్చిన భూములు, గ్రామపంచాయతీలకు విరాళంగా ఇవ్వబడినవి లేదా బదిలీ చేయబడినవి, గ్రామపంచాయతీ పరిధిలోకి వచ్చే ఆస్తులు ప్రజా నీటి పనులు, నీటి కోర్సులు, స్ప్రింగ్స్, రిజర్వాయర్లు, ట్యాంకులు, సిస్టన్స్, ఫోన్ ట్రైమ్స్, బావులు, స్టాండ్ పైపులు మరియు ఇతర నీటి పనులు, చిన్న నీటిపారుదల ట్యాంకులు మొదలైనవి గ్రామపంచాయతీ ఆస్తుల




కోవలోనికి వస్తాయన్నారు. గ్రామపంచాయతీ ఆస్తులను గ్రామసభ మరియు గ్రామపంచాయతీలో ధృవీకరించాలన్నారు.గ్రామ పంచాయతీ ఆమోదించిన జాబితా వివరాలను జిల్లా గెజిట్లో ప్రచురించాలని,జిల్లా గెజిట్లో ప్రచురించిన సమాచారాన్ని వెబ్ డొమైన్ లో ఉంచి ఎప్పటికప్పుడు నవీకరించాలని కమిటీ సభ్యులకు తెలిపారు.ఈ సమావేశమును ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించి గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షించాలన్నారు.గ్రామపంచాయతీ లోని భూములు ఆక్రమణకు గురైనట్లయితే ఆ భూములు ఏ రకంగా వినియోగంలో ఉన్నాయో చూసి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా పంచాయతీ అధికారి కే ప్రభాకర్, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శేషగిరిరావు, ఏడి మైనింగ్ శ్రీనివాసరావు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గేదెలు లోను ఇప్పిస్తానంటూ మోసగించిన వారి పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు..

**ప్రత్తిపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెదనందిపాడు మండల పిఏసి ఎస్ లో గెదలు లోను ఇప్పిస్తామంటూ అమాయకులైన రైతు కూలీలను మోసగించిన వైనంపై ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులుకు బాధితులు మంగళవారం ఫిర్యాదు చేశారు. వినుకొండ నియోజకవర్గం, శ్యామలాపురం మండలంలోని పిచికలపాలెం గ్రామానికి చెందిన రైతు కూలీలు లకు గేదెలు లోను ఇప్పిస్తామని మావద్ద నుండి ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ పుస్తకాలు తీసుకొని ఓ వ్యక్తి దొంగ పాస్ పుస్తకాలు సృష్టించి, రాజకీయ నాయకుల అండదండలతో పలుకుబడి ఉపయోగించి ఏడు గురు వ్యక్తులపై ఒక్కరికి పేరుతో రూ.1.50 లక్షలు, రూ. 2 లక్షల చొప్పున క్రాఫ్ లోను తీసుకొని నిరక్షరాస్యులైన మాకు రూ.10వేలు ఇచ్చి పంపించారని తెలిపారు ఈ వ్యవహారం 2020లో జరిగిందన్నారు. బ్యాంకు నుండి లోను చెల్లించాలని మాకు నోటీస్ రావడంతో బ్యాంక్ దగ్గరకు వెళ్లి విచారించామని ఎమ్మెల్యేకు వివరించారు. క్రాఫ్ లోన్ విషయములో మీము ఎక్కడ సంతకాలు చెయ్యలేదని, మాకు ఎలాంటి వ్యవసాయ భూమి లేదని, అలాంటప్పుడు ఎలాంటి పట్టాదారు పాస్ పుస్తకం లేకుండా మాకు లోను ఎప్పుడు ఇచ్చారని అడిగిన గాని పట్టించుకోకుండా బ్యాంక్ అధికారులు ఇబ్బందుద్దలకు గురిచేస్తున్నారని శుక్రవారం పెదనందిపాడు మండలంలోని పాలపర్రు గ్రామంలో జరిగే పార్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులుకు విన్న వించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యాలయానికి వివరాలు తీసుకువస్తే జరిగిన అక్రమాలు పరిశీలించి జిల్లా కలెక్టర్ కు పంపి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు కూలీలకు బ్యాంకు అధికారినంటూ ఒక మోసగాడు ఫోన్ చేసి



బాధితులతో మీకు ఎలాంటి భయం లేదు, ఇబ్బంది లేదని మోసగించడం గత ప్రభుత్వంలో జరిగిందన్నారు. దీనిపై పూర్తి వివరాలు తెలుసుకోని ఉందని, పోర్జరీ చేసి, దొంగ పాసు పుస్తకాలు సృష్టించి, బ్యాంకు అధికారులను మోసం చేసిన ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదనే మోసగాళ్ళకు ఎంత మంది సహకారం అందిస్తున్నారో అర్థమవుతుందని వివరించారు. బాధితుల గోడును ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన చెందారు. ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి, మోసగించిన వారు ఏ స్థాయిలో ఉన్న, ఏ పార్టీకి చెందిన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధితులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# జాతీయ పోటీల్లో నరేంద్ర సత్తా

## స్వర్ణం, కాంస్యం కైవసం.. రెండేళ్లలో 7 జాతీయ పతకాలు

**బాపట్ల,ఆగస్టు11,ప్రభాతవార్త.ప్రతినిధి:** : పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే క్రీడల్లోనూ ప్రతిభ చాటుతూ బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తున్నాడు కానిస్టేబుల్ వి.నరేంద్ర. హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీబీ ఇండోర్ స్టేడియంలో జూలై 23 నుంచి 30వ తేదీ వరకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్2026 పోటీల్లో నరేంద్ర రెండు పతకాలు సాధించారు.పెన్‌చాక్ సిలాట్ (+110 కేజీల విభాగం)లో స్వర్ణ పతకం, వుషు (+100 కేజీల విభాగం)లో కాంస్య పతకం సాధించి సత్తా చాటారు. ముఖ్యంగా వుషు విభాగంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తరఫున పతకం సాధించిన తొలి క్రీడాకారుడిగా నరేంద్ర నిలిచారు. గడిచిన రెండేళ్లలో వివిధ జాతీయ స్థాయి పోటీల్లో మొత్తం ఏడు పతకాలు సాధించడం విశేషం.తాజాగా జాతీయ స్థాయి పోటీల్లో సాధించిన పతకాలతో నరేంద్రకు మరో అరుదైన అవకాశం దక్కింది. 2027 మార్చిలో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌కు ఆయన ఎంపికయ్యారు.



ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్‌ను నరేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.నరేంద్రను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి పతకాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్ర, బాపట్ల జిల్లా పోలీస్ శాఖల ఖ్యాతిని ఇనుమడింపజేయడం గర్వకారణమన్నారు. ఆస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయ పోటీల్లోనూ ప్రతిభ చాటి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడలకు ప్రోత్సాహం పోలీస్ శాఖలో ప్రత్యేకమైన విధులతో పాటు క్రీడల్లోనూ సిబ్బంది రాణించాలన్నారు. పోలీసు విధులు ఒత్తిడితో కూడుకున్నవని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.క్రీడల్లో ప్రతిభ చూపే పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామన్నారు.నరేంద్రతో పాటు నాగవాణిని స్ఫూర్తిగా తీసుకుని జిల్లా పోలీస్ సిబ్బంది క్రీడల్లో పాల్గొని రాణించాలన్నారు.కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ కృష్ణంరాజు,అడ్మిన్ ఆర్ఐ మోలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ లో మెరిట్ సాధించిన ముట్లూరు పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులు..

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 11, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ 2025 26 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని మేజర్ పంచాయితీ గ్రామం ముట్లూరు పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో మెరిట్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెనాలి జోష్ మేరీ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. గత ఏడాది మా పాఠశాల నుండి 45 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్షకు హాజరైనట్లు చెప్పారు. వారిలో మా పాఠశాల నుండి మొత్తం 28 మంది విద్యార్థులు ప్రతిభ సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ,




తృతీయ స్థానాలలో నిలిచారని వివరించారు. మా పాఠశాలకు చెందిన ధూపాటి గాయత్రి మొదటి స్థానంలోనూ, మువ్వల సిద్దు ద్వితీయ స్థానంలోనూ, నక్కల భార్గవ్ మూడవ స్థానంలోనూ, ఉయ్యూరు చరణ్ ఐదవ స్థానంలోనూ నిలిచారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు 9, 10, ఇంటర్ రెండు సంవత్సరాలకు కలిపి ఏడాదికి రూ.12వేలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయాన్ని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని కోరారు. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా మా పాఠశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు మెరిట్ సాధించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎన్ఎంఎంఎస్ లో ప్రతిభ చూపిన గాయత్రి, సిద్దు, భార్గవ్, చరణ్ లను పాఠశాల ఉపాధ్యాయులు కాలువ శ్రీనివాసరావు, నరేంద్ర, మల్లేశ్వరరావు, ఆండాలు, రమాదేవి, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది ఎన్ఎంఎంఎస్ అర్హత పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులు పై వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.

# ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలంటే పశ్చిమాసియాను చదవాలి

## -అంతర్జాతీయ వ్యవహారాల సంపాదకులు స్టాన్లీ జానీ

**పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త:** ప్రపంచ రాజకీయాలు, యుద్ధాలు, శాంతి ప్రక్రియలు, భౌగోళిక రాజకీయాలు, అంతర్జాతీయ దౌత్య



సంబంధాలను అర్థం చేసుకోవాలంటే పశ్చిమాసియా ప్రాంతాన్ని లోతుగా అధ్యయనం చేయడం అత్యవసరమని ది హిందూ అంతర్జాతీయ వ్యవహారాల సంపాదకులు, ప్రముఖ జర్నలిస్టు, రచయిత స్టాన్లీ జానీ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఉద్భవ్యా ది డైలాగ్ ల్యాబ్ వేదికపై మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన డీకోడింగ్ వెస్ట్ ఆసియా కాన్ఫ్లిక్ట్: ఇజ్రాయెల్-పాలస్తీనా ప్రతిష్ఠంభన అంశంపై ప్రధాన ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పశ్చిమాసియా ప్రాంతంలోని చారిత్రక, రాజకీయ, భౌగోళిక, మతపరమైన, వ్యూహాత్మక అంశాలను సవివరంగా వివరించారు.వార్తలను కేవలం చదవడం సరిపోదు, వాటి వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం, భౌగోళిక రాజకీయాలు, శక్తి సమీకరణాలు, అంతర్జాతీయ ప్రయోజనాలను కూడా అర్థం చేసుకోవాలి. ప్రశ్నించే మనస్తత్వం, ఆధారాలతో ఆలోచించే దృక్పథం యువతకు అత్యంత అవసరమన్నారు. గాజా సంక్షోభం, ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, లెబనాన్, సిరియా, ప్రాంతీయ భద్రతా పరిణామాల నేపథ్యంలో పశ్చిమాసియా రాజకీయాలను విస్తృత సందర్భంలో చూడాల్సిన అవసరాన్ని వివరించారు.సమవేశంలో విద్యార్థులతో ఆయన ప్రత్యక్షంగా సంభాషించి, ప్రపంచ రాజకీయాలు, మీడియా నైతికత, యుద్ధాల ప్రభావం, ఐక్యరాజ్యసమితి పాత్ర, అంతర్జాతీయ దౌత్యం, భారత విదేశాంగ విధానం, భవిష్యత్ గ్లోబల్ నాయకత్వం వంటి అంశాలపై ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. యువతలో విమర్శనాత్మక ఆలోచన, స్వతంత్ర విశ్లేషణ, బాధ్యతాయుతమైన పౌరస్పృహ పెంపొందించేందుకు ఇటువంటి సంభాషణ వేదికలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. అనంతరం స్లాన్లీజానీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటి రిజిస్ట్రార్, ప్రొఫెసర్ పీఎంవీరావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలినేనిలో బిల్డింగ్ ఏ క్యాంపస్ వెంచర్ ఎకోసిస్టమ్ పై అవగాహన సదస్సు

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు11, ప్రభాతవార్త :** మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బిల్డింగ్ ఏ క్యాంపస్ వెంచర్ ఏకోసిస్టం - ఫాస్టరింగ్ ఇన్నోవేషన్, ఏంపవరింగ్ ఐడియాస్, క్రియేటింగ్ ఇంపాక్ట్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ




కార్యక్రమానికి ఏఐసిటిఈ సౌత్ సెంట్రల్ రీజియన్‌లో ఐపి టెక్నాలజీ ట్రాన్స్ ఫర్ మేనేజర్ డా.ఇంజా భీమ లింగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అతిథి భీమలింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థినులకు, అధ్యాపకులకు ఉన్నత విద్యలో ఆవిష్కరణలు, పరిశోధన, మేధో సంపత్తి హక్కులు, స్టార్టప్‌లు, వ్యాపారావకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సదస్సులో ఏఐ సిటీఈ గుర్తింపు పొందిన ఉన్నత విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు ఇన్నోవేషన్ ఇంట్రెప్రెనీర్షిప్ ఎకోసిస్టం ను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థినుల్లో సృజనాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం మరియు స్వయం ఉపాధి ఆలోచనలను పెంపొందించేందుకు ఏఐసిటిఈ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఆయన వివరించారు. ముఖ్యంగా యుక్తి వైయూకెటిఐ, ఐడి బూట్ కాంప్స్, కపిల వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినులు తమ వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు వాటికి మేధో సంపత్తి హక్కుల రక్షణ, ప్రోటోటైప్ అభివృద్ధి మరియు వాణిజ్యీకరణ అవకాశాలను ఎలా పొందవచ్చో ఉదాహరణలతో చక్కగా వివరించారు. అలాగే విద్యార్థినులు తమ సృజనాత్మకతను జాతీయ స్థాయిలో ప్రదర్శించేందుకు ఏఐసిటిఈ, ఇతర ప్రభుత్వ సంస్థల సహకారంతో నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్, మిల్లెట్ ఛాలెంజ్, టమాటో ఛాలెంజ్ వంటి ఇన్నోవేషన్ ఛాలెంజస్ గురించి వివరించారు. సమాజంలోని వాస్తవ సమస్యలను గుర్తించి వాటికి సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న పరిష్కారాలను రూపొందించడం ద్వారా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు వాటికి సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతలు, నోటిఫికేషన్లు వెలువడే సమయాల్లో అధికారిక ఏఐసిటిఈ, సంబంధిత పోర్టల్స్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థినులు స్కాలర్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను కొనసాగించాలని సూచించారు. అధ్యాపకులు మరియు విద్యాసంస్థలకు ఏఐసి టిఈ ద్వారా లభించే పరిశోధన, ఆవిష్కరణలు, మోలిక సదుపాయాల అభివృద్ధి, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ ఇంట్రెప్రెనెర్షిప్ ఏకోసిస్టం కు సంబంధించిన అవకాశాలు, ప్రాజెక్టులు మరియు నిధులపై కూడా వివరించారు. విద్యాసంస్థలు ఈ అవకాశాలను వినియోగించుకుని క్యాంపస్‌లో పరిశోధన మరియు స్టార్టప్ సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థినులు తమ ఆలోచనలను కేవలం ప్రాజెక్టులుగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తులు మరియు సేవలుగా అభివృద్ధి చేయాలన్నారు.

మలినేని విద్యాసంస్థల అధినేత డా.పెరుమాళ్ల మాట్లాడుతూ.. విద్యార్థినుల్లో ఐడియాస్ టుడే, ఇంపాక్ట్ టుమారో అనే స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఏఐ సిటిఈ అందిస్తున్న అవకాశాలను విద్యార్థినులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలను ఒక ఇన్నోవేషన్, రీసెర్చ్ ఎంట్రెప్రెనర్షిప్ హాబ్ గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, కళాశాల డైరెక్టర్ డా.కె.వెంకటేశ్వరరావు, డీన్ డాక్టర్ పి.రమేష్ బాబు,వివిధ విభాగాల హెచ్ఓడిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఎల్లాప్రగడ సౌభాగ్య కృష్ణేశ్వరరావు ఇక లేరు

**పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త:** ప్రముఖ రంగస్థల, సినీ నటులు, రచయిత, దర్శకులు ఎల్లాప్రగడ సౌభాగ్య కృష్ణేశ్వరరావు మంగళవారం మృతి చెందారు. ఆయన అకాల మరణం పలువురి హృదయాలను కలిచివేసింది. ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా, అనురాగంగా పలకరించే కృష్ణేశ్వరరావు ఇకలేరన్న వార్త విన్న ఆయన అభిమానులు, స్నేహితులు, బంధువులు ఈ విషయాన్ని నమ్మలేకపోతున్నారు. వివిధ సినిమాల్లో నటించిన ఆయన ప్రేక్షకుల హృదయాలకు దగ్గరయ్యారనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రేక్షకులు కృష్ణేశ్వరరావు



ఎంతగానో అభిమానించేవారు. స్వర్ణపురి పట్టణంలో కృష్ణేశ్వరరావు అంటే తెలియనివారుండరు. కృష్ణేశ్వరరావు ఆత్మకు శాంతి కలగాలని ఆయన అభిమానులు భగవంతున్ని ప్రార్థిస్తున్నారు. బుధవారం ఉదయం 9గంటలకు ఎటి అగ్రహారంలోని 9వ లైనులో కృష్ణేశ్వరరావు సోదరి నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని బంధువులు తెలియజేశారు.

# ఎన్ఎంఎంఎస్‌కు నేతాజీనగర్ విద్యార్థులు ఎంపిక

**పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త:** పట్టణ పరిధి నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)కు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా




స్థానిక పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.15వేలు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందజేస్తుందన్నారు. ఈ స్కాలర్‌షిప్ నాలుగు సంవత్సరాలపాటు వస్తుందన్నారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎ.పూజిత, సిహెచ్ కిరణ్మయి, షేక్ సనా ఉన్నారన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆహారపదార్థాలు రుచి, శుచిగా తయారు చేయాలి

## -మండల విద్యాశాఖాధికారి దూపం రాజు

పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త: విద్యార్థినీ విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలు రుచి,శుచి, వేడిగా ఉండే విధంగా తయారు చేసి వడ్డించే



విధంగా మధ్యాహ్న భోజన నిర్వాకులు ఆలోచన చేయాలని మండల విద్యాశాఖాధికారి దూపం రాజు ఆదేశించారు. పట్టణంలోని గాజులపాలెం స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయన్న విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థుల అభ్యసన ప్రగతిని పరిశీలించారు. ప్రతి విద్యార్థికి ఐదవ తరగతి లోపే చదవడం, వ్రాయడం నేర్పించాలని ఆదేశించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు చూయించారు. ఎంఈవోకు వివరాలను వెల్లడించారు.

# రోడ్లపై ఆక్రమణలను తొలగించిన మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 11(ప్రభాతవార్త):** మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మంగళవారం పట్టణం లోని ఐతనగర్,ప్యాడిసన్ పేట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి పరిశీలించారు. కాలువల పైన రోడ్డు మార్జిన్లలో జరిగిన ఆక్రమణలను జెసిపి ద్వారా తొలగించారు. ఆక్రమణలకు పాల్పడిన వారికి అపరాధ రుసుము విధించారు. కాలువలలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్




అప్పలనాయుడు మాట్లాడుతూ,పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి సేకరించాలని చెప్పారు. చెత్తను కాలువలలో వేయడం వల్ల నీటిపారుదులకు ఆటంకాలు ఏర్పడి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ప్రసాద్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

## -టిడిపి నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్

**పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేవిధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని



టిడిపి నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్ పిలుపునిచ్చారు. స్థానిక 21 వవార్డులో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేసిన, చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పఠాన్ పిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ అని, ఇది మంచి ప్రభుత్వమని ప్రజల మన్ననలు పొందిందన్నారు. మన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి రోడ్లు, కాలువలు, తదితర నిర్మాణాలను చేపట్టి పూర్తి చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలు కూడా మంచి చేసిన ప్రభుత్వాన్ని దీవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, హ్యాబిబుల్లా, మస్తాన్ జానీ, హజరత్ వాలి, రఫీ. బషీర్, నూర్‌ఖాన్, నాగేశ్వరరావు, షుకూర్, బాబుభాయ్, బుజ్జి, సుబాని, టి.కరీముల్లా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

MN 11PAGE-GNTv:MN 11PAGE-GNTv 01/01/2001 10:11 Page 1



# ట్రిబ్యునళ్ల సంస్కరణల బిల్లు 2026కు తెలుగు దేశం పార్టీ మద్దతు

## రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ..



**గుంటూరు విద్య ఆగస్టు 11 ప్రభాతవార్త :** జాతీయ ట్రిబ్యునల్స్ డేటా గ్రిడ్‌ను తెలుగుతో సహా ప్రాంతీయ భాషలలో అందుబాటులోకి తీసుకురావాలని, తద్వారా ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు తమ కేసుల సమాచారాన్ని సులభంగా పొందగలరని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం రాజ్యసభ లో ఆయన ట్రిబ్యునళ్ల సంస్కరణల బిల్లు2026కు తెలుగుదేశం పార్టీ తరపున మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ట్రిబ్యునల్స్‌ను కవర్ చేసే జాతీయ ట్రిబ్యునల్స్ డేటా గ్రిడ్‌ను కూడా స్వాగతిస్తున్నామన్నారు. ఆధునిక ట్రిబ్యునల్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక ఉన్నతీకరణ మరియు సైబర్ సెక్యూరిటీ కోసం తగిన నిధులు అందించాలన్నారు. ఈ సంస్కరణ వెనుక ఉన్న సూత్రం చాలా సులభమని, న్యాయం అందించడమే కాకుండా, అది సకాలంలో అందించబడాలని కోరారు. ట్రిబ్యునల్స్ పన్నులు, రక్షణ, వ్యాపారం మరియు పౌరులు, సంస్థలు మరియు ఆర్థిక వ్యవస్థను నేరుగా ప్రభావితం చేసే అనేక ఇతర రంగాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను నిర్వహిస్తాయని చెప్పారు. మన ట్రిబ్యునల్స్ ముందున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఖాళీల సమస్య అనీ, అందువల్ల ప్రతిపాదిత ఐదుగురు సభ్యుల జాతీయ ట్రిబ్యునల్స్ కమిషన్‌ను

స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. పారదర్శకమైన, స్వతంత్రమైన మరియు కాలపరిమితితో కూడిన ఎంపిక విధానం ట్రిబ్యునల్స్ పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తుదన్నారు. ఖాళీలను భర్తీ చేయడానికి ప్రతిపాదించిన మూడు నెలల కాలపరిమితి ప్రత్యేకంగా ముఖ్యమైనది, ఎందుకంటే నియామకాలలో జాప్యం చివరికి న్యాయం అందడంలో జాప్యానికి దారితీస్తుందన్నారు. న్యాయం అందించే వ్యవస్థలోకి సాంకేతికతను తీసుకురావడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అన్నారు. పౌరులు తమ కేసులను నిజ సమయంలో తెలుసుకోగలగాలని, అదే సమయంలో కేసులు ఎక్కడ ఆలస్యం అవుతున్నాయో మరియు అదనపు వనరులు ఎక్కడ అవసరమో గుర్తించడానికి ప్రభుత్వానికి విశ్వసనీయమైన సమాచారం అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన వ్యక్తిగా, సాంకేతికత మరియు పారదర్శకత పరిపాలనను ఎలా మెరుగుపరుస్తాయో నేను తెలుసుకున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాంకేతికత ఆధారిత మరియు నిజ సమయ పరిపాలనను నిరంతరం ప్రోత్సహించారని ఆయన తెలిపారు. ఇదే సూత్రం మన ట్రిబ్యునల్ వ్యవస్థను మరింత అందుబాటులోకి మరియు జవాబుదారీగా మార్చగలదన్నారు. ఈ చర్యలు ఈ సంస్కరణ సామాన్య పౌరుడికి చేరేలా చూస్తాయనీ, భారతదేశ వ్యాపార సౌలభ్యాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చినందుకు ప్రధానమంత్రి మోదీ, కేంద్ర ప్రభుత్వానికి, న్యాయశాఖ మంత్రికి నా అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించిన ప్రభుత్వం

## ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి ఆగస్ట్11(ప్రభాతవార్త):** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డిఎస్సీ 2025 పారదర్శకంగా నిర్వహించి 16000 మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని శాసన మండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.తెలుగువిద్యార్థి, తెలుగుయువత ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక చిన్నరావూరు పార్క్ వద్ద నుండి బోసురోడ్డు,గాంధీ చౌక్,మెయిన్ రోడ్డు మీదుగా మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున డీఎస్సీ 2025 లో ఎన్నికైన ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అనంతరం మార్కెట్ సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.గొడ్డలి పార్టీ అధ్యక్షునికి మరియు వారి పార్టీ వారికి డీఎస్సీ 2025 టీచర్స్ గా నియామకమైన వారి విషయం లో మంచి బుద్ధి ప్రసాదించ వలసిన దిగా జాతి పిత మహాత్మ గాంధీ గారి కి విన్నపం.



అయ్యా! గత ప్రభుత్వం 2019 2024 లో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలి వారి కనీస ఉపాధి అవకాశాలను పట్టించుకోని ఆ నాటి ప్రభుత్వం 2024లో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యను తీరుస్తూ 16000 వేల డీఎస్సీ పోస్టు లను విడుదల చేసి నియామకాలను చట్టబద్ధం గా ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణం గా నియామకాలను పూర్తి చేసినది. ఈ విషయం లో ప్రస్తుత పులివెందుల ఎంఎల్ఏ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి మరియు వారి భజనా బృందం ఈ నియామకం సరి అయిన పద్దతిలో లేదని హేతు బద్ధం గా జరగలేదని తప్పుడు ప్రచారాలను చేస్తూ యువతను నిరుద్యోగులను మభ్య పెడుతూ రోజు రోజుకి సమాజం లో అలజడులు సృష్టించి కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేయుచున్నారు . ఎన్నో ఏళ్ళ తరబడి కష్టపడి చదివి మంచి మార్కులతో ఉద్యోగాలు పొందిన బావి తరాలను తీర్చి దిద్దే ఉపాధ్యాయులను కించ పరుస్తున్నారు కనుక గొడ్డలి పార్టి వారికీ మంచి బుద్ధి మరియు జ్ఞానాన్ని ప్రసాదించ వలసిన దిగా కోరుచున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో పనిచేసి భాజపా బలాన్ని పెంచాలి

## -భాజపారాష్ట్ర కోశాధికారి కందుకూరి సత్యనారాయణ

**పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి బిజెపి బలాన్ని పెంచేవిధంగా కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కోశాధికారి కందుకూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానికంగా జరిగిన కార్యకర్తలు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిర్వహించాల్సిన వ్యూహరచన గురించి చర్చించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి అభ్యర్థులు ఎక్కడ పోటీచేసినా గెలిపించేవిధంగా అక్కడి నాయకులు, కార్యకర్తల వ్యవహరించాల్సి ఉందన్నారు. ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలన్నారు. రాష్ట్ర మీడియా ఇంచార్జి



కిలారు దిలీప్ మాట్లాడుతూ బిజెపి పోటీ చేసే స్థానాల్లో కార్యకర్తలు, నాయకులు ఇప్పటి నుంచే అందుకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. స్థానిక నాయకులు కొంత మంది మాట్లాడుతూ ఎన్నికల్లో బిజెపికి ఎక్కువ స్థానాలు కేటాయించే విధంగా రాష్ట్రంలోని నాయకులందరూ కృషి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతయ్య మాట్లాడుతూ బిజెపి బలాన్ని పెంచేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బిజెపి అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధి, దేశకాల పరిసి ్థతులను ప్రజలకు వివరించాలన్నారు. బిజెపి అధికారంలో ఉంటేనే సుపరిపాలన దక్కుతుందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ సమావేశంలో గోవాడ వెంకటకృష్ణారావు, జిల్లా ప్రధానకార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, చరక కుమార్‌గౌడ్, వరికూటి వీర సుధాకర్, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, ఆరె వెంకట్రావు, గురుబాలు, గండు శ్రీనివాసరావు, తోట జనార్ధనరావు, పరాశరం రంగవల్లి, సోమేశ్వరరావు, కోటి వెంకటేశ్వర్లు, చిలకపాటి రామాచార్యులు, సామవేదం ఆకాష్, తన్నీరు శివరామకృష్ణ, సురేష్, హైమారావు, సాంబయ్య, వీర రాఘవులు, పూల సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

# అమరవీరుల సంస్మరణ కార్యక్రమం జయప్రదం చేయండి : మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 11(ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘ పరిధిలో ప్రతి సంవత్సరము ఆగష్టు12వ తేదిన క్విట్ ఇండియా ఉద్యమములో అశువులుబాసిన అమరవీరులకు సంస్మరణ కార్యక్రమము నిర్వహించుట జరుగుచున్నదని,ఇందులో భాగముగా బుధవారం 12వ తేదీన పాత బస్టాండ్ వద్దగల అమరవీరుల స్థూపముల వద్ద (రణరంగ చౌక్) క్విట్ ఇండియా ఉద్యమములో అశువులుబాసిన అమరవీరుల సంస్మరణ కార్యక్రమము ఏర్పాటు చేయవలసినదిగా శాసన సభ్యులు మరియు రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహార్ సూచించినందున,



బుధవారము ఉదయం 10గంటలకు పురపాలక సంఘ కార్యాలయము వద్ద నుండి రణరంగ్ చౌక్ వరకు మార్చ్ ఫాస్ట్ మరియు ర్యాలీ అనంతరం రణరంగ్ చౌక్ ప్రాంగణము వద్దగల అమరవీరుల స్థూపముల వద్ద (రణరంగ చౌక్) సంస్మరణ కార్యక్రమము ఏర్పాటు చేయడమైనదని మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున, పురప్రజలు అందురు ఈ కార్యక్రమములో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమములో అశువులుబాసిన అమరవీరులకు నివాళులు అర్పించవలసినదిగాను, సదరు కార్యక్రమము విజయవంతం చేయవలసినదిగాను కోరుతున్నామన్నారు.

# పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**తెనాలి ఆగస్ట్11(ప్రభాతవార్త):** తెనాలి టౌన్ ఆపరేషన్స్ సబ్ డివిజన్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగా బుధవారం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏపిసిపిడిసిఎల్, తెనాలి టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో



తెలిపారు.బుధవారం ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు జరగనున్నాయని,కావున పట్టణంలోని,సుల్తానాబాద్, ఆలపాటినగర్,సుగాలి కాలనీ,సరస్వతీనగర్, జెఎంజె కాలేజీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు.పనుల కారణంగా కలిగే అసౌకర్యానికి సంబంధిత వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మంగళగిరిలో ఘనంగా ఆషాఢ గోరింటాకు, రక్షాబంధన్ ఉత్సవం

**మంగళగిరి, ఆగస్టు 11, ప్రభాతవార్త** మంగళగిరి పట్టణ పరిధిలో కుప్పరావు కాలనీ 9 లైను లో ఆంజనేయస్వామి గుడి వద్ద మంగళవారం ఆషాఢ గోరింటాకు వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సమరసతా




సేవా పౌండేషన్, విశ్వహిందూ పరిషత్ మంగళగిరి ఖండ ఆధ్వర్యంలో మహిళా విభాగం వారిచే ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు ఉత్సవం, రక్షాబంధన్ ఉత్సావాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హిందూ గృహిణులు మాతృమూర్తులు, మహిళలు పాల్గొన్నారు. టి రాధాబాయి,ప్రసాద్ రెడ్డి, జిల్లా సహ కన్వీనర్, సమరసతా సేవా ఫౌండేషన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆషాడ మాసంలో గోరింటాకు ఉత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళలందరూ ఈ పండగలో పాల్గొన్నందుకు వారందరికీ రక్షాబంధన కార్యక్రమం చేసి వారందరికీ రక్షాబంధనం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ కండకన్ కన్వీనర్ శ్రవణ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ ఫుల్ టైమర్ రంగనాయకి, సమరసతసేవ ఫౌండేషన్ మంగళగిరి కన్వీనర్ మునగాల ప్రీతి , కో కన్వీనర్ లత, ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు

# డిస్ట్రిక్ సెన్సస్ హ్యాండ్ బుక్‌పై అవగాహన పెంచుకోండి..

# యాప్‌లో నమోదు చేయండి

## -తహాశీల్దార్ సిద్దార్థ

**కొల్లిపర,అగష్టు 11 ప్రభాతవార్త:**

డిస్ట్రిక్ సెన్సస్ హ్యాండ్ బుక్‌పై అవగాహన కలిగి ఉండాలని చెబుతూ..క్షేత్రస్థాయిలో కూడా సేకరించిన ప్రతి సమాచారాన్ని యాప్‌లో నమోదు చేయాలని తహాశీల్దార్ గుమ్మడి సద్దార్థ స్పష్టం చేసారు.మంగళవారం



మండల కేంద్రం కొల్లిపర రెవిన్యూ కార్యాలయంలో డిస్ట్రిక్ సెన్సస్ హ్యాండ్ బుక్..జనాభా అక్షరాస్యత..మౌళిక సదుపాయాలపై వివిధ శాఖాధికారులతో ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ యాప్‌లో నమోదు చేసిన వివరాలన్ని సెన్సస్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్ళనున్నట్లు తెలియజేసారు.గ్రామాల్లో వివరాలు సేకరించేటప్పుడు తగిన జాగ్రత్రలు తీసుకోవాలన్నారు.గణన వివరాలను 15 రోజుల లోపు పూర్తి చేయాలన్నారు.సమావేశంలో డిప్యూటి తహాశీల్దార్ రాజేష్,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి,ఆర్ఐ వంశృకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను కాల్చవద్దు... కాల్చితే తగిన చర్యలు

## -డిప్యూటి ఎంపీడీవో దానయ్య

**కొల్లిపర,అగష్టు 11 ప్రభాతవార్త:** రోడ్డు ప్రక్కన వ్యిర్థాలను కాల్చవద్దని చెబుతూ కాల్చితే తగిన చర్యలు తీసుకోనున్నట్లు డిప్యూటి ఎంపీడీవో దానయ్య హెచ్చరించారు.మంగళవారం మండల పరిధిలోని అత్తోట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించి..రికార్డులు పరిశీలించి..సిబ్బందికి పారిశుద్ద్యంపై తీసుకోవలసిన జాగ్రత్రలపై తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ కాల్వల్లో మురుగునీరు తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.



వాతావరణంపై వస్తున్న మార్పుల వలన గ్రామంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని తగిన జాగ్రత్రల ఉండాలన్నారు.తడి చెత్త..పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేయాలన్నారు.పంచాయతీ అధికారులు స్వచ్ఛ సంపద ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కలిగించాలని దానయ్య పేర్కొన్నారు.

# జాతీయస్థాయి ప్రతిభ అన్వేషణ పరీక్ష లో వేమూలూరిపాడు విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య ఆగస్టు 11 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ హై స్కూల్ వేమూలూరిపాడు కు చెందిన 9 వ తరగతి విద్యార్థులు షేక్ మహమ్మద్ ఆరిఫ్,



114 మార్కులు( గుంటూరు జిల్లా ఏడవ ర్యాంక్), కొండా ప్రశాంత్, 112 మార్కులు( గుంటూరు జిల్లా 13వ ర్యాంకు) లు సాధించి జాతీయస్థాయి మెరిట్స్ స్కాలర్షిప్ ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. వీరు నాలుగు సంవత్సరాల పాటు 12 వేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ అనుకుంటారు. వీరి ఘన విజయంలో ముఖ్య పాత్ర పోషించిన భౌతి శాస్త్ర ఉపాధ్యాయుడు వి ఎస్ రామాంజనేయులు, తోటి ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

# ముస్లిం యువతి కిరాతక హత్య పట్ల రాజకీయ నాయకులు స్పందించకపోవడం విచారకరం

## -ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి

**గుంటూరు విద్య ఆగస్టు 11 ప్రభాతవార్త :** షేక్ హసీనా అనే చిలకలూరిపేటకు చెందిన ముస్లిం యువతిని కిరాతకంగా హత్య చేసి తగలబెట్టిన సంఘటనలో రాజకీయ నాయకులు ఎవరు స్పందించకపోవడం పట్ల ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి పత్రికా విలేకరుల సమావేశంలోఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేటకు చెందిన హసీనా అనే యువతీతో కారంపూడి మండలం నూకరాజు పల్లె కు చెందిన బాలు అనే యువకుడితో ఇంస్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడిందని అది ప్రేమగా మారటం జరిగిందని ఖాజావలి తెలిపారు. బీటెక్ చదివిన హసీనాకు ఉద్యోగం రావడంతో తనతో ఎక్కువగా సఖ్యతగా ఉండటం లేదు తనతో ఎక్కువ మాట్లాడటం లేదు అని అనుమానం పెంచుకున్న బాలు హసీనాను కారంపూడి కి రమ్మని పిలిచి ఆమెను సాగర్ కట్టమీదకి తీసుకువెళ్లి కత్తితో



కిరాతకంగా పొడవటం కాకుండా పెట్రోల్ పోసి అమానుషంగా హత్య చేశారని ఖాజావలి ఆరోపించారు. ఇది 9వ తేదీన జరిగినప్పటికీ ఇప్పటివరకు స్థానిక వైసీపీ నాయకులు అధికార పార్టీ నాయకులు మాట్లాడకపోవడం సంఘటనను ఖండించకపోవడం బాధాకరమని ఖాజావలి అన్నారు. చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు బాలిక కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందని అయితే పోలీసులు నేటి వరకు సరైన రీతిలో స్పందించకపోవడం బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని ఏ ఒక్కరు ప్రశ్నించకపోవడం చాలా శోచనీయమని ఖాజావలి అన్నారు. ఈ సంఘటన పట్ల రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత మాట్లాడకపోవడం దారుణమని వెంటనే హోం మంత్రి స్పందించాలని ఖాజావలి కోరారు. స్థానిక వైసిపి జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గాని మాజీ మంత్రి రజిని గాని ఈ సంఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఖాజావలి కోరారు. ఇదే సంఘటన వేరే వర్గానికి చెందిన మహిళలకు జరిగి ఉంటే ఎంతో పెద్ద ఎత్తున నాయకులు స్పందించే వారని కానీ దురదృష్టవశాత్తు ముస్లిం యువతీ కాబట్టి ఎవరు పట్టించుకోకపోవడం తమకు ఆవేదన కలుగజేస్తుందని ఆయన అన్నారు. హసీనా కుటుంబం చాలా పేద కుటుంబమని ఉద్యోగం వచ్చిన తన కుమార్తె తమ కుటుంబానికి అండగా ఉంటుందని తాము చేసిన అప్పులన్నీ తీర్చి తమకు ఆదుకుంటుందని ఆ తల్లి భావించిందని ఆ తల్లి ఆశలు అడియాశలు అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి హసీనా కుటుంబాన్ని కూడా పరామర్శించి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చేసినట్లుగా ఆర్థిక సహాయం చేయాలని ఖాజావలి కోరారు. పోలీసులు సక్రమంగా విచారణ పూర్తి చేసి నిందితునికి ఉరి శిక్ష పడే విధంగా కృషి చేయాలని మహిళా ఉద్యమకారులు మేధావులు మైనార్టీ నాయకులు ఈ సంఘటనను ఖండించాలని ఖాజావలి కోరారు. ఈ సమావేశంలో ముస్లిం హక్కుల పోరాట సమితి యువజన నాయకులు షేక్ షాకీర్ పాల్గొన్నారు.

# అంగన్ వాడీ సిబ్బంది సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు 11,ప్రభాతవార్త:** అంగన్ వాడీ సిబ్బందికి నిజమైన ఆర్థిక, సామాజిక గుర్తింపును అందించిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని, ఆయన నాయకత్వంలోనే సిబ్బంది జీతభత్యాలు పెరిగాయని, స్మార్ట్ ఫోన్లు అందించడం ద్వారా పనిభారం తగ్గించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభమైన అంగన్ వాడీ సిబ్బంది ప్రత్యేక శిక్షణా తరగతుల్ని ముఖ్య అతిథి హోదాలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సిబ్బందికి సమకూర్చిన నూతన సమ ప్రత్తిపాటి పంపిణీ చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

అంగన్ వాడీలను హార్డ్ వర్క్ నుంచి స్మార్ట్ వర్క్ వైపు మళ్లించింది చంద్రబాబేఅంగన్ వాడీ సిబ్బంది ఉత్తమ పనితీరుతో ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, వారి జీతభత్యాల పెంపు అంశంపై స్వయంగా తానే ముఖ్యమంత్రితో మాట్లాడతానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. అంగన్ వాడీ టీచర్లు, మినీటీచర్లు, సహాయకులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు.. వారి కుటుంబాలకు



ప్రభుత్వ ప్రయోజనాలు అందచేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరించారని ప్రత్తిపాటి తెలిపారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే అంగన్ వాడీలకు నిజమైన లబ్ధి చేకూరిందన్నారు. అంగన్ వాడీ సిబ్బంది జీతాలు రెండుసార్లు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, అలానే ప్రతినెలా 1నే వారి ఖాతాల్లో తమ కష్టార్జితం జమయ్యేలా చర్యలు తీసుకున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. రాష్ట్రంలోని దాదాపు 60వేల మంది అంగన్ వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు అందించి వారిని హార్డ్ వర్క్ నుంచి స్మార్ట్ వర్క్ వైపు మళ్లించిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తాజాగా మంత్రి లోకేశ్ అంగన్ వాడీలకు అదనపు ప్రయోజనం అందించారని, గత పాలకుల మోసాలకు బలైన అంగన్ వాడీలకు తల్లికి వందనం సాయం అందించి, నిజమైన మానవతావాదిగా నిలిచారని ప్రత్తిపాటి కొనియాడారు. జగన్ అంగన్ వాడీ సిబ్బందికి తీవ్ర అన్యాయం చేశారని, ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలతో నమ్మించి, అధికారంలోకి వచ్చాక వారికిచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు ముల్లా కరిముల్లా, తుపాకుల అప్పారావు, గెరా రాము, పిల్లి లెనిన్, ఎఖోషవ, వడ్డనీ చిన్న, దార్ల సుబ్బారావు, చైర్మన్ పిల్లి ధనలక్ష్మి, కొప్పుల రాంబాబు, హెడ్ మాస్టర్ రత్నా జ్యోతి, అగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హసీనాను అత్యంత కిరాతకంగా హతమార్చిన దుర్మార్గుడిని ఎన్ కౌంటర్ చేసినా తప్పులేదు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు 11,ప్రభాతవార్త:**

బీటెక్ పూర్తిచేసి, మంచి ఉద్యోగంచేస్తూ తన కుటుంబానికి అండగా నిలిచిన చిలకలూరిపేటకు చెందిన మైనారిటీ యువతి షేక్ హసీనాను, ప్రేమోన్మాది బాలసైదులు బలితీసుకోవడం అత్యంత దుర్మార్గమని, జరిగిన ఘటన తలుచుకుంటే హృదయం తరుక్కుపోతోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళవారం చిలకలూరిపేట 38వ వార్డులోని హసీనా నివాసానికి వెళ్లిన ప్రత్తిపాటి, మృతురాలి తల్లిదండ్రులు రిహానా, మస్తాన్ లను పరామర్శించారు. చేతికందివచ్చిన బిడ్డను కోల్పోయి గుండెలవిసేలా రోదిస్తున్న దంపతుల్ని ఓదార్చిన ప్రత్తిపాటి.. అన్ని విధాలా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. నిందితుడు బాలసైదులుకు కఠిన శిక్షపడేలా చూస్తానని, ప్రభుత్వం తరుపున తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చిన



ప్రత్తిపాటి.. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**హసీనా తల్లిదండ్రుల వేదన మనసును కదిలించింది..**

ఎదిగిన కుమార్తెను కోల్పోయిన హసీనా తల్లిదండ్రుల వేదన మనసును కదిలించిందని, వారికి జరిగిన అన్యాయానికి తగిన న్యాయం జరిగినప్పుడే వారి మనసు కుదుటపడుతుందని ప్రత్తిపాటి తెలిపారు. హసీనా తండ్రి మస్తాన్ పంచర్ షాప్ నిర్వహిస్తుండగా, తల్లి టిఫిన్ బండి పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని, వారు ఎంతో కష్టపడి ఇద్దరు కుమార్తెలను చదివించారని, పెద్దమ్మాయి హసీనా ఈ విధంగా మరణించడంతో బాగా కుంగిపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. హసీనా హత్యోదంతాన్ని ముఖ్యమంత్రికి తెలియచేసి, యువతి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

**బాలసైదుల్ని ఎన్ కౌంటర్ చేసినా తప్పులేదు...**

పట్టణానికి చెందిన మైనారిటీ యువతి హసీనాను కారంపూడికి చెందిన బాలసైదులు ప్రేమిస్తున్నానంటూ నాలుగేళ్లుగా వేధిస్తున్నాడని, ఆ అమ్మాయి అతన్ని తిరస్కరించిందన్న అక్కసుతో ద్వేషం పెంచుకొని ఈ దారుణానికి ఒడిగట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. 4వ తేదీ మధ్యాహ్నం మాట్లాడాలని మభ్యపెట్టి హసీనాను బయటకు తీసుకెళ్లిన బాలసైదుల.. కారంపూడి అటవీప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో పొడిచి, పెట్రోల్ పోసి దహనం చేశాడు. 5వ తేదీన హసీనా తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా, 7వ తేదీన నిందితుడిని పోలీసులు హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. ఫోన్లు మార్చి తప్పించుకునే ప్రయత్నం చేసినా చిలకలూరిపేట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాలసైదుల్ని పట్టుకున్నారు. ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టిన బాలసైదుల్ని ఎన్ కౌంటర్ చేసినా తప్పులేదని, కానీ చట్టాన్ని మీరకూడదు కాబట్టి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారని ప్రత్తిపాటి చెప్పారు. హసీనా వద్ద ఉన్న8 సవర్ల బంగారాన్ని బాలసైదులు కాజేశాడని యువతి తల్లిదండ్రులు చెబుతున్నారని, ఆ బంగారం ఏమైంది.. హత్యలో బాలసైదులుకు ఎవరైనా సహకరించారా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాలసైదుల్ని సకాలంలో పట్టుకోవడంలో సమర్థవంతంగా వ్యవహరించిన పోలీసుల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు.

**భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.**

భవిష్యత్ లో ఇటువంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో పైశాచికంగా ప్రవర్తించే దుర్మార్గులకు, హసీనా ఉదంతం ఒక మంచి గుణపాఠంగా నిలిచిపోయేలా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. చట్టప్రకారం ప్రభుత్వం నిందితుడిని కఠినంగా శిక్షి స్తుందని, హసీనా తల్లిదండ్రులకు అండగా ఉంటుందని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.

**ఆ దుర్మార్గుడికి ఏ శిక్ష వేసినా తక్కువే : మస్తాన్ (హసీనా తండ్రి)**

ఇంటినుంచి బయటకు రాకుండా ఇద్దరు బిడ్డల్ని జాగ్రత్తగా పెంచి పెద్దచేశామని, మా పని చేసుకోవడం తప్ప, మరే విషయాల్లోనూ జోక్యం చేసుకోమని, అలాంటి మాకు ఇలా జరిగిందని హసీనా తండ్రి మస్తాన్ కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమార్తెను చంపిన దుర్మార్గుడికి ఏ శిక్ష వేసిన తక్కువే అవుతుందని, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని ఆయన వేడుకున్నారు.

**ఈ ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి : రిహానా (హసీనా తల్లి)**

కష్టపడి తన బిడ్డను బీటెక్ చదివించామని, జాగ్రత్తగా పెంచుకున్న తన బిడ్డను ఒక నీచుడు గద్దలా తన్నుకుపోయాడని, అతడికి ఉరిశిక్ష వేయాలని హసీనా తల్లి రిహానా డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంలో ఇలా జరగడం బాధగా ఉందని, తమకు సరైన న్యాయం చేయాలని ఆమె అభ్యర్థించారు. నా బిడ్డను కాల్చినట్టే ఆ దుర్మార్గుడిని కాల్చి చంపేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటిని వేడుకుంటున్నానని, బాలసైదులు తన బిడ్డతో పాటు.. తనను చంపేశాడని రిహానా కన్నీళ్లు పెట్టుకున్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు 11,ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను వివరిస్తూ, తెలుగుదేశం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

మంగళవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని 33వ వార్డులో పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ప్రభుత్వ పనితీరుపై ప్రజల మనోగతం తెలుసుకున్నారు. వారు



తెలియచేసిన సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం రూ.9 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ...**

కూటమి ప్రభుత్వంలో ప్రధాన పక్షమైన తెలుగుదేశం చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతంలో పార్టీ శ్రేణులతో పాటు. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీ శ్రేణులు కూడా కలిసి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కూటమి విజయాలు, రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, నిరంతరం అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు.

**ట్రాక్టర్లు ప్రారంభించిన ప్రత్తిపాటి..**

33వ వార్డులో కార్యక్రమానంతరం ప్రత్తిపాటి.. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ.22 లక్షలతో కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్లను ప్రారంభించారు. చెత్తసేకరణ వాహనాల నిర్వహణలో అశ్రద్ధ పనికిరాదని, డ్రైవర్లు, మున్సిపల్ సిబ్బంది తమ విధుల్లో నిరక్ష ్యంగా వ్యవహరించవద్దని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, షేక్ మస్తాన్ వలి, ఇనగంటి జగదీష్, అజిత్ జోసెఫ్, ముకిరి సతీష్, సురేష్, కొండేపాటి రమేష్, తోట బ్రాహ్మస్వాములు, బేరింగ్ మోలాలి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## ప్రతి ఇంటిగడపకూ కూటమిప్రభుత్వం

**కంకిపాడు ఆగస్టు11,ప్రభాతవార్త :** ప్రతిఇంటి గడపకూ కూటమిప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ప్రజలముందుకు తీసుకువెళ్తున్నామని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు.మంగళవారం మద్దూరు గ్రామంలో ఇంటింటికీ కూటమిప్రభుత్వం



కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే,కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటూ కూటమిప్రభుత్వం రెండు సంవత్సరాలలో అందించిన సంక్షేమం,అభివృద్ధి ఫలాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు స్వయంగా పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు.పెనమలూరు నియోజకవర్గంలో ప్రస్తుతం 41,500కుపైగా గృహాలను సందర్శించామని తెలిపారు.ప్రతిగ్రామంలో రోడ్లు,వీధిదీపాలు,పారిశుధ్యం,డ్రైనేజ్,తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరా సిఎం రిలీఫ్ ఫండ్

**పెనమలూరు ఆగష్టు11,ప్రభాతవార్త :** పదవికోసం రాజకీయాలు కాదు ప్రజల కోసం రాజకీయాలు అని ప్రచారం కోసం సేవకాదు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు.అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే ఆదేశాలమేరకు మంగళవారం పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో నలుగురు లబ్ది



దారులకు రూ.5.17లక్షల విలువైన సిఎం రిలీఫ్ఫండ్ ఎల్ఓసీ పత్రాలను పార్టీనాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయా ఆనందప్రసాద్,అందజేసారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తరచుగా వ్యర్థాలు పడే చోటును సెల్ఫీ పాయింట్గా తీర్చిదిద్దాలి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 11,ప్రభాతవార్త :** తరచుగా వ్యర్థాలు పడే చోటును సెల్ఫీ పాయింట్గా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఎంజి రోడ్,టిక్కిలి రోడ్,పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్,శివరామకృష్ణయ్య వీధి,కె.వెంకయ్య




వీధి,గాయత్రీనగర్ మెయిన్రోడ్,ఎన్హెచ్ సర్వీస్ రోడ్,ఎంజీ రోడ్,ఎన్టీఆర్ సర్కిల్,కృష్ణవేణి స్కూల్ రోడ్,హైస్కూలు రోడ్,పంటకాలువ రోడ్,నిర్మల స్కూల్ రోడ్,ఎన్హెచ్-బెంజి సర్కిల్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచుగా వ్యర్థాలు పడే చోటును (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ జివిపి)ప్రజలను ఆకర్షించేలా సుందరీకరించి సెల్ఫీ పాయింట్గా రూపాంతరం చేసే కార్యక్రమాన్ని విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టిందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్కు నాలెజ్జి పార్ట్నర్గా వ్యవహరిస్తున్న ఎఐఐఎల్ ఎస్జి (ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్)సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా శివరామకృష్ణయ్య వీధి లోని జివిపిను సెల్ఫీ పాయింట్గా అభివృద్ధి చేస్తున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలో వ్యర్థాలు పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి వాటిని సుందరంగా తీర్చిదిద్దడం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆయా ప్రాంతాలను ఆకర్షణీయంగా మార్చడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణపనులు,అవుట్పాల్ డ్రెన్ పనులు,పారిశుద్ధ్య నిర్వహణ,రోడ్లు,పరిసరాల పరిస్థితులను ఆయన పరిశీలించారు. ప్రతి ప్రాంతంలో పనుల పురోగతి,నాణ్యత,పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు అక్కడికక్కడే అవసరమైన సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా పనులను సమన్వయంతో,నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హైస్కూల్ రోడ్ లోని అన్న క్యాంటీన్ను ఆయన పరిశీలించారు. క్యాంటీన్ లోని ఫ్యాన్లు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి,వాటిని వెంటనే శుభ్రపర్చి క్యాంటీన్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలన్నారు. క్యాంటీన్లో అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలిస్తూ,ప్రతి రోజూ ఆహార నాణ్యత ఒకే విధంగా కొనసాగుతుందా లేదా నాణ్యత తగ్గుతుందా అనే అంశాన్ని నిరంతరం తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోఉ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె.షమ్మీ,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జి డాక్టర్ గోపాలనాయక్,డిడిహెచ్ చంద్రశేఖర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంఛార్జి రామారావు,అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు,ఎఐఐఎల్ ఎస్జి నోడల్ ఆఫీసర్,ప్రాజెక్ట్ ఇన్ఛార్జి ఎ.శివన్నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.సన్నీ,గ్రీన్మాత్రు సోషల్ మీడియా ఎక్స్పర్ట్,సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు బియ్యం పంపిణీ

**ఎ కొండూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడులో కేదారేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రవాసాంధ్రులు బొప్పన మహినాథ్ ట్రస్ట్(విజయవాడ) ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం నిత్యావసర సరుకుల కిట్లు లలితా సహస్రనామపారాయణం బృందం వారిచే అందజేశారు. బొప్పన మహినాథ్ కుటుంబానికి దేవుడు ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని కుటుంబం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు ఆయుష్షు ప్రసాదించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బొప్పన మహినాథ్కు నిరుపేదలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎన్హెచ్30 పై లక్షలాది రూపాయల నిధులతో అతుకుల రోడ్డు

# ఏడాదికే ధ్వంసం

**ఎ కొండూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం-జగదల్పూర్ జాతీయ రహదారి 30 పై ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల



రామచంద్రాపురం గ్రామంవద్ద లక్షలాది రూపాయలతో ఏడాదిక్రితం వేసిన ప్యాచ్వర్క్ పాడైపోయి తిరిగి పెద్ద పెద్ద గుంతలుపడటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనచోదకులు ప్రమాదాలకు గురువుతున్నారు. ఈ జాతీయ రహదారి పై ఈ గ్రామంలో రహదారి విస్తరణ పనులు గృహాల తొలగింపులో అధికారులకు, యజమానులకు ఏర్పడిన నష్టపరిహారం సమస్యపై కోర్టుకు వెళ్ళటం అనంతరం విజయవాడ జెసి వచ్చి నెల రోజులలోపు సమస్య పరిష్కరించి నిర్వాసితులకు చెల్లించాల్సి ఉన్న నష్ట పరిహారం కోర్టులో చెలి ంచి గృహాల తొలగించి రహదారి విస్తరణ పూర్తి చేస్తామని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జాతీయ రహదారి అధ్వాన్న స్థితిని స్వయంగా పరిశీలించి రెండేళ్ళు కావస్తున్నా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించటంగాని, గత దశాబ్దకాలంగా నిలిచిపోయిన విస్తరణ పనులు ప్రారంభించకుండా అధికారులు



ఒక గుత్తేదారుకు లక్షలాది రూపాయలు ప్యాచ్వర్క్కు అర కిలోమీటర్ కేటాయించటం ఆ గుత్తేదారు నాసిరకం పనులు నిర్వహించటం తిరిగి ఏడాదిలో అతుకులు పాడైపోయి గుంతలు ఏర్పడటంతో తిరిగి ఎన్హెచ్ 30 పదేళ్ళనాటి అధ్వాన్న స్థితిని గుర్తుకు తెస్తున్నది. ఇకనైనా గ్రామంలో వెంటనే గృహాలను తొలగించి విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రయాణీకులు కోరుతున్నారు.

## ఎఫ్. సి.ఆర్.ఏ చట్ట సవరణ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపి చర్చ జరపాలి

**విజయవాడ,ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఎఫ్. సి.ఆర్.ఏ చట్ట సవరణ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపి చర్చ జరపాలని ఏ.పీ.సీ యల్.ఎఫ్ రాష్ట్ర చైర్మన్ ఆలివర్ రాయి డిమాండ్ చేశారు. విజయవాడలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 12న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఎఫ్. సి.ఆర్. సవరణ బిల్లుపై కేంద్రం పునరాలోచన చేయాలన్నారు. బిల్లు ఆమోదం పొందితే ఏపీలో సుమారు 350 క్రైస్తవ సంస్థల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని




ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణలో యన్. పిజి .ఓ లద్వారా 10 నుంచి 20 లక్షల మంది లబ్ధిదారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇబ్బందులు పడతారని తెలిపారు. సెక్షన్ 14తీ, కొత్త చాప్టర్ 3తి సెక్షన్ 16తి ద్వారా విచారణ లేకుండా యఫ్. సి. ఆర్. ఏ సర్టిఫికేట్ రద్దు చేసే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచే క్రైస్తవ సంస్థలు విద్య, వైద్య రంగాల్లో పేదలకు సేవలందిస్తున్నాయని గుర్తు చేశారు. 1977 దివిసీమ తుపాను, సునామి సమయంలో క్రైస్తవ సంస్థలు చేసిన సేవలు మరువలేనివని మాజీ ఆర్.టి.ఐ కమీషనర్ శామ్యూల్ జోనాథన్ అన్నారు. విదేశీ విరాళాల ద్వారా మతమార్పిడులు జరుగుతున్నాయన్నది ఆధారాలు లేని ఆరోపణ అని ఆయన ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను క్రైస్తవ సంస్థలు గౌరవిస్తాయని, చట్టాలను ఎప్పుడూ అతిక్రమించవని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల యన్.పి.ఓ ల అభిప్రాయాలు తీసుకుని బిల్లుపై తుది నిర్ణయం తీసుకోవాలని ఏ.పీ.సీ యల్.ఎఫ్ కోరింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు: శామ్యూల్ డెన్నీ, సన్నీ జేమ్స్ తదితరులు.

## జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు

**గుంటూరు విద్య ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్కూల్ టీమ్స్ అండర్ 12, 18 చెస్ ఛాంపియన్షిప్ పోటీల్లో అండర్ 12 విభాగంలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు భాష్యం బ్లూమ్స్ జెడ్ఈవో వరలక్ష్మి




తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను ఆమె అభినందించారు. బ్లూమ్స్ విద్యార్థులు ఎం.తేజ్ భరత్ రెడ్డి, పి. నాగ తక్షయ్ హార్దిక్, కె.కోవిధ్, జి.శర్వానంద్ రామ్ లు చెస్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతలకు రాజ్యసభ సభ్యులు, భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ లు అభినందనలు తెలిపారు.

## మాల మృత వీరులకు ఘన నివాళులు

**గుంటూరు విద్య ఆగస్టు 11 ప్రభాతవార్త :** ఎస్సి వర్గీకరణ చట్టం రద్దు కు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పైన మాలలు తిరుగుబాటు చేయకపోతే బౌషత్ లేదని బానిసత్వం తప్పదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి. ఎల్. రాజు పిలుపు ఇచ్చారు. 11ఆగష్టు 1997 లో వర్గీకరణ కు వ్యతిరేకంగా చలో హైదరాబాద్ సచివాలయం ముట్టడి కార్యక్రమం లో చంద్రబాబు మనువాద పాలకులు దాడి చేసిన ఘటన లో మాలమహానాడు నేతలు చనిపోయారని, ఆ మాల మృత వీరులకు నివాళులు అర్పించేందుకు బషీబాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మాల మృత వీరుల సంస్మరణ సభ లో డాక్టర్. వి. ఎల్. రాజు ముఖ్య అతిథి పాల్గొని ప్రసంగించారు. మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు అధ్యక్షతన మృత వీరుల చిత్ర పటానికి పూల మాలల వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సభ లో ప్రధాన వ్యక్త గా హాజరైన సుప్రీం కోర్టు అడ్వకేట్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పైన 2024 ఆగష్టు 1 వ తేదిన సుప్రీం కోర్టు రాజ్యాంగ బెంచ్ ఇచ్చిన తీర్పు గైడ్లెన్స్ ప్రకారం రేవంత్ రెడ్డి చట్టం చేయలేదని కేవలం మాదిగ కులాన్నికి లబ్ది చేకూర్చే విధంగా చట్టం చేసారని రోస్టర్ ను తీసుకొచ్చి మాలలకు విద్య. ఉద్యోగ. రంగాల్లో తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ లో మాల ఉపకులలు 26 ఉన్నాయని 70 లక్షల మంది జనాభా ఉంటే గ్రూప్ సి కి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించి ద్రోహం చేసారన్నారు. అసెంబ్లీ లో మాలలకు వ్యతిరేకంగా చట్టం చేస్తుంటే. అడ్డుకోవలిసిన మాల మంత్రులు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు జాతి కి ద్రోహం చేసి వర్గీకరణ కు మద్దత్తు గా మాల ప్రజా ప్రతినిధులు రేవంత్ రెడ్డి కి ఎమ్మార్పీఎస్ కు కాంగ్రెస్ అధి నాయకత్యం కు అమ్ముడు పోయి వర్గీకరణ కు అండ గా నిలిచారాని విమర్శించారు. జాతి బౌషత్ ను దెబ్బ తీసే వర్గీకరణ చట్టం రద్దు కు జాతి పోరాటం చేయాలన్నారు.వర్గీకరణ చట్టం ను రద్దు చేయాలనీ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్. రాజు నాయకత్వం లో తెలంగాణ హై కోర్టు లో రిట్ ఫైల్ చేయడం జరిగిందని హై కోర్టు లో పెద్ద ఎత్తున వాదనలు జరుపుతామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు. ఈ సభ లో ఎస్సి. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం. మాలమహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు సిహెచ్ . రోజా లీలా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆర్ల రమేష్, అర్శల రాజు దళిత బహుజన పార్టీ రాష్ట్ర నాయకులు నిచ్చికోల. రామ్ చందర్, పి. మోహన్ రావు, నిమ్మల శ్రీహరి తదితర నేతలు పాల్గొన్నారు.

## గోద్రెజ్ ఫైనాన్స్ చేతికి కనకదుర్గ గోల్డ్ లోన్ వ్యాపారం

**విజయవాడ,ఆగస్టు 11 ప్రభాతవార్త :** కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్కు చెందిన గోల్డ్ లోన్ వ్యాపారాన్ని గోద్రెజ్ క్యాపిటల్ అనుబంధ సంస్థ గోద్రెజ్ ఫైనాన్స్ స్వాధీనం చేసుకుంది.ప్రస్తుతం ఏపీలో 54 బ్రాంచ్లు, రూ.280 కోట్ల ఏయూఎం, 12 వేల మంది ఖాతాదారులు ఉన్నారు. వచ్చే 24 నెలల్లో బ్రాంచ్లను 100కు, ఏయూఎంను రూ.600 కోట్లకు, ఖాతాదారులను 25 వేలకు పెంచాలని లక్ష్యం.2031 నాటికి ఏపీలో రూ.1,200 కోట్లు, దక్షిణ భారతంలో రూ.3,500 కోట్ల గోల్డ్ లోన్ వ్యాపారం, దేశవ్యాప్తంగా రూ.5,000 కోట్లు, 10 లక్షల మంది ఖాతాదారులకు సేవలందించాలని గోద్రెజ్ ఫైనాన్స్ లీదీ దినివీ పంకజ్ గుప్తా తెలిపారు.కనకదుర్గ ఫైనాన్స్ జాయింట్ లీదీలు జయప్రకాష్ నారాయణ, శ్రీమన్



నారాయణ మాట్లాడుతూ, గోద్రెజ్ ఆధ్వర్యంలో సాంకేతికత, విస్తృత సేవలతో వ్యాపారం తదుపరి దశకు చేరుకుంటుందన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి పై విజన్ టెక్ అవగాహనా సదస్సు

**గుంటూరు విద్య ఆగస్టు 11 ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసి కళాశాలలో హైదరాబాద్ లోని ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ విజన్ టెక్ వారు అవగాహనా సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస్థ ఫౌండర్, సీఈఓ శ్రీ



అంజన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని ఫార్మసి కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఉపాధి పొందటానికి అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్థ సీఈఓ వినయ్ తేజ మాట్లాడుతూ ఫార్మసీ ప్రాక్టీసు విద్యార్థులకు ప్రీ క్లినికల్ ట్రయల్స్ మరియు క్లినికల్ ట్రయల్స్, డేటా మేనేజ్ మెంట్, పోస్ట్ మార్కెటింగ్ సర్వయలెన్స్, మెడికల్ కోడింగ్, ఫార్మకో విజిలన్స్ తదితర రంగాలలో ఉత్తమ ఉపాధి పొందటానికి అవసరమైన నైపుణ్యాలు, వారు నిర్వహించు శిక్షణా కార్యక్రమాల వివరాలు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు , కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు, విజన్ టెక్ ప్రతి నిధులకు తమ అభినందనలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా.డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఫార్మసి ప్రాక్టీసు డిపార్టుమెంటు విభాగాధిపతి డాక్టర్ ఎన్. హేమ కుమారి, ఫార్మా డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలను మరింతగా బలోపేతం చేయడం

**చిలకలూరిపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త :**

దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రచార పాదయాత్రలను నిర్వహిస్తున్నామని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు సీపీఐ ఏరియా సమితి ఆధ్వర్యంలో మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం... ప్రజలతో కలిసి... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అనే నినాదంతో సాగుతున్న ఈ పాదయాత్రకు ప్రజలు విశేషంగా మద్దతు తెలుపుతున్నారు.పాదయాత్ర తో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రజల గొంతుకగా ప్రభుత్వానికి వినిపించే పోరాట యాత్రగా కొనసాగుతోందని వెల్లడించారు. ప్రధాని మోదీ ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతూ.. దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లదానం వెలికితీత, దేశీయత, మేక్ ఇండియా, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ నిధి , సమగ్రాభివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో, వైషమ్య రాజకీ యాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సీబీఐ, ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వాడు కొంటున్నారని మండిపడ్డారు. ఇటు ఎన్నికల కమిషన్ ను, ఆటూ న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తూ బీజేపీ ఇతర రాష్ట్రాలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, నిరంకుశ పాలనకు నిస్సిగ్గుగా ప్రకటిస్తోందని విమర్శించారు.మహిళలను గౌరవిస్తాం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు డీ లిమిటేషన్ , మహిళా బిల్లుకు ముడిపెట్టి చట్టసభల్లో 33 .3శాతం రిజర్వేషన్ బిల్లు వీగిపోయేటట్లు చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టెందుకు , దేశ సమగ్రత సమైక్యత కోసం ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా నిరంకుశ ప్రభుత్వ మెడలు వంచి దేశం కోసం జాతిని ఏకం చేసే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరు బాబురావు తి.స్త్రీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని సిపిఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటీయుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, వేలూరు గ్రామ కార్యదర్శి ఎలుక శ్రీనివాసరావు, నాయకులు చౌటుప్పల్ నాగేశ్వరరావు, బొంతా నాసర్, నాయకులు సయ్యద్ నానా, చౌటుపల్లి బాబు, చిరంజీవి , బొంత నతనియేలుతదితరులు పాల్గొన్నారు.

## హిమాలయా వృక్షారోపణ కార్యక్రమానికి గిన్నిస్ రికార్డు

**విజయవాడ,ఆగస్టు 11 ప్రభాతవార్త :** డాక్టర్స్ డే సందర్భంగా జూలై 1న ప్రారంభించిన హిమాలయా వెల్నెస్ వృక్షారోపణ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లభించింది. దేశవ్యాప్తంగా 66,928 మంది వైద్యులు, ఆరోగ్య నిపుణులు "ఆరోగ్యం కోసం ఏకతాటిపై, పచ్చని రేపటి కోసం ఏకతాటిపై" సందేశంతో పాల్గొని 53,201 మంది పాత రికార్డును అధిగమించారు. సుస్థిరత తమ డీఎన్ఏలో భాగమని సీఎఫ్ఓ జయశ్రీ



ఉల్లాల్ అన్నారు. 2030 నాటికి 50 లక్షల చెట్లు నాటాలని, ఇప్పటికే 20 లక్షలకు పైగా చెట్లు నాటినట్లు కంపెనీ తెలిపింది.

## యువత క్రెడిట్ ప్రొఫైల్ నిర్మాణంలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో

**విజయవాడ,ఆగస్టు 11 ప్రభాతవార్త :** చనోవియో డేటా ప్రకారం ఏపీ , తెలంగాణలోని క్రెడిలియో ఫైనాన్షియల్ టెక్నాలజీస్ వారి నోవియో యఫ్.డి క్రెడిట్ కార్డ్ కస్టమర్లలో 95 మంది కార్డును చురుకుగా ఉపయోగిస్తున్నారు. ఈ కస్టమర్లలో దాదాపు మూడింట ఒక వంతు 25 ఏళ్లలోపు యువత ఉన్నారు. జాతీయ సగటు కంటే ఎక్కువగా ఆన్లైన్ షాపింగ్, ఫుడ్ డెలివరీ, సినిమా టిక్కెట్లపై ఆఫర్లను రిడీమ్ చేస్తూ దేశంలోనే ముందున్నట్లు నోవియో సీఈఓ ఆదిత్య గుప్తా తెలిపారు

## రెండు దశాబ్దాల లైఫ్ జింగాల్తా.. జానపద స్వరాలతో టాటా ప్లే సంబరాలు

**విజయవాడ, ఆగస్టు 11 ప్రభాతవార్త :** టాటా ప్లే 20వ వార్షికోత్సవం సందర్భంగా లైఫ్ జింగాలాల్తా ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఒగిల్వీ రూపొందించిన ఈ ప్రచారంలో తెలుగు, తమిళం, కన్నడ సహా 6 భాషల్లో జానపద కళాకారులతో పాటను స్వరపరిచారు. పద్మశ్రీ దర్శనం మొగులయ్య, పద్మశ్రీ బిక్ ల్యా లడ్కే దీందా, మురాలాల్ మార్వాడ, నథూలాల్ సోలంకి తదితరులు పాల్గొన్న ఈ ప్రచారం భారతీయ సంస్కృతి వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తోంది.



12-08pg9fHMNWJQE_12-08pg9fHMNWJQE.qxd 12/Aug/26 12:35 AM Page 1



# నాచు సోయగం !



**చర్మ సంరక్షణకు వాడే ఔషధాల జాబితాలోకి ఈసారి ఆల్గే చేరడమే కాదు, ట్రెండ్‌గానూ మారింది. ఇంతకీ ఇది మేలు చేసేనా?**

నాచు అంటే వర్షాకాలంలో ఇంటి చుట్టు పక్కల చేరేది అనుకునేరు! దీన్ని ప్రత్యేకంగా సముద్రాలు, నదుల నుంచి సేకరిస్తారు. ఇది కొన్ని దేశాల్లో ఆహారం కూడా. దీనిలోని పాలీశాకరైడ్లు చర్మంలో తేమను బంధించి ఉంచుతాయి. ఇన్‌ఫ్లమేషన్‌నీ దరిచేరనీయవు. వాతావరణంలో మార్పులు, కలుష్యం కారణంగా ఏర్పడే హాని నుంచి రక్షిస్తాయి. అందుకే బ్యూటీ ఉత్పత్తుల్లో నాచుకి చోటిస్తున్నారు. దీనిలోని అమైనో యాసిడ్లు, పాలీశాకరైడ్లు, పాలీఫినాల్స్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. తద్వారా వృద్ధాప్యఛాయల్ని త్వరగా దరి చేరనీయవు. ఎన్నో పరిశోధనలూ దీనినన రుజువు చేస్తున్నాయి. వీగన్.. ఇప్పుడు చాలామంది బ్యూటీ ఉత్పత్తుల్లో చూస్తున్నది ఇదే! ఆల్గేని వృక్షజాతుల కిందే లెక్కేస్తారు కాబట్టి, ధైర్యంగా వాడొచ్చంటారు నిపుణులు. సీరమ్, మాయిశ్చరైజర్లలో దేన్నైనా నాచుతో తయారు చేసేనత ప్రయత్నించ మంటున్నారు. వారానికోసారి దీంతో తయారు చేసిన మాస్క్‌ని వేసుకున్నా ప్రయోజనమేనట. నిజానికి మన వాడే చాలారకాల యాంటీ పిగ్మెంటేషన్, యాంటీ యాక్నే ఉత్పత్తుల్లో చాలావరకూ ఆల్గే ప్యాక్‌ల పేరుతో ఆన్‌లైన్ వేదికల్లో ట్రెండ్ అవుతున్నాయి. నాచులోని విటమిన్లు, మినరల్స్ చర్మానికి మేలు చేస్తాయన్నది వాస్తవమే. టాక్సిన్లు, మలినాలను తొలగించి చర్మకణాల పునుద్ధరణకూ తొడ్పడతాయి. అయితే కొందరిలో ఇవి దురద, దద్దుర్లకు దారితీస్తాయి. కాబట్టి, వాడే ముందు ప్యాచ్ టెస్ట్ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అదండీ సంగతి. మీరూ ప్రయత్నిస్తారా ఈ ఆల్గే ట్రెండ్? □

# హార్మోన్ల సమతుల్యత

ఒకప్పుడు హార్మోన్ల అసమతుల్యత, పీరియడ్ సమస్యలు 3540ఏళ్లు పైబడిన మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ ఇప్పుడు 20-25 ఏళ్లలోపున్న యువతుల్లోనే కనిపిస్తున్నాయి. నెలసరి క్రమం తప్పడం, మొటిమలు, జుట్టు రాలడం, అకస్మాత్తుగా బరువు పెరగడం, మూడ్స్ వింగ్స్ వంటి



సమస్యలతో తరచూ ఆసుపత్రిలో మెట్లు ఎక్కుతున్నాయి. ఐసీఎంఆర్ నివేదిక ప్రకారం... ప్రతి ఐదుగురిలో ఒకరు పీసీఓఎస్‌తో బాధపడుతు న్నారట. కెరియార్, బిజీలైఫ్, సోషల్ మీడియా చూసి అను సరించే డైట్లు, జంక్‌ఫుడ్ వీటికితోడు నిద్రలేమి ఇవన్నీ హార్మోన్ల అసమతుల్యతకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య ఇలానే కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. మందులతో కూడా రోజువారీ జీవనశైలిలో చిన్నచిన్న మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే డైట్ ప్లాన్స్ గుడ్డిగా పాటించొద్దు అంటున్నారు. ఒకవేళ డైటింగ్ చేసినా కార్బోహైడ్రేట్లను ఒక్క సారిగా పూర్తిగా మానేస్తే హార్మోన్లు మరింత దెబ్బతింటాయని చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో గుడ్లు, పప్పులు, పన్నీర్... వంటి ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోమంటున్నారు. విటమిన్లు, విటమిన్లు సమృద్ధిగా తీసుకుంటూ రోజుకు కనీసంఏడుగంటలు నిద్రపోవాలి. క్రమం తప్పకుండా 30-40నిమిషాలపాటు వాకింగ్ చేయడం అలవాటుచేసుకుంటే ఒత్తిడి తగ్గి హార్మోన్ల సమస్యలు దరిచేరవంటున్నారు. □

# ఆధారం ఆవిరి కాగా సంకల్పం 'స్వర్ణ'మైంది



**ఉన్న జీవనోపాధి ఆవిరై పోయినా ఆమె సంకల్పం మారలేదు. ఎలాగైనా కరాటేలో జాతీయ ఛాంపియన్ కల నెరవేర్చుకోవడమే ఆమె కళ్ల ముందున్న లక్ష్యం. 'గమ్యం ఏదైనా సంకల్పం స్థిరంగా ఉంటే చేరుకోలేని తీరాలుండవు' ఇదే అసోంకు చెందిన పదిహేడేళ్ల క్రీడాకారిణి జన్మోని కొన్వార్ మనస్సులో బలంగా నాటుకున్న ఆశయం.**

ఎన్ని కష్టాలు ఎదురైనా సాధనను సంకల్పాన్ని వదులు కోలేదామె. తమకున్న గేదెల్ని అమ్మినా, చేపల్ని అమ్మినా చేరుకోగల లక్ష్యన్ని చేరుకోవడమే ఆమె పని. ఇపుడామె భారతదేశం గర్వపడే విధంగా జాతీయ కరాటే ఛాంపయన్ షిప్‌లో 'స్వర్ణం'గెలిచి తలెత్తుకుని నిలిచేలా చేసింది. ఆమె కుటుంబానికి ఇప్పటికీ తలదాచుకునేందుకు ఇల్లు లేదు. అసోం వరదల్లో ఇల్లు కోల్పోయి, ఓ కట్ట మీద టార్పాలిన్ గూడు కింద జీవిస్తోంది. గత నెల 19న సంభవించిన వరదల్లో ఉన్న ఆమె ఇంటికి తగ్గరే ఉన్న ఆ ఒక్క ఆధారామూ చెల్లా చెదరైంది. నది కట్ట తెగడమే ఈ అనర్థానికి కారణం. అయినా ఆమె మనోసంకల్పం చెక్కు చెదరలేదు. కూడు, గుడ్డా, గూడు లేని వాళ్లకి ఆశలు, ఆశయాలు ఉండవనుకుంటే అది ముమ్మాటికీ పొరపాటే! ఆ విషయాన్ని 'జన్మోని' నిరూపించింది. అసోంలోని జోర్హాట్ జిల్లా బాగ్దోయి ఫోరియా గ్రామానికి చెందిన జన్మోని ఆగస్టు 7 నుంచి 9 వరకు ఢిల్లీలోని తల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగే కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక కాగానే ఆ కుటుంబం ఆనందానికి అంతేలేదు. తాము మూడేళ్లుగా పెంచుతున్న చేపలను అమ్మి ఆ డబ్బుతో 'జన్మోని'ని ఢిల్లీకి పంపాలని ఆమె కుటుంబం తలపెట్టింది. కానీ వరదల్లో తమకు తోడుగా ఉన్న చేపలు, కోళ్లు, బాతులు వరద



పాలవడంతో వారి ప్రణాళిక పూర్తిగా నాశమయ్యిందని ఆమె సోదరుడు కృష్ణమోని కొన్వార్ ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో ఓసారి ఆమె కరాటే పోటీల కెళ్లాల్సివస్తే తమకున్న రెండు గేదెలను అమ్మి మరీ పంపారు. ఐదేళ్ల వయసు నుంచే 'కరాటే'కు జన్మోని దాసురాలె. శిక్షణా సౌకర్యాలు లేకున్నా 2023 కాంస్యం 2025లో స్వర్ణం గెలిచింది. ఐతే జీవితంలో తన ఆశయం నిలబెట్టుకోవడం కోసం ఎదురీదుతు జన్మోనికి ఊహించని ఆర్థిక వత్తాసు లభించింది. వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న 'ఫిజిక్స్ వాలా' వ్యవస్థాపకుడు అలఖ్ పాండే 'జన్మోని'కి చేయూతనందించాడు. ఆమెతోపాటు 'జన్మోని. జట్టు' ఢిల్లీకి వెళ్లిరావడానికి ఖర్చులు, వసతి ఏర్పాటు చేసాడు. ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం, సమకూర్చారు. అదే ఆమె 'జన్మోని'కి వెయ్యి ఏనుగుల బలమై ఢిల్లీ నుంచి 'స్వర్ణ'పతకంతో తిరిగొచ్చింది. □

# బచ్చలి గంజి



అద్భుత రుచి ఆకు కూరల్లో రాణీ లాంటిది బచ్చలి. ఇది ఏ కాలంలోనైనా దొరుకుతుంది. కనుక ఎప్పడంటే అప్పుడు తినొచ్చు. మనం పప్పు, టొమాటోలతో కలిపి చేస్తే.. వేరే వేరే రాష్ట్రాల్లో వేరేవేరే విధాల్లో వండుతారు. ఉత్తరాఖండ్ వాసులు 'కాఫులీ' పేరుతో చేస్తారు. పేరు బాగుంది కదూ! రుచీ సూపరే. ఎలా చేస్తారంటే. . కడాయిలో రెండు చెంచాల నూనె వేసి.. వేడయ్యాక.. ఆవాలు, ఎండుమిర్చి కచ్చాపచ్చా దంచిన వెల్లుల్లి వేయాలి. ఆవాలు చిటపటలాడాక. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, బచ్చలికూర పేస్టు వేయాలి. కాస్త వేగాక.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. కాస్త వేయించి.. రెండు చెంచాల గంజి పోయాలి. దగ్గరగా అయ్యాక.. తగినంత కారం, ఉప్పు వేసి.. ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అందులో అర కప్పు మీగడ వేస్తే.. ఘుమఘుమలాడే 'కాపులీ' సిద్ధమై పోతుంది. ఇది అన్నం, రొట్టెలు.. ఎందులోకైనా బాగుంటుంది. ఇదెంతో ఆరోగ్యకరమైన వంటకం అంటారు ఆహార నిపుణులు. రుచీ, ఆరోగ్యం రెండూ కావాలంటే ఇలాంటివి తింటుండాలి. పైగా చేయడం కూడా చాలా తేలిక. నచ్చితే మీరూ చేసి చూడండి. □

# చపాతీలకు 'సెగ' వద్దు !



వళ్లు తగ్గాలని రాత్రిపూట భోజనానికి బదులు ఆయిల్ లేని చపాతీలు, రోటీలు తింటుంటారు. అయితే అవి మెత్తగా రావాలని పెనంమీద కాసేపు వేడి చేసి తరవాత నేరుగా స్టవ్ మంటపై కాలుస్తుంటారు. దీని గురించి తాజా పరిశోధన ఏమంటోందంటే. ఇలా నేరుగా పెద్ద మంటపై కాలచ్చడంవల్ల రోటీలోని కర్బన పదార్థాలు విచ్ఛిన్నమై కొద్దిస్థాయిలో హానికర అమైన్లూ హైడ్రోకార్బన్లూ ఉత్పత్తవుతాయి. వీటివల్ల శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బులు, క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది అంటున్నాయి. తాజా పరిశోధనలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ విషయమై హెచ్చరికచేస్తోంది. మీరూ ఇలా చేస్తున్నారా.. కాబట్టి జాగ్రత్త. □

# బ్రహ్మదేవుని శాపం



రావణుడి కఠోర తపస్సుకు మెచ్చి బ్రహ్మదేవుడు అనేక వరాలను ఇచ్చాడు. అలాంటి బ్రహ్మదేవుని కుమార్తె అయిన పుంజికస్థల పట్ల రావణుడు తప్పుగా ప్రవర్తిస్తాడు. రావణుడి కారణంగా తనకి జరిగిన అవమానాన్ని గురించి ఆమె బ్రహ్మదేవుడికి చెబుతుంది. దాంతో ఆగ్రహించిన బ్రహ్మదేవుడు, పరస్త్రీని ఆమె అంగీకారం లేకుండా తాకినట్టయితే అతని శిరస్సు ముక్కలవుతుందని శపిస్తాడు. రావణుడు ఎన్ని విధాలుగా బ్రహ్మదేవుడిని ప్రాధేయపడినా, తన వాక్కు ఫలించి తీరుతుందని చెబుతాడు. ఈ కారణంగానే .. సీతాదేవిని అపహరించి నప్పటికీ రావణుడు ఆమె సమీపంలోకి కూడా వెళ్లలేక పోతాడు. బ్రహ్మదేవుడు రావణుడికి ఇచ్చిన శాపం, సీతాదేవికి వరంగా మారుతుంది. ఇలా నారదుడు .. వశిష్ఠుడు .. నందికేశ్వరుడు రావణుడికి ఇచ్చిన శాపాలు, ఆయన బారి నుంచి సీతమ్మ తల్లిని రక్షి స్తూ వచ్చాయి.

## తెర

# 'అగధ'ప్రీ రిలీజ్ ఈవెంట్




శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రం 'అగద'. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వైవా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాని ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ప్రముఖ నిర్మాత శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ..నాకు హనీ (ఎం.ఎస్. రాజు) మంచి స్నేహితుడు. 45 ఏళ్ల క్రితం మా జర్నీ మొదలైంది. మా నాన్న, వాళ్ల నాన్న నిర్మాతలే. ఇద్దరం సినిమా ఇండస్ట్రీలోనే పెరిగాం. సినిమాలే తీయాలని చిన్నప్పటి నుంచీ అనుకున్నాం. ఇద్దరం కోడి రామకృష్ణ గారితోనే జర్నీ ప్రారంభించాం. 1985, 1986 నుంచి ఎం.ఎస్. రాజుని గమనిస్తూనే ఉన్నాను. ఆయన ప్యాషనేట్ ప్రొడ్యూసర్. ప్రతీ క్రాఫ్ట్ మీద గ్రిప్‌ను సాధించారు. ఆయనకు ఆయనే ట్రెండ్ సెటర్‌గా మారారు. అన్ని రకాల చిత్రాల్ని ఆయన నిర్మించారు. ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ.. .అగధ టీజర్, ట్రైలర్ అందరూ చూశారు. నేను చెప్పడానికి ఇంకా ఏమీ లేదు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మరీ ముఖ్యంగా కాశీ విశాలాక్షి కి, అజయ్‌కి ధన్యవాదాలు. ఆగస్ట్ 15న సక్సెస్ మీట్ నిర్వహిస్తాం. లాస్ట్ ఓవర్‌లో 24 రన్స్ కొట్టాలంటే ఆ మ్యాచ్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. కానీ నేను సూపర్ ఓవర్‌లా సినిమాని తీశాను. అగధలో టెక్నికల్ టీం, ఆర్టిస్టుల టీం కలిసి పోటాపోటీగా చేశారు. సాయి రాజేష్ మాట్లాడుతూ..'రాజు వద్ద నేను రెండేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. సుమంత్ ఆర్ట్

# 'పళ్ళ బురుసు' 14న విడుదల




అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా సమర్పిస్తూ నిర్మిస్తున్న చిత్రం పళ్ళబురుసు. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్‌గౌడ్, ప్రజ్వల్ యాద్మా, గోమతి రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది,"పళ్ళ బురుస్థ ఆగస్టు 14న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రి రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ వేడుకకు కింగ్ నాగర్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రెస్ మీట్‌లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ:"అందరికీ నమస్కారం. అన్నపూర్ణ స్టూడియోస్‌కు ఇది 50వ సంవత్సరం. నాన్నగారు ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో అద్భుతమైన చిత్రాలను నిర్మించాం. జాతీయ అవార్డులు అందుకున్న సినిమాలను కూడా రూపొందించాం. ఈ 50వ సంవత్సరం సందర్భంగా మా టీమ్ అంతా కలిసి కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం.అందులో భాగంగా డిస్ట్రిబ్యూషన్‌ను విస్తరించాం. నిర్మాత వివేక్ కృష్ణాణి మాట్లాడుతూ: అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి పనిచేయడం నాకు ఎంతో గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఈ సినిమా జర్నీలో వారితో కలిసి భాగం కావడం మరింత ఆనందంగా ఉంది. నిర్మాత సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ: ఈ కథ మొదటిసారి విన్నప్పుడే సినిమాగా తీయాలని నిర్ణయించుకున్నాను. చాలా స్వీట్ స్టోరీ. ఇలాంటి కథను చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుంది. అన్నపూర్ణ స్టూడియోస్ ఎప్పుడూ కొత్త కథలనే వెతుకుతుంది. ఈసారి ఎపిక్ స్టూడియోస్‌తో కలిసి సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ ఉదయ్ చౌహాన్ మాట్లాడుతూ: నాకు పునర్జన్మనిచ్చిన అమ్మలాంటి ప్రొడక్షన్ హౌస్‌లు అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్‌కి థాంక్యూ సో మచ్. నేను చిన్నప్పటి నుంచి నాగార్జునకి వీరాభిమానిని. ఆయన సినిమాల ప్రభావం నాపై ఎంతో ఉంది. అలాంటి నాగార్జున గారికి నా కథ చెప్పే అవకాశం వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు.

# 'ఐ యామ్ గేమ్ 20న వరల్డ్‌వైడ్ రిలీజ్



దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ ఫాంటసీ థ్రిల్లర్"ఐ యామ్ గేమ్థ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. ఎవరే నువ్వే పేరుతో విడుదలైన ఈ పాటకు జేక్స్ బిజోయ్ సంగీతం అందిం చారు. తమిళ వెర్షన్‌కు విఘ్నేష్ రామకృష్ణ, హిందీ వెర్షన్‌కు నుమాన్ ఖోకర్, కన్నడ వెర్షన్‌కు హృదయ శివ సాహిత్యం అందించారు. కన్నడ వెర్షన్‌ను అనిరుద్ధ్ సుస్వరం ఆలపించారు. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆగస్టు 20, 2026న ఓనం కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు పాన్ ఇండియా స్థాయిలో అద్భుతమైన స్పందన వచ్చింది. అద్భుతమైన విజువల్స్, హైవోల్టేజ్ యాక్షన్, థ్రిల్లింగ్ ఛేజ్ సీక్వెన్స్‌లతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. దక్షి ణ భారతదేశంలోని 100కు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన ఈ సినిమా మలయాళ సినీ పరిశ్రమలోనే భారీ స్థాయిలో తెరకెక్కిన చిత్రాల్లో ఒకటిగా నిలవనుంది. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో ఇది 40వ చిత్రం కావడం మరో ప్రత్యేకత. ఆంటోనీ వర్గీస్, తమిళ నటుడుదర్శకుడు మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారీ, సంయుక్త విశ్వనాథన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. జీ మ్యూజిక్ ఈ చిత్రం మ్యూజిక్ రైట్స్‌ను సొంతం చేసుకుంది.లోకః వంటి భారీ విజయాన్ని అందుకున్న తర్వాత వే2ఫేర్ ఫిల్మ్స్ నుంచి వస్తున్న చిత్రం కావడం, ఆర్డీఎక్స్ తర్వాత నహాస్ హిదాయత్ తెరకెక్కిస్తున్న సినిమా.

# 'ఓ మై డాగ్' కు మంచి స్పందన వచ్చింది

'ఓ మై డాగ్' సెలబ్రేట్ చేసుకునే సినిమా: శశికిరణ్ తిక్కఅమిత్ రాయ్ దర్శకత్వంలో



పంకజ్ త్రిపాఠి, రాజేష్ కుమార్, గీతా అగర్వాల్ శర్మ, పవన్ మల్హోత్రా, శ్రీధర్ దూబే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓ మై డాగ్' రాజేష్ భరద్వాజ్, అమిత్ రాయ్, సనా వార్సీ నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 7న విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ప్రెస్ మీట్ లో దర్శకుడు అమిత్ రాయ్ మాట్లాడుతూ..నేను హైదరాబాద్‌కు ఎన్నోసార్లు వచ్చాను. పవన్ కళ్యాణ్ , రామ్ చరణ్ గారు, దిల్ రాజు గారితో పాటు ఎంతోమందిని కలిశాను. కొన్ని ప్రాజెక్టులు కూడా అనుకున్నాం. కానీ అవి కుదరలేదు. ఇప్పుడు హైదరాబాద్ నుంచే నాకు పిలుపు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇదే వేదికపై రానాని, వెంకటేష్ గారిని కలిశాను. దర్శకుడు శశికిరణ్ తిక్క మాట్లాడుతూ.. ఇది ప్రతి ఒక్కరూ సెలబ్రేట్ చేసుకోవాల్సిన సినిమా. అమిత్ రాయ్ గారు గతంలో తీసిన ఓ మై గాడ్ 2 ఎంత పెద్ద విజయం సాధించిందో మనందరికీ తెలుసు. ఇప్పుడు"ఓ మై డాగ్థ కూడా అందరూ తప్పకుండా చూసి ఆనందించాల్సిన సినిమా. దేశం మొత్తం గర్వించాల్సిన సినిమా ఇది.

# 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' మూవీ ఫోటో రిలీజ్



వైవిధ్యమైన పాత్రల్లో నటించి విలక్షణ నటుడిగా పేరు పొందిన స్టార్ యాక్టర్ ఫహాద్ ఫాజిల్, ఇండస్ట్రీ హిట్ బాహుబలి మూవీని నిర్మించిన మేకర్స్‌తో పాటు సెన్సేషనల్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతోన్న చిత్రం"డోంట్ ట్రబుల్ ది ట్రబుల్థ. షోయింగ్ బిజినెస్ బ్యానర్‌పై తన తొలిసారి డిస్ట్రిబ్యూట్ చేసిన ప్రేమలు చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ఎస్.ఎస్. కార్తికేయ.. ఇప్పుడీ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ను ఇండియన్ సినిమాకు గర్వకారణం గా నిలిచిన బాహుబలి ఫ్రాంఛైజీ నిర్మాతలైన ఆర్కా మీడియాతో కలిసి రూపొందిస్తున్నారు."డోంట్ ట్రబుల్ ది ట్రబుల్థ చిత్రానికి కొత్త దర్శకుడు శశాంక్ యేలేటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో వెర్సటైల్ యాక్టర్ ఫహాద్ ఫాసిల్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్.ఎస్. కార్తికేయ కలసి ఈ ఆసక్తికరమైన, కంటెంట్ రిచ్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాల భైరవ సంగీత సారథ్యంలో స్వరపరిచిన ఈ పాట సూరి అనే పాత్రను, అతని పిచ్చితనాన్ని ఓ ప్రత్యేకమైన సెటప్‌లో పరిచయం చేస్తుంది. కాల భైరవ, ఫహాద్ ఫాసిల్, స్నారా కలయికలో ఈ ప్రత్యేక మ్యూజిక్ వీడియోను మేకర్స్ రూపొందించారు. ముందు కూల్‌గా ప్రారంభమైన ఈ పాట..కాల భైరవ తన థంపింగ్ బీట్స్‌తో ఎంట్రీ ఇచ్చిన వెంటనే పూర్తి స్థాయి వాకీ మోడ్‌లోకి మారుతుంది. కాల భైరవ, ఎంసీ హరి కలిసి ఈ పాటకు క్యాచీ లిరిక్స్ అందించారు. సూరి డేర్‌డెవిల్ స్వభావాన్ని, అతనికి ప్రతి పని ఎంత ఈజీగా"కేక్‌వాక్థలా ఉంటుందనే విషయాన్ని చక్కటి పదాలతో హైలైట్ చేశారు. వీరిద్దరూ పాటను ఎనర్జీతో పాడుతూ మరింత స్పెషల్ అనిపించేలా చేశారు. ఫహాద్ ఫాజిల్ ఎనర్జీ, వైబ్స్ చూస్తే ఆవేశం సినిమాలోని రంగ చేట్టా పాత్ర గుర్తుకు వస్తుంది.

# మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా 'సర్దార్ సర్వాయి పాపన్న' ట్రైలర్ లాంచ్




బహుజన చక్రవర్తిగా కీర్తి పొందిన చారిత్రక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ఆధారంగా దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి రూపొందించిన మూవీ "సర్దార్ సర్వాయి పాపన్న". ఈ సినిమాను వి.జి.మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. దీపక్ న్యాతి నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు వహిస్తున్నారు. ఈ మూవీ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.తెలంగాణ ట్రాన్స్ పోర్ట్, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యం నెలకొల్పాలి, మన రాజ్యం మనమే పరిపాలించుకోవాలని పోరాటం సాగించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. ఆయన కోటలను జయిస్తూ గోల్కొండ కోటదాకా వెళ్లిన ఆయన పోరాటం ఈ తరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. అలాంటి ధీరుడి చరిత్రతో వెంకటేష్ గౌడ్ సినిమా రూపొందించడం, ఆ సినిమాను రామకృష్ణ గౌడ్ రిలీజ్ చేస్తుండటం సంతోషకరం. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పుస్తకరూపంలోనూ వెంకటేష్ గౌడ్ తీసుకొస్తుండటం అభినందనీయం. డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మా సర్దార్ సర్వాయి పాపన్న సినిమా ట్రైలర్ ను మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం ఆనందంగా ఉంది.

# సీనియర్ నటుడు కృష్ణేశ్వరరావు కన్నుమూత



తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసు కుంది. ప్రముఖ సీనియర్ నటుడు నాటక రంగ దిగ్గజం, రచయిత ఎల్లాప్రగడ సౌభాగ్య కృష్ణశ్వరరావు (వైఎస్ కృష్ణశ్వరరావు) కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందేతై మంగళవారం గుంటూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. పాఠశాల రోజులు తన సుదీర్ఘ ప్రస్థానంలో 1,500 కు పైగా నాటకాల్లో నటించారున కెరియర్‌లో ఎన్నో ప్రయోగాత్మక నాటకాలను రచించి ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో అనేక మంది అవార్డును అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ, నాటకరంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు